ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 08.09.2025 | సంపుటి : 12 సంచిక : 50 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



# ఆత్మప్రబోధానుసారం ఓటువేయండి

## దేశ నిర్మాణంలో భాగస్వాములుకండి
## ఎంపీలకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి



తనకు మద్దతివ్వాలని కోరుతూ ఎంపీలకు వీడియో సందేశాన్నిస్తున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

### భారత ఆత్మ కోసం జరిగే ఎన్నికగా భావించాలని పిలుపు
### ప్రజాస్వామ్యం బలోపేతం చేయాలని వీడియో సందేశం

**ఉపరాష్ట్రపతిని ఎన్నుకోవడమంటే ఓటు మాత్రమే కాదని, ఇది భారతదేశానికి స్ఫూర్తికి చిహ్నమని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. దేశహితాన్ని దృష్టిలో పెట్టుకుని ఎంపీలు ఓటు వేయాలని కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ వీడియో విడుదల చేసి లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు తన సందేశాన్ని చేరవేశారు**

హైదరాబాద్ బ్యూరో(జనంసాక్షి) ఎంపీలు తీసుకునేటువంటి ఏ నిర్ణయమైనా తాను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇది కేవలం ఉప రాష్ట్రపతి కోసం జరిగే ఎన్నికగా చూడొద్దని, ఇది భారత ఆత్మ కోసం జరిగే ఎన్నికగా ఎంపీలు భావించా లన్నారు. అందరూ కలిసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తనను ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవడం అంటే పార్లమెంటరీ సంప్రదాయాలను రక్షించడం, సమగ్రమైన చర్చను పునరుద్ధరించడమేనని చెప్పారు. తనం కోసం కాదు, మనల్ని సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్రంగా నిర్వచించే విలువల కోసం మద్దతు కోరుతున్నట్టు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో, పార్టీ విప్ ఉండదని, బ్యాలెట్ రహస్యంగా ఉంటుందని, ఏ రాజకీయ పార్టీ పట్ల విధేయత కాదు, దేశం పట్ల ప్రేమను వ్యక్తపరచాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతానికి సమిష్టి ప్రయత్నంగా ఎన్నికను భావించాలన్నారు. ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ కూడా అయినందున, పార్లమెంటరీ కమిటీలను బలోపేతం చేయడం లోనూ తోడ్పడతానని అన్నారు. ఆ ప్యానెల్లు ప్రభావవంతమైన చట్టాల తయారీకి మిగతా 2లో..

## ‘జస్టిస్’కు ఏఐఎంఐఎం మద్దతు
### ఓవైసీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి థ్యాంక్స్



ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఆలిండియా మజ్లిస్ ఏ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) మద్దతు తెలిపింది. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్ కోరారని, ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆదివారం ప్రకటించారు. తాను జస్టిస్ రెడ్డితో కూడా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేసినట్టు పేర్కొన్నారు. ఓవైసీ నిర్ణయం పట్ల సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతుగా ముందుకు వచ్చినందుకు అసదుద్దీన్ ఓవైసీ భాయ్‌కి ధన్యవాదాలు అని సీఎం రేవంత్ తన పోస్టులో పేర్కొన్నారు. అదేవిధంగా తెలుగు ఆత్మగౌరవం నినాదంతో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ, ఏపీలోని అన్ని పార్టీలను సీఎం రేవంత్ కోరారు. ఇండియా కూటమిలో భాగస్వామి కానప్పటికీ ఎంఐఎం పార్టీ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ప్రకటించడం గమనార్హం.

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం
- జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం
- హైకోర్ట్ జస్టిస్ (రిటైర్డ్) చంద్రకుమార్

2 లో..

## పౌర సమాజం ఒక్కటై.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు
- వంద మందికిపైగా మేధావుల సంతకాలు
- ఎంపీలు అంతర్గత స్వరాన్ని వినిపించాలని విజ్ఞప్తి
- పాలనపై నమ్మకాన్ని పునర్నిర్మించేందుకు ఇదో అడుగు



హైదరాబాద్, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) : ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా దేశవ్యాప్తంగా పర్యటించి, పార్టీలకతీతంగా మద్దతు కోరిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పౌర సమాజం అండగా నిలిచింది. ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రజాస్వామ్య రక్షణగా అభివ ర్ణించింది. ఎంపీలు తమ అంతర్గత స్వరాన్ని వినిపించాలని, పాలనపై నమ్మకాన్ని పునర్నిర్మించేందుకు ఇదొక అవస రమైన అడుగుగా భావించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రొఫెసర్ కోదండరామ్, సీనియర్ జర్నలిస్టులు కె. రామచంద్ర మూర్తి, మల్లేప ల్లి లక్ష్మయ్యవంటి మిగతా 2లో..

# బీసీ డిక్లరేషన్.. కామారెడ్డిలో విజయోత్సవ సభ



## 2 లక్షల మందిని తరలించాలని వ్యూహం
- ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారమే బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాం: మంత్రి పొంగులేటి
- బీసీ రిజర్వేషన్లపై కేంద్రం దిగివచ్చేలా కామారెడ్డి సభ
- మోదీ, అమిత్ షా కు కనువిప్పు కలిగేలా నిర్వహిస్తాం
- దేవుడి పేరు చెప్పుకుని ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్ళు బీజేపీ నేతలు
- వాటాల పంపకాల్లో తేడాల వల్లే కేసిఆర్ కుటుంబంలో కొట్లాట
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

కామారెడ్డి ప్రతినిధి(జనంసాక్షి): 15న కామారెడ్డిలో నిర్వహించనున్న బీసీ సభను విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. రెండు లక్షల మందితో బీసీ సభను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభను కామారెడ్డిలో నిర్వహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. ఆ సభకు పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీతో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక సీఎం సిద్ధరామయ్యలను టీపీసీసీ ఆహ్వానించనుంది. దీనిలో భాగంగా ఆదివారం కామారెడ్డిలో ముఖ్య నాయకులతో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు సురేఖ, మిగతా 2లో..



### ముఖ్యమంత్రి రేవంత్‌తో
# ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ
## సుప్రీంకోర్టు తీర్పు, స్పీకర్ నోటీసుల నేపథ్యంలో ఏం చేయాలనేదానిపై చర్చ



హైదరాబాద్(జనంసాక్షి): సీఎం రేవంత్‌రెడ్డితో ఫిరాయింపు ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. ఈ భేటీలో పదిమంది ఫిరాయింపు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అయితే ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ ఇప్పటికే నోటీసులు పంపించారు. తాజా సీఎం రేవంత్ ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీలో సుప్రీంకోర్టు తీర్పు, స్పీకర్ నోటీసుల నేపథ్యంలో ఏం చేయాలనే దానిపై చర్చిస్తున్నారు. ఈ భేటీలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


## ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనోత్సవం.. పోలీసులపై సీఎం రేవంత్ ప్రశంసలు
2 లో..

### మోదీ చెప్పడం వల్లే జీఎస్టీ సంస్కరణలకు
# పునాది పడింది
### సంక్లిష్టంగా ఉన్న వస్తుసేవల పన్ను విధానాన్ని సరిదిద్దాలంటూ సూచించారు. : ఆర్థిక మంత్రి నిర్మల



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సంక్లిష్టంగా ఉన్న జీఎస్టీని సరిదిద్దాలంటూ ప్రధాని నరేంద్ర మోదీ చెప్పడం వల్లే జీఎస్టీ సంస్కరణలనే బృహత్ ప్రక్రియకు పునాది పడిందని ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ తెలిపారు. ఓ న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల పరోక్ష పన్ను విధానాన్ని సమూలంగా మార్చడం కోసం బ్యాక్‌గ్రౌండ్‌లో తమ బృందం చేసిన సమాంతర పనుల్ని గుర్తుచేసుకున్నారు. 2024 జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సమయంలో జీఎస్టీపై తొలిసారి మోదీ తనకు సూచన చేశారని నిర్మల తెలిపారు. ‘ఒకసారి జీఎస్టీని పరిశీలించండి, రేట్లలో ఇంత గందరగోళం ఎందుకు ఉంది? వ్యాపారాల్ని ప్రోత్సహించేలా విధానాల్లో మార్పులు తీసుకురండి’ అని మోదీ తనకు సున్నితంగా చెప్పారని గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాతే 4 శ్లాబ్‌ల జీఎస్టీ విధానంలోని మిగతా 9లో..

## మైలార్‌దేవ్‌పల్లిలో భారీ అగ్ని ప్రమాదం
ప్లాస్టిక్ వస్తువుల గోదాములో భారీగా ఎగిసిపడ్డ మంటలు


2 లో..

## దమ్ముంటే అమెరికాపై 75% సుంకాలు వేయండి
మోదీకి కేజ్రీవాల్ సవాల్
50 శాతం సుంకాలకు ప్రతిస్పందన చర్యలు చేపట్టాలని కోరిన ఆప్ కన్వీనర్

## జపాన్ రాజకీయాల్లో సంచలనం
ప్రధాని ఇషిబా రాజీనామా

## వెనుజువెలా ఆక్రమణకు అమెరికా సిద్ధం..!
కరేబియన్ సముద్రంపై అలుముకున్న యుద్ధమేఘాలు..




వివరాలు లోపలి పేజీల్లో..

# అమెరికాతో కలిసి పనిచేస్తాం ఐటీ సంస్థలను కాపాడుకుంటాం
## కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** అమెరికా అధ్యక్షుడు ‘డొనాల్డ్ ట్రంప్’ ఇండియన్ ఔట్‌సోర్సింగ్ కంపెనీలపై కఠినమైన చర్యలు తీసుకుంటున్న సమయంలో కేంద్ర మంత్రి ‘అశ్విని వైష్ణవ్’ కీలక వ్యాఖ్యలు చేశారు దాదాపు 300 బిలియన్ డాలర్ల విలువైన భారత ఐటీ పరిశ్రమ వృద్ధిని కాపాడేందుకు అమెరికాతో కలిసి పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఆయన ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికాలో ట్రంప్ సర్కారు భారత ఐటీ ఔట్‌సోర్సింగ్ సంస్థలను లక్ష్యంగా చేసుకోవచ్చనే భయాలు వ్యాపిస్తున్న వేళ ఈ ప్రకటన రావడం గమనార్హం. ఈ విషయంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, ఇతర సర్వీస్ ఆపరేషన్లను భారత్‌లో నిర్వహిస్తున్న బహుళజాతి సంస్థలతో టచ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. మరోవైపు అమెరికా, ఐరోపా, జపాన్, ఆసియా దేశాల ప్రభుత్వాలతోనూ మాట్లాడుతున్నట్లు చెప్పారు. అదే సమయంలో కేవలం ఐటీ రంగంపైనే ఆధారపడకుండా.. ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్, తయారీ రంగాలను ప్రోత్సహించేందుకు వేగంగా చర్యలు చేపడుతోందన్నారు. ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ల మార్కెట్‌లో భారత్ వాటా పెరిగిందన్నారు. భారత ఐటీ సేవల రంగంలో దాదాపు 5.67 మిలియన్ల మంది ఉద్యోగాలు చేస్తున్నారు. అంతేకాదు.. ఈ రంగం దేశానికి చెప్పుకోదగ్గ స్థాయిలో ఎగుమతి ఆదాయాన్ని తెచ్చిపెడుతోంది. భారత్ సంస్థలకు ఐటీ ఔట్ సోర్సింగ్ మిగతా 2లో..



### గోదావరి ఫేజ్-2,3 ప్రాజెక్టుకు
# శ్రీకారం
- అదనంగా 20 టీఎంసీల గోదావరి జలాల తరలింపు..
- 2030 వరకు ఏర్పడే డిమాండును తీర్చవచ్చు
- తాగునీటి అవసరాలతో పాటు మూసీ ప్రక్షాళనకూ ఉపయోగం
- ఇప్పటికే గోదావరి మొదటి దశ ద్వారా 172 ఎంజీడీల సరఫరా

12 లో..

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేస్తోంది. ప్రధానంగా ప్రజలకు అవసరమైన త్రాగునీటి సరఫరాలాంటి మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తోంది. అందులో భాగంగా హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల అదనపు నీటిని తరలించడానికి, మూసీ పునరుజ్జీవనంకోసం జంట జలాశయాలను గోదావరి నీటితో నింపడానికి రూ. 7,360 కోట్ల వ్యయంతో గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్-2,3 ప్రాజెక్టుకు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.

## ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనోత్సవం..

### పోలీసులపై సీఎం రేవంత్ ప్రశంసలు

**హైదరాబాద్(జనంసాక్షి):** గణేశ్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా ముగియడంపై సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పోలీసు శాఖపై ప్రశంసలు కురిపించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పని చేశారన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. మరోవైపు హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలను పోలీసులు సడలించారు. హుస్సేన్‌సాగర్ చుట్టూ రాకపోకలను పునరుద్ధరించారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్, లిబర్టీ, బషీర్‌బాగ్, అసెంబ్లీ, లక్డీకాపూల్ మార్గాల్లో రాకపోకలను పునరుద్ధరించారు. రహదారులపై పేరుకుపోయిన చెత్తను జీహెచ్‌ఎంసీ సిబ్బంది తొలగిస్తున్నారు.

## మోదీ చెప్పడం వల్లే జీఎస్టీ సంస్కరణలకు పునాది పడింది

### సంక్లిష్టంగా ఉన్న వస్తుసేవల పన్ను విధానాన్ని సరిదిద్దాలంటూ సూచించారు. : ఆర్థిక మంత్రి నిర్మలా

లోపాలు, ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్‌లకు అనుమతుల్లో ఎదురయ్యే సమస్యలను గుర్తించే పనిలో తమ బృందం నిమగ్నమయ్యిందని వివరించారు.ఇన్‌కమ్ ట్యాక్స్‌లో మార్పులు తెస్తూ 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపొందిస్తున్న సమయంలోనూ 'మీరు జీఎస్టీపై పనిచేస్తున్నారు కదా' అంటూ మోదీ తనను మరోసారి అడిగారని నిర్మల చెప్పారు. అది వినగానే ఇక సమయం వచ్చిందని తనకు అనిపించిందని, 8ఏళ్లు పూర్తి చేసుకున్న జీఎస్టీని వెంటనే రివ్యూ చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. 2025 ఫిబ్రవరి 1 నుంచి మే 15 వరకు తాము సమీక్ష చేస్తూనే ఉన్నామని ఆమె చెప్పారు. మేలో ప్రధాని దగ్గరకు వెళ్లి తాను ఒక ప్రతిపాదనతో వచ్చానని, కొంత సమయం ఇస్తే వివరిస్తానని కోరగా ప్రధాని సరేనన్నారని నిర్మలమ్మ గుర్తుచేసుకున్నారు. అయితే జీఎస్టీలో ఎలాంటి మార్పులు తేవాలన్నా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు భాగమైన జీఎస్టీ కౌన్సిల్ చేతిలోనే ఉంటుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను ఆరు రాష్ట్రాల మంత్రుల బృందం 'జీఓఎం' పరిశీలించింది. 12, 28 శ్లాబ్‌లను తొలగించి 5, 18 శాతం జీఎస్టీ శ్లాబ్‌లు సహా సిన్‌గూడ్స్, లగ్జరీ గూడ్స్‌పై 40 శాతం ప్రత్యేక పన్ను రేట్లను జీఓఎం ఆమోదం తెలిపింది. తరువాత సెప్టెంబర్ 3న జీఎస్టీ కౌన్సిల్ కూడా ఈ ప్రతిపాదనను ఆమోదించింది.

ఇది ప్రజల సంస్కరణ!

నిర్మలా సీతారామన్ జీఎస్టీ 2.0ను 'ప్రజల సంస్కరణ'గా అభివర్ణించారు. ఇది 140 కోట్ల మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తుందన్నారు. సెప్టెంబర్ 22 నుంచి అంటే నవరాత్రి మొదటి రోజు నుంచి కొత్త జీఎస్టీ అమలులోకి వస్తుంది. దీని వల్ల సబ్బులు, కార్లు, షాంపూలు, ట్రాక్టర్లు, ఎయిర్ కండీషనర్లు వంటి 400 ఉత్పత్తుల ధరలు తగ్గనున్నాయి. వ్యక్తిగత ఆరోగ్య, జీవన బీమా ప్రీమియంలు పన్ను రహితంగా మారనున్నాయి.

రొట్టె, పాలు, పన్నీర్‌పై పన్ను ఉండదు. ఈవీలు, చిన్న కార్లపై 5%, ఇతర వైట్ గూడ్స్‌పై 18% పన్ను విధించనున్నారు. ఇది వరకు వ్యాపారాలకు అనుమతి కోసం నెల రోజుల సమయం పడితే, దాన్ని ఇప్పుడు మూడు రోజులకు తగ్గించారు. ఎక్స్‌పోర్టర్లకు వారంలోగా రీఫండ్లు వస్తాయి.

# ఆత్మప్రబోధానుసారం ఓటువేయండి

వెన్నెముకగా ఉంటాయన్నారు. ఈ కమిటీలను పార్లమెంట్ వర్క్‌షాపులుగా పండిట్ జీ జవహార్ లాల్ నెహ్రూ అభివర్ణించినట్టు గుర్తుచేశారు. ఇవి గంభీరత, స్వతంత్ర, ఏకాభిప్రాయ నిర్మాణ స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయని తెలిపారు. ఎంపీలు దేశ మనస్సాక్షి, ఆత్మను కాపాడుకునే నైతిక బాధ్యతను మోస్తున్నారని, కలిసికట్టుగా మన గణతంత్రాన్ని బలోపేతం చేసుకుందామని పిలుపునిచ్చారు. పార్లమెంటరీ పద్ధతులను పారదర్శకంగా, అందరినీ సమన్వయంతో పాల్గొనేలా ఉంచడం తన కీలక ప్రాధాన్యాతల్లో ఒకటని ఆయన అన్నారు. రాజ్యసభను దేశ దీర్ఘకాలిక ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించే సంస్థగా భావిస్తున్నట్టు జస్టిస్ సుదర్శన్ రెడ్డి చెప్పారు.

**తెలుగు రాష్ట్రాలు పునరాలోచించుకోవాలి..**

తెలుగు రాష్ట్రాల రాజకీయ పార్టీలకు ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి కీలక పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల పార్టీలు పునరాలోచించుకోవాలని కోరారు. తెలుగువారి ఆత్మగౌరవం ఎక్కడికి పోయింది, తెలంగాణ అస్థిత్వం ఏమైపోయిందని ప్రశ్నించారు. తాను పోటీ చేస్తున్నది రాజకీయ పదవికి కాదని, రాజ్యాంగ పదవికి అని పేర్కొన్నారు. ఏన్డీయే కూటమి అభ్యర్థికే తమ మద్దతు అని వైసీపీ స్పష్టంగా చెప్పిందని, టీడీపీ, బీఆర్‌ఎస్ నుంచి స్పందన లేకపోవడం శోచనీయం అని జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఇండియా కూటమి పక్షాలన్నీ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఇప్పటికే తమ మద్దతు ప్రకటించాయి. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ, ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకె), శివసేన (యుబిటి), ఆమాద్మీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ సహా మరికొన్ని పార్టీలు జస్టిస్ రెడ్డికి ఓటు వేస్తామని ప్రకటించిన విషయం విదితమే.

### పౌర సమాజం ఒక్కటై.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు



జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని కోరుతున్న ప్రొ॥ కోందడరాం (ఫైల్)

తెలంగాణలోని ప్రముఖ మేధావులు, పౌర సమాజ నాయకులు, జర్నలిస్టులు.. జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలిపారు. పార్టీలకతీతంగా ఓటు వేసి భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలను కాపాడాలని పార్లమెంటు సభ్యులను కోరుతూ ముక్తకంఠం వినిపించారు.100 మందికిపైగా సభ్యులు సంతకం చేసిన సమిష్టి విజ్ఞప్తిలో.. దేశంలోని ప్రజాస్వామ్య సంస్థలు గత దశాబ్దంలో తీవ్ర ఒత్తిడికి గురయ్యాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సుదర్శన్‌రెడ్డిని సామాజిక న్యాయం పట్ల నిబద్ధత కలిగిన న్యాయనిపుణుడిగా అభివర్ణించారు. రాజ్యాంగ విలువలను స్థిరంగా నిలబెట్టిన ఆయన.. ఇది పరిస్థితి సభలో చర్చా ప్రక్రియను దెబ్బతీసిందని, ఎంపీలు తమ రాజ్యాంగ విధులను సమర్థవంతంగా నిర్వర్తించకుండా అడ్డుకుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాబోయే తరాలు గుర్తుంచుకునేలా పార్లమెంటు సభ్యులు వ్యవహరించాల్సిన అరుదైన క్షణమని అన్నారు. జస్టిస్ రెడ్డికి మద్దతు ఇవ్వడం ద్వారా ఎంపీలు ప్రజాస్వామ్య సంప్రదాయాలను పునరుద్ధరించడంలో, పార్లమెంటరీ సంస్థలపై విశ్వాసాన్ని పునరుద్ధరించడంలో సహాయపడగలరని పేర్కొన్నారు. సంతకాలు చేసినవారిలో మాజీ రాజ్యసభ సభ్యుడు సీహెచ్ హనుమంత రావు, ఎన్‌సీపీసీఆర్ మాజీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ శాంత సిన్హా, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ మహ్మద్ సులేమాన్ సిద్ధిఖీ, టీఎస్‌సీహెచ్‌ఈ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, మాజీ అడ్వకేట్ జనరల్ డి ప్రకాష్ రెడ్డి, హెచ్‌సీయూ మాజీ ప్రొఫెసర్ జి. హరగోపాల్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ కె. శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు టంకశాల అశోక్, కట్టా శేఖర్ రెడ్డి, తెలకపల్లి రవి, దేవులపల్లి అమర్ తదితరులు ఉన్నారు.

## జపాన్ రాజకీయాల్లో సంచలనం

**టోక్యో(జనంసాక్షి):** జపాన్‌లో రాజకీయ సంక్షోభం ఎదురు కానుంది. జపాన్ ప్రధాని పదవికి షిగేరు ఇషిబా రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. అయితే, పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశ్యంతోనే ఆయన నిర్ణయం తీసుకున్నారని స్థానిక మీడియా పలు కథనాల్లో వెల్లడించారు. దీంతో, ఈ విషయంలో రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది.వివరాల ప్రకారం.. జపాన్ ప్రధాని పదవికి షిగేరు ఇషిబా రాజీనామా చేయాలని సంచలన నిర్ణయం నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని జపాన్ ప్రభుత్వ రంగ టీవీ ఎన్‌హెచ్‌కే వెల్లడించింది. కాగా, జూలైలో జరిగిన ఎన్నికల్లో అధికారిక లిబరల్ డెమొక్రటిక్ పార్టీ కూటమి పార్లమెంట్ ఎగువ సభలో మెజార్టీని కోల్పోయింది. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో తన పార్టీ ఘోర ఓటమికి బాధ్యత వహించాలని డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. దీంతో పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే కారణంగానే ఆయన ఇందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఇషిబా ఈరోజు సాయంత్రం ఆరు గంటలకు విలేకరుల సమావేశం నిర్వహించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇదిలా ఉండగా.. షిగేరు ఇషిబా తన 29 ఏళ్ల వయసులో 1986లో తొలిసారిగా పార్లమెంట్‌లో అడుగుపెట్టారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో భారీ అగ్ని ప్రమాదం

**హైదరాబాద్(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లిలో ఆదివారం సాయంత్రం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ప్లాస్టిక్ వస్తువుల గోదాములో భారీగా మంటలు ఎగిసి పడుతున్నాయి.ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైరింజన్లతో మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు. దట్టమైన పొగ అలముకోవడంతో స్థానికులు

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం

- జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం
- హైకోర్ట్ జస్టిస్ (రిటైర్డ్) చంద్రకుమార్



హైదరాబాద్(జనంసాక్షి):కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి మద్దతు ఇస్తూ తీర్పునిచ్చారని ఆరోపించడం దురదృష్టకరమని ఉమ్మడి ఏపీ హైకోర్టు (రిటైర్డ్) జస్టిస్ చంద్రకుమార్ ఆందోళన వ్యక్తంచేశారు. ప్రతిపక్ష ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి సంఘీభావంగా ఆదివారం ఉదయం సికింద్రాబాద్ బోయిగూడలోని నాలెడ్జ్ సెంటర్‌లో తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు బన్నూరు కొండారెడ్డి అధ్యక్షతన న్యాయవాదుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థి రాధాకృష్ణన్ గురించి చెప్పుకోదగ్గ విషయాలు ఏమీ లేకపోవడంతో జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై అమిత్ షా నిస్సత్తువ ఆరోపణలు చేస్తున్నారని, దీనికి నిలువెత్తు నిదర్శనం 58వ స్థానంలో ఉన్న పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి విపుల్ మనుభాయ్ పంచోలిని ఇటీవల భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి గా నియమించారని, సుప్రీంకోర్టు కొలీజియంలోని జస్టిస్ నాగరత్న వ్యతిరేకించినా పట్టించుకోలేదని ఆయన వివరించారు.రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని జస్టిస్ చంద్రకుమార్ నొక్కిచెప్పారు. ఇప్పటికైనా గ్రహించి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని జస్టిస్ చంద్రకుమార్ పిలుపునిచ్చారు. వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ ఉపరాష్ట్రపతి ఎన్నిక రాజ్యాంగానికి, రాజ్యాంగ వ్యతిరేకతకు జరుగుతున్న పోరని, రాజ్యాంగపరిరక్షణకు మనమందరం పాటుపడాలని అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ రెహ్మాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అడ్వకేట్ల పాత్ర అనిర్వచనీయమని కొనియాడారు. బిఆర్ఎస్ నేతలు ఎరువు బస్తాలు ఇస్తే ఓటేస్తామని జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని అనడం హాస్యాస్పదమని, ఎరువు బస్తాలకు, ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఏమైనా సంబంధముందా అని రెహ్మాన్ ప్రశ్నించారు ? బిఆర్ఎస్ కు ఉన్న ఆ రెండు ఓట్లు జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి వేయకపోతే భవిష్యత్తులో బిఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు క్షమించరని రెహ్మాన్ హెచ్చరించారు.సమావేశంలో కన్వీనర్ బన్నూరు కొండారెడ్డి న్యాయవాదుల తరపున ఎంపీలందరికీ జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి ఓటువేసి ఉపరాష్ట్రపతిగా గెలిపించాలంటూ "ఈ-మెయిల్స్" పంపిద్దామని తీర్మానం ప్రవేశపెట్టగా న్యాయవాదులు ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. ఏపీసీఎల్సీ నేత సురేష్, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా ప్రొఫెసర్ వాగేష్, గోవర్ధన్, సీనియర్ అడ్వకేట్ ప్రసాద్ బాబు, బీవీ శేషగిరి, డా. అశోక్ కుమార్ తదితరులు ప్రసంగించారు.ఏఎంపీసీఎస్ డైరెక్టర్లు తోర్నాల గిరి, అర్మూల మహేశ్వర్, హయత్నగర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోడెం ప్రభాకర్ గౌడ్,అడ్వకేట్లు టీవీఎం శ్రీనివాస్, మల్కాగ్గిరి రవికుమార్, ఉమర్, ఏ. నరేన్ రాజా, పట్లోల్ల జగన్మోహన్ రెడ్డి తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అమెరికాతో కలిసి చేస్తాం ఐటీ సంస్థలను కాపాడుకుంటాం

చేయడంపై ట్రంప్ సర్కారు ఆంక్షలు విధించే అవకాశం ఉన్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది.ఈ ఏడాది భారత్‌లో టెక్నాలజీ అత్యధిక వృద్ధి రేటు నమోదు చేయనుంది. అధిక భాగం ఇంజినీరింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల పెరుగుదల దీనికి కారణం కానున్నట్లు నాస్కామ్ నివేదిక వెల్లడించింది. అమెరికాలోని ట్రంప్ కార్యవర్గం భారత్‌కు చెందిన ఐటీ ఎగుమతి, కాల్‌సెంటర్లపై టారిఫ్‌లు విధించవచ్చని ప్రచారం జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న అస్థిరత కారణంగా ఐటీ రంగం ఇప్పటికే ఒడుదొడుకులను ఎదుర్కొంటోంది. ఇటీవల కాలంలో తరచూ భారత్‌పై విషం కక్కుతున్న ట్రంప్ సలహాదారు పీటర్ నవారో ఓ పోస్టును షేర్ చేశారు. దీనిలో విదేశాలకు ఔట్ సోర్సింగ్ చేయడంపై భారీగా టారిఫ్‌లు విధించాలని కోరారు. ఐటీ రంగానికి అమెరికా అత్యంత కీలకమైంది. అత్యధిక ఆదాయాలు ఆ రంగం నుంచే లభిస్తాయి. ట్రంప్ కార్యవర్గం ఎలాంటి సేవలపై టారిఫ్‌లు విధించే అవకాశం ఉందన్నదానిపై స్పష్టత లేదు. రాజకీయ వ్యాఖ్యాత లారా లూమర్ కూడా ఇటీవల కాలంలో తరచూ ఐటీ కాల్ సెంటర్ల లక్ష్యంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అమెరికా టారిఫ్‌లు విధిస్తే.. అక్కడ ఐటీ ఆపరేషన్స్ తీవ్రంగా దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే.. ట్రంప్ కార్యవర్గం ఈ దిశగా ఇప్పటి వరకు తమ నిర్ణయాన్ని ప్రకటించలేదు. ట్రంప్ కార్యవర్గం టారిఫ్‌లను విధిస్తే భారత్ సంస్థలకు ఇబ్బం దులు తప్పవు. ఇప్పటికే ఆ దేశంలో భారీ పన్నులు చెల్లిస్తున్నాయి. దీనికి అదనంగా టారిఫ్‌లు విధిస్తే.. రెండుసార్లు పన్నుపోటు బారిన పడినట్లవుతుంది. దీనికి తోడు వీసా రూల్స్, స్థానికులను నియమించుకోవడంతో ఇప్పటికే అక్కడ కార్యకలాపాలు ఖరీదైన వ్యవహారంగా మారాయి.భారత్ ఔట్‌సోర్సింగ్ రంగం విలువ 283 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుంది. దీనిలో టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, విప్రో వంటి సంస్థలు ఉన్నాయి. వీటి ఆదాయాల్లో 60 శాతం వరకు అమెరికా నుంచే లభిస్తోంది.సరుకుల దిగుమతి మీద విధించినంత తేలిగ్గా ఐటీ దిగుమతులు, ఔట్ సోర్సింగ్‌పై టారిఫ్‌లు విధించలేరని నిపుణులు చెబుతున్నారు. ఈ రంగంలో దిగ్గజ సీఈవోలు మొత్తం ట్రంప్ కార్యవర్గంతో చాలా సన్నిహితంగా ఉంటారు. వారిలో చాలా మంది భారత్‌కు అనుకూలురు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా వారి వ్యాపారాలు లాభదాయకంగా ఉండాలంటే.. భారత్ నుంచి నిపుణులను నియమించుకోవాల్సి ఉంటుంది. అవి హెచ్1బీ వీసాలతో అమెరికాకు రప్పించి లేదా.. రిమోట్ విధానంలో అయిన పనిచే యించుకోవాల్సి ఉంటుంది. పైగా ట్రంప్ ఇటువంటి నిర్ణయం తీసుకొంటే దానిని పాలసీగా కాకుండా.. భారత్‌కు పంపించే రాజకీయ సందేశంగా భావించాల్సి ఉంటుందని నిపుణులు అంటున్నారు.

## ధైర్యముంటే అమెరికాపై 75% సుంకాలు వేయండి

అమెరికా దిగుమతులపై ధైర్యంగా 75 శాతం సుంకం విధించాలని ప్రధాని మంత్రి నరేంద్ర మోదీని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలకు ప్రతిస్పందననగా చర్యలు తీసుకోవాలని కోరారు. డిసెంబర్ 31వ తేదీ వరకు అమెరికా నుంచి పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాన్ని మినహాయించాలన్న కేంద్రం నిర్ణయం భారత పత్తి రైతులను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. ఇది అమెరికా రైతులను ధనవంతులుగా, గుజరాత్ సాగుదారులను పేదలుగా మారుస్తుందని ఆయన అన్నారు."ప్రధాని ధైర్యం చూపించాలని మేం కోరుతున్నాం. దేశం మొత్తం మీ వెనుక ఉంది. భారతదేశం నుంచి వచ్చే ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకం విధించింది. మీరు అమెరికా నుంచి వచ్చే దిగుమతులపై 75 శాతం సుంకం విధించండి. దేశం దానిని భరించడానికి సిద్ధంగా ఉంది. దానిని విధించండి. అప్పుడు ట్రంప్ తలొగ్గుతుందో లేదో చూడండి" అని కేజ్రీవాల్ అన్నారు.అమెరికా నుంచి దిగుమతి చేసుకునే పత్తిపై 11 శాతం సుంకం విధించాలని, కనీస మద్దతు ధరను నిర్ణయించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. 20 కిలోలకు రూ. 2,100 చొప్పున పత్తిని సేకరించాలని, అలాగే ఎరువులు, విత్తనాలపై సబ్సిడీని కూడా ఆయన డిమాండ్ చేశారు. భారత్?పై అమెరికా విధించిన 50 శాతం సుంకం వజ్రాల కార్మికులను కూడా ప్రభావితం చేసిందని, ఎందుకంటే మోదీ ప్రభుత్వం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు మోకాళ్లపై పడిందని ఆరోపించారు.డిసెంబర్ 31 వరకు పత్తిపై దిగుమతి సుంకం మినహాయింపును పొడిగించాలనే నిర్ణయం ఎగుమతి మార్కెట్లలో భారత్ స్థానాన్ని బలోపేతం చేస్తుందని కేజ్రీవాల్ తెలిపారు. ట్రంప్ భారత్‌పై సుంకం విధించినప్పుడు, మోదీ దానికి ప్రతిగా పెంచలేదని తెలిపారు. కానీ దానిని 11 శాతం తగ్గించా ర ని, ప్రధాని ఎందుకు బలహీనంగా మారారని ప్రశ్నించారు.

# బీసీ డిక్లరేషన్.. కామారెడ్డిలో విజయోత్సవ సభ



శ్రీహరి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. దీనిలో భాగంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిందన్నారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ' కామారెడ్డిలో భారీ వర్షం పడి చాలా నష్టం జరిగింది. దేశంలోని ఏ వర్గం వారు ఎంత ఉంటే అంత శాతం ఫలాలు పొందాలి. అదే నినాదంతో సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారు. అందుకే అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట అన్ని వర్గాల వారు మద్దతు తెలుపుతున్నారు. బండి, కిషన్‌రెడ్డిల భరతం పట్టడానికి కామారెడ్డిలో బీసీ సభను పెడుతున్నాం. బండి సంజయ్ లేచిన మొదలు ఆలయాలు చుట్టూ తిరుగుతూ ఓట్లు అడుక్కుంటున్నారు.బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా బీసీ బిల్లును సాధించుకుంటాం. 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించుకుంటాం. బండి సంజయ్ ఒక దేశ్ ముఖ్‌ల వ్యవహరిస్తున్నారు. బండి సంజయ్ సెక్యూరిటీ లేకుండా తిరుగు.. నేను సెక్యూరిటీ లేకుండా తిరిగేందుకు సిద్ధంగా ఉన్నా. ఈనెల 15న జరిగే సభ ద్వారా బీజేపీ దొంగ ఆట కట్టిస్తాం. అరవింద్ ఒక్కసారి అయినా బీసీల గురించి మాట్లాడలేదు. బండి సంజయ్.. బీసీ బిల్లును మోదీ కాళలు పట్టుకుని ఆమోదింపజేసే సత్తా ఉందా?, మోదీ టెక్నికల్‌గా బీసీ.. కానీ బీసీలపై ప్రేమ లేదు. ఈనెల 15వ తేదీన కామారెడ్డి సభ జనసంద్రం అవుతుంది.. అది కేంద్రం చూస్తుంది. బీసీ జీవితాలను మలుపు తిప్పే సభ కామారెడ్డిలో జరగబోతుంది' అని పేర్కొన్నారు.

**ప్రతిపక్షాల భరతం పట్టేందుకు బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ : మహేష్ కుమార్ గౌడ్**

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిపక్షాల భరతం పట్టే వేదికగా ఈ సభ నిలుస్తుందని స్పష్టం చేశారు.బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, కామారెడ్డి సభ ద్వారా కేంద్రం దిగి రాక తప్పదని ఆయన హెచ్చరించారు. మోదీ, అమిత్ షాలకు కనువిప్పు కలిగించేలా ఈ సభ జరగబోతోందని పేర్కొన్నారు.బీజేపీ నేతలు "దేవుడి పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతున్న బిచ్చగాళ్లా మారిపోయారు. బండి సంజయ్ ఉదయం లేస్తే దేవుళ్ల చుట్టూ తిరిగి ఓట్లు అడుగుతారు. దేశ్ ముఖ్ మాటకు కట్టుబడి ఉన్నాను.సెక్యూరిటీ లేకుండా రావడానికి దమ్ముందా? బీసీ రిజర్వేషన్లపై దొంగాట ఆడుతున్నారు" అని మండిపడ్డారు. ఈటల రాజేందర్ ముఖం చాటేసుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు.బీఆర్‌ఎస్‌పై కూడా తీవ్ర స్థాయిలో మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. "కవిత లిక్కర్ రాణిగా నిజామాబాద్‌కు చెడ్డపేరు తెచ్చారు. కేసీఆర్ కుటుంబం అంతా దొంగల ముఠా. రాష్ట్రాన్ని దోచుకున్నామని కవిత స్వయంగా అంగీకరించటం హర్షణీయమని, కానీ ఐదేళ్ళ ముందే చెబితే సన్మానించేవాళ్లం" అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్‌ఎస్ కనుమరుగవుతుందని తేల్చి చెప్పారు. దోచుకున్న సొమ్ములో వాటాల పంపకాల్లో తేడాల వల్లే కేసిఆర్ కుటుంబంలో కుమ్ములాటలు అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ సమానత్వానికి మారు పేరు అని టీపిసిసి చీఫ్ పేర్కొన్నారు. "కార్యకర్తల కృషివల్లే పార్టీ అధికారంలోకి వచ్చింది. రాహుల్ గాంధీ ఆశయమైన ఎవరు ఎంతో వారి వాటా వారికంత నినాదానికి సీఎం రేవంత్ రెడ్డి ఊపిరి పోశారు" అని తెలిపారు. కుల సర్వేలో 56.33 శాతం బీసీలు ఉన్నారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన చెప్పారు.ఈ సభలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

**బీసీల గురించి బండి సంజయ్, అర్వింద్ ఎందుకు మాట్లాడట్లేదు?**

కామారెడ్డి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకాకుండా భాజపా అడ్డుకుంటోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. ఆ పార్టీ ఎప్పుడూ మతం, దేవుడి పేరు చెప్పి రాజకీయాం చేస్తోందన్నారు. కామారెడ్డిలో ఈ నెల 15న బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన సన్నాహక సమావేశంలో మహేశ్‌గౌడ్ మాట్లాడారు."కామారెడ్డి గడ్డమీద బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాం. హామీ ప్రకారం మూడు బిల్లులు చేసి కేంద్రానికి పంపించాం. ఈ రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోంది. బీసీల గురించి బండి సంజయ్, ధర్మపురి అర్వింద్ ఎందుకు మాట్లాడటం లేదు?అవినీతి సొమ్ము పంపకాల్లో తేడా రావడంతో కవిత బయటపెట్టింది. ఇదే విషయం ఐదేళ్ల క్రితం చెప్పి ఉంటే కవితను ప్రజలు నమ్మేవారు"అని చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## వెనుజువెలా ఆక్రమణకు అమెరికా సిద్ధం..!

**వాషింగ్టన్(జనంసాక్షి):** ఏడు యుద్ధాలను ఆపినట్లు పదేపదే చెప్పుకొంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా ఓ కొత్త యుద్ధానికి తెరతీస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా కరేబియన్ సముద్రంలో భారీ యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, అత్యాధునిక ఫైటర్‌జెట్‌లను మోహరించారు. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలున్న దేశం చుట్టూ ఇవి సమయం కోసం ఎదురు చూస్తూ కాచుకు కూర్చొన్నాయి. దీంతో కరేబియన్ జలాలపై యుద్ధమేఘాలు కమ్ముకొన్నాయి. ఏ క్షణమైనా అమెరికా దళాలు వెనుజువెలాలో చొరబడొచ్చని ప్రచారం జరుగుతోంది. వెనుజువెలా ముఠాల నుంచి మాదకద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ మొదటి నుంచి చెబుతున్నారు. తాజాగా ఆ ముఠాలను అంతం చేసేందుకు సైనికదళాలను రంగంలోకి దింపారు. ఈ ముఠాలతో వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు కూడా సంబంధాలున్నాయని ట్రంప్ కార్యవర్గం ఇప్పటికే తీవ్ర ఆరోపణలు చేసింది. ఆయన్ను పట్టించే సమాచారం ఇస్తే ఏకంగా 50 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.430 కోట్లు) బహుమతి ప్రకటించింది. ఇటీవలే మదురో సర్కారు ఇక రోజులు లెక్కపెట్టుకోవాలని ట్రంప్ స్వయంగా సోషల్ మీడియాలో హెచ్చరించారు. మదురో ఎన్నికను అమెరికా గుర్తించడంలేదని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవెట్టి వెల్లడించారు. దీంతో అక్కడ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం కూడా ట్రంప్ కార్యవర్గానికి ఉన్నట్లు తెలుస్తోంది.కేవలం మాదకద్రవ్యాల ముఠాల కోసం యుద్ధం స్థాయిలో అమెరికా బలగాలను మోహరించింది. మొత్తం ఎనిమిది వార్‌షిప్‌లను అక్కడకు పంపింది. ది ఇవో జిమా యాంఫిబియస్ రెడీగ్రూప్‌లోని యూఎస్‌ఎస్ శాన్ ఆంటోనియో, యూఎస్‌ఎస్ ఇవో జిమా, యూఎస్‌ఎస్ ఫోర్ట్ లాడర్‌డేల్ నౌకలు 4,500 మంది సైనికులతో కరేబియన్ సముద్రంలోకి వెళ్లాయి. 22వ మెరైన్ యూనిట్ కమాండోలు 2,200 మంది వీరిలో ఉన్నారు. ఏవీ-8బీ హారియర్ అటాక్ ఎయిర్ క్రాఫ్ట్, గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్లైన యూఎస్‌ఎస్ జాన్సన్ దున్హమ్, యూఎస్‌ఎస్ గ్రేవ్లీ దక్షిణ కరేబియన్‌లో మోహరించాయి. తూర్పు పసిఫిక్‌లో యూఎస్‌ఎస్ శాంప్సన్ త్వరలో వచ్చి చేరనుంది. ఒక్కో డెస్ట్రాయర్‌లో 90 క్షిపణులు ఉంటాయి. గైడెడ్ మిసైల్ క్రూయిజర్ యూఎస్‌ఎస్ లేక్ ఎరి, మిన్నియాపోలీస్ సెయింట్ పాల్ కూడా వెనుజువెలాపై గురిపెట్టి ఉన్నాయి. శుక్రవారం రాత్రి 10 ఎఫ్-35 ఫైటర్ జెట్‌లను ప్యూర్టోరికోలో మోహరించింది. పెద్ద సంఖ్యలో పీ-8 నిఘా విమానాలను రంగంలోకి దించింది. ఇటీవలే డ్రగ్స్ బోటు అంటూ ఓ పడవను అమెరికా దళాలు ముంచేశాయి. దీంతో 11 మంది మరణించారు. అమెరికా మోహరింపులను మదురో తప్పుపట్టారు. గత 100 ఏళ్లలో తమ దేశం ఎదుర్కొన్న అతిపెద్ద ముప్పుగా దానిని వర్ణించారు. 8 నౌకల్లో 1200 క్షిపణులను తమపై గురిపెట్టారని ఆరోపించారు. వెనుజువెలా నుంచి మాదకద్రవ్యాల ముఠాలు పనిచేస్తున్నాయన్న ట్రంప్ ఆరోపణలు వాస్తవమే. దళాలకు దొరికినప్పుడు సముద్రంలో పారబోసే కొకైన్ దెబ్బకు అక్కడి షార్క్ చేపల్లో కూడా దాని ఆనవాళ్లుంటున్నాయంటే అక్రమ రవాణ స్థాయిని అర్థం చేసుకోవచ్చు. కానీ, డ్రగ్స్‌ను సముద్రంలో పట్టుకొని.. నిందితులను అరెస్టు చేయడానికి ఇంత భారీ సంఖ్యలో యుద్ధనౌకలు, ఫైటర్‌జెట్‌లు అవసరమా? అన్నదే సందేహాస్పదం. వాస్తవానికి ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలు వెనుజువెలాలో ఉన్నట్లు నిర్ధరణ అయింది. స్టాటిస్టికల్ రివ్యూ ఆఫ్ వరల్డ్ ఎనర్జీ లెక్కల ప్రకారం 2021 నాటికి ఈ దేశంలో 48 వేల మిలియన్ టన్నుల చమురును గుర్తించారు. ఇవి సౌదీలో నిల్వల కంటే అధికం. ప్రపంచ చమురులో 17శాతానికి సమానం. కానీ, ప్రపంచ చమురు వ్యాపారంలో ఈ దేశం వాటా కేవలం 0.8శాతమే. అమెరికా (%ఖూూ%) అక్కడి ప్రభుత్వ రంగ కంపెనీ పెట్రోలియస్ డె వెనుజువెలా ఎస్ఏపై ఆంక్షలు విధించడమే దీనికి కారణం. అగ్రరాజ్యంతో పాటు కెనడా, ఐరోపా సమాఖ్య తదితర దేశాలు కలిసి 350 ఆంక్షలు విధించాయి.

## ఉక్రెయిన్‌పై అతిపెద్ద వైమానిక దాడి!

- 800కుపైగా డ్రోన్లు, క్షిపణులు ప్రయోగం
- తొలిసారి ఓ ప్రభుత్వం భవనంపై రష్యా దాడి

**కీవ్(జనంసాక్షి):** ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భారీ స్థాయిలో విరుచుకుపడింది. ఏకంగా 800కుపైగా డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించింది. యుద్ధం మొదలు ఈ స్థాయిలో గగనతల దాడులు చేపట్టడం ఇదే మొదటిసారి. అదేవిధంగా తొలిసారి ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ ప్రతినిధి యూరీ ఇన్హాత్ ఈ దాడులను ధ్రువీకరించారు. ప్రత్యర్థి దేశం 13 క్షిపణులూ ప్రయోగించిందన్నారు. 747 డ్రోన్లు, నాలుగు క్షిపణులను నేలకూల్చినట్లు చెప్పారు. 54 డ్రోన్లు, తొమ్మిది క్షిపణులు కీవ్ సహా దేశవ్యాప్తంగా 37 ప్రాంతాలను తాకినట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో ఓ చిన్నారి సహా ముగ్గురు మృతి చెందారు. పదుల సంఖ్యలో పౌరులు గాయపడ్డార్ను. రష్యా దాడుల్లో కీవ్‌లోని మంత్రుల భవనం పాక్షికంగా ధ్వంసమైంది. ఇందులో ఉక్రెయిన్ మంత్రుల నివాసాలు, కార్యాలయాలు ఉన్నాయి. శత్రుదేశం దాడిలో తొలిసారి ఓ ప్రభుత్వ భవనం దెబ్బతిన్నట్లు ఉక్రెయిన్ ప్రధాని యూలియా స్విరెదెన్కో తెలిపారు.

# రెవెన్యూతో మెరుగు!

- జీపీఓల చేరికతో బలోపేతం.
- భూముల నిర్వహణ, సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** ఏ శాఖలో అయిన తగినంత సిబ్బంది ఉంటేనే ఆశాఖ పనితనం తీరు మెరుగవుతుంది. కాని గత ప్రభుత్వం ఉన్న సిబ్బందిని కుదించి, వేరే శాఖల్లోకి పంపింది. అప్పటి నుంచి రెవెన్యూలో సమస్యలే సమస్యలు. ఏపనికైనా రోజుల తరబడి పెండింగే. ఇలా ఉండేది రెవెన్యూ వ్యవస్థ. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో మళ్ళీ గ్రామ స్థాయి రెవెన్యూ వ్యవస్థను తీసుకొచ్చింది. గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ, భూ సంబంధిత సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, సంక్షేమ పథకాల ఎంపిక, విచారణ జీపీఓదే బాధ్యత కానుంది. ఇలా పలు ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణను నూతనంగా నియమితులైన గ్రామపాలన అధికారులు (జీపీవో) చేపట్టనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు, సర్వే నంబర్లు, చెరువులు, కుంటలు, శిఖం భూములు, ఎస్టీఎల్, బఫర్ జోన్ల పర్యవేక్షణ తదితర ప్రభుత్వ పరిపాలన వ్యవహారాలన్నీ జీపీవోలు పర్యవేక్షిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 5016 మంది జీపీవోలను శుక్రవారం నియమించగా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 167 క్లస్టర్లకు కాగా 124 మంది జీపీఓగా అర్హత సాధించారు. జూనియర్ అసిస్టెంట్ క్యాడర్లో ఈ పోస్టులను ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చింది. వీరు 11 రకాల జాబ్ చార్ట్ ను అనుసరించనున్నారు. భూభారతి చట్టంలో భాగంగా భవిష్యత్ లో ప్రతి రిజిస్ట్రేషన్ - మ్యుటేషన్కు గ్రామ పటం జోడించడంలో వీరు సహాయకారిగా పనిచేయనున్నారు.

### ఇదీ జాబ్ చార్ట్...

గ్రామ స్థాయిలో భూఖాతా (విలేజ్ ఎకౌంట్) నిర్వహణ, పహాణీల నమోదు, రెవెన్యూ మాతృ దస్త్రం నిర్వహణ అన్నిరకాల భూముల నిర్వహణ, మార్పు చేర్పులు. లావుణి, ఎసైన్డ్, దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వం సేకరించిన భూముల నిర్వహణ. ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు, నీటివనరుల కింద భూముల పరిరక్షణ అన్యాక్రాంతం, ఆక్రమణలపై చర్యలకు సహకరించడం. భూమి ఖాతాల నిర్వహణ, మార్పు, చేర్పుల నమోదు భూసర్వేకు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే సేవలు. ప్రకృతి విపత్తులు వాటిల్లితే నష్టం అంచనా. గ్రామస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపికలో విచారణ. జనన, మరణ విచారణ. ఎన్నికల సమయంలో గ్రామస్థాయిలో సహకారం. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం.

### సుస్థిర పాలనలో కీలకం : దుర్గం శ్రీనివాస్ జీపీఓ (రాష్ట్ర నాయకుడు)



విఆర్ఏల రద్దుతో నేను ఇతర శాఖలకు వెళ్ళా. ప్రభుత్వం జీపీఓలను నియమించడంతో తిరిగి ఇటు వచ్చా. సుస్థిర పాలనకు గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ ఎంతో అవసరం.

### భూసమస్యల పరిష్కారానికి సహకారం : అజ్గర్ అలీ, జీపీవో ( జిల్లా నాయకుడు)



రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారంలో సహకరించడం మా ప్రథమ కర్తవ్యం. భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తా.

### రేవంత్ కి కృతజ్ఞతలు : ఓంకార్, జీపీఓ (జిల్లా నాయకుడు)



గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు. గ్రామాల్లో ఉన్న రైతులు ఎక్కువగా చదువు లేని వారే. మండల కేంద్రానికి వచ్చి పనులు చేయించుకోవాలంటే దళారులను ఆశ్రయించాల్సి వచ్చేది. కాని ఇప్పుడు జీపీఓలు గ్రామాల్లోనే ఉండి సమస్యలను పరిష్కరిస్తారు.



## ఎంజెపి బీసీ గురుకుల పాఠశాలలో మంత్రుల ఆకస్మిక పర్యటన

- విద్యార్థులకు, టీచర్లకు సత్కారం

**కామారెడ్డి (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం జంగంపల్లిలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంత్రుల పొన్నం ప్రభాకర్ ,వాకిటి శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థినులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని,విధిగా మెనూ పాటించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. పాఠశాల ఆవరణలో చెత్త చెదారం క్లియర్ చేయాలని, పరిశుభ్రత పాటించాలని ఆయన సూచించారు. పాఠ్య ప్రణాళిక ఎక్కడి వరకు పూర్తయింది అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని నిర్దేశించుకోనీ విజయం దిశగా సాగాలని సూచించారు. విద్యార్థినులు మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో నైపుణ్యాలు నేర్చుకోవాలని ,క్రీడల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులకు విధిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రులు విద్యార్థులను, టీచర్లను సత్కరించారు. ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన జి. సంధ్య రాణి, విద్యాదాన్ స్కాలర్ షిప్ అందుకున్న ఎస్. శ్రావణి, రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలకు ఎంపికైన ఎస్. మాధవి, అనిత లను సత్కరించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపాల్ జె. శ్రీలత , విధుల్లో ఉన్న ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకుని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. మంత్రి గారు స్వయంగా డ్రాయింగ్ వేసి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. విద్యతో పాటు క్రీడలో, కళల్లో రాణించాలని సూచించారు.





## బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు చింపిన గుర్తు తెలియని వ్యక్తులు

**శాయంపేట, సెప్టెంబర్ 7 ( జనం సాక్షి) :** శాయంపేట మండలంలోని గోవిందాపూర్ స్టేజి వద్ద బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని మరియు గోవిందపూర్ దర్గా దగ్గర ఉన్న ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం చింపి వేసినారు అని టిఆర్ఎస్ పార్టీ గోవిందపురం గ్రామ అధ్యక్షుడు నర్రరాజు, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్ ఇట్టి విషయంపై శాయంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫ్లెక్సీ చింపిన గుర్తుతెలియని వ్యక్తులను పట్టుకొని వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినామని తెలిపారు. గతంలో కూడా భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించిన సిసి రోడ్డు శిలాఫలకాన్ని కూడా పగలగొట్టగా ఇట్టి విషయాన్ని అప్పుడు కంప్లైంట్ చేసినామని తెలిపారు.

## లంబాడీలపై జరుగుతున్న కుట్రలకు మానుకోవాలి

- లంబాడీల సన్నాహక సమావేశంలో లంబాడీ జాక్ నేతలు..



**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఐఎంఐ హాల్ లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో అర్జున్ చవాన్ అధ్యక్షత జరిగిన సమావేశంలో డాక్టర్ నెహ్రూ నాయక్ నంగారా బేరి జాతీయ నేత హరినాయక్ లైవ్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ యాదవ్ సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి మా జాతీ ఐక్యతకు కృషి చేస్తున్న సోయం బాబురావ్,తెల్లం వెంకట్రావు కి ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగబద్ధంగా తెలంగాణలో లంబాడాలను షెడ్యూల్ ట్రైబ్స్ గా గుర్తించి అమలు చేసిన తేదీ 3 మే 1978 జిఓ నంబర్ 149 గురించి తెల్సుకోవాలని వారు ఎన్ని కుట్రలు చేసిన లంబాడీలను ఎవరు ఏమి చేయలేరు అంటూ ఇది కేవలం ప్రజా సమస్యలను పక్క దారి పట్టించడం కోసం లంబాడీల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి ఆడిస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే అని దుయ్యాపట్టారు లంబాడాలు ఆదివాసి లు కలిసి రాజ్యం ఎలుదాం దొరల రాజ్యాన్ని కులగోడుదాం శ్రీకృష్ణ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ (బంజారా లు కచ్చితంగా రానున్న రోజులలో తెలంగాణ రాజ్యమేలబోతున్నారు అని)చూసి భయపడుతున్న అగ్రవర్ణ పార్టీలు బంజారాలు ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతున్న అగ్రవర్ణ పార్టీలను, లంబాడాలు బహిష్కరించాలని లంబాడీలు అధికారికంగా ఉభయ సభల రాష్ట్రపతి ఆమోదాలతో ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగిందని లంబాడీల చరిత్ర తెలుసుకోవాలి అంటే ఒక్క భారతదేశంలో సరిపోదు

ప్రపంచంలోనే వివిధ దేశాలలో షెడ్యూల్డ్ తెగలుగా ఉన్నారు. ఈనెల 9 న వరంగల్ జిల్లాకేంద్రంలో వేలాది మంది లంబాడీలతో జరిగే శాంతి ర్యాలీకి ప్రతి ఒక్క లంబాడి బిడ్డ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ నాయక్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి బోడ లక్ష్మణ్ నాయక్,జిల్లా అధ్యక్షులు చందులాల్ నాయక్ బానోత్ మంగీలాల్ నాయక్ గోర్ సిక్వాడీ జిల్లా అధ్యక్షులు బిచ్చ నాయక్,శ్రీను నాయక్,ఎల్ హెచ్ పీఎస్ గుగులోతు మంగిలాల్ నాయక్,రాందాస్ నాయక్, రామచదర్ నాయక్,లావుడియా రాము నాయక్,గోర్ సిక్వాడీ శంకర్ నాయక్,గిరిజన సంఘాల నేతలు పాల్గొన్నారు.



## ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే చర్యలు..

### ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ అనుమల శ్రీనివాస్ హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడ రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణాలను ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ, ట్రాఫిక్ సిఐ సిబ్బందితో తొలగించారు. అనంతరం ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తే కేసులు నమోదు చేసి, నెల రోజులు జైలు శిక్ష విధించబడుతుందని పేర్కొన్నారు. అక్రమ పార్కింగ్‌తో స్థానికులు, వాహనదారులు, బాటసారులు, ఇబ్బందులు పడుతారని పేర్కొన్నారు. పాదచారులకు ఇబ్బంది కలిగించే విధంగా ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సౌకర్యార్థం కోసం రోడ్లపై వ్యాపారాలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.





## గంట సేపట్లోనే వరంగల్‌ను ముంచేసిన వాన

### వరదలకు నగరం అతలాకుతలం..

**వరంగల్ (జనంసాక్షి) :** వరంగల్ లో వర్షం దంచికొట్టింది. ఇటీవల కామారెడ్డి, మెదక్ లో వచ్చిన వరదలను తలపించేలా వరదలు పోటెత్తాయి. భారీ వరదలకు వరంగల్, హన్మకొండ జంట నగరాలలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ఆదివారం కురిసిన కుండపోత వానకు నగరం మొత్తం అతలాకుతలం అయ్యింది. ఎటు చూసిన నీళ్లు నిలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గంటల వ్యవధిలోనే భారీ వర్షం కురవడంతో వరద పోటెత్తింది. హనుమకొండ, కాజీపేట, వరంగల్ లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో మోకాళ్లలోతు నీళ్లు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. దీంతో బైకులు ఆపి షటర్ల కిందికి పరుగెత్తారు జనం. శివనగర్ అండర్ రైల్వే బ్రిడ్జి కిందికి భారీగా వరద నీరు వచ్చి చేరింది. వాహనాలు, బస్సులు సగం మునిగిపోయేంతలా నీళ్లు చేరుకోవడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. మరోవైపు హన్మకొండలోని భవాని నగర్ పూర్తిగా జలదిగ్బంధంలో కూరుకుంది. ప్రధాన రహదారి చెరువులను తలపిస్తూ ప్రయాణికులను భయాందోళనకు గురి చేస్తోంది. ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికి భారీ వరదలు వరంగల్ నగరాన్ని షేక్ చేశాయి. వరద నీటిలో బస్సు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బస్సు సగం వరకు మునిగేలా వరద నీరు నిలిచి పోయింది. దీంతో ప్రయాణికులను కిందికి దింపి తాళ్ల సహాయంతో ఇంతేజార్ గంజ్ పోలీసులు నీళ్లనుంచి బయటకు తీసుకు వచ్చారు.

## అవసరమైతే ప్రభుత్వంతోనూ కొట్లాడతా..!

- ట్రిపుల్ ఆర్ భూనిర్వాసితులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్దతు
- మునుగోడు నియోజకవర్గ ప్రజలే ఎక్కువ భూమిని కోల్పోతున్నారని ఆవేదన



**యాదాద్రి భువనగిరి (జనంసాక్షి) :** రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్)లో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ డివిజన్ (ఉత్తర భాగం) రైతులు తొక్కని గడపలేదని, ఢిల్లీలో పెద్దలను కలిసినా వారికి న్యాయం జరగలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రీజినల్ రింగ్ రోడ్డు భూనిర్వాసితులతో రాజగోపాల్‌రెడ్డి ఆదివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దివీస్ యాజమాన్యం కోసం గత ప్రభుత్వం హయాంలో అలైన్ మెంట్ మార్చారని, ఇప్పుడు దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారాలంటే ఉత్తర భాగం మారాలని, ఉత్తర భాగం మారాలంటే ప్రభుత్వమే మారాలేమోనని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధం : తనకు అన్యాయం జరిగినా ఊరుకున్నానని, ప్రజలకు జరిగితే ఎంత దూరమైనా వెళ్తానని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. అవసరం అయితే ట్రిపుల్ ఆర్ రద్దైనా సరే భూనిర్వాసితులకు అన్యాయం జరగనివ్వనని భరోసాను ఇచ్చారు. ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ప్రజలే తన బలం, బలగమని, వారి కోసం ఎలాంటి పోరాటానికి అయినా, అవసరమైతే ఎంత త్యాగం చేయడానికైనా సిద్ధమని తెలిపారు. అందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని రాజగోపాల్‌రెడ్డి కోరారు. తాను అధికార పార్టీ ఎమ్మెల్యేను అయినా సరే ప్రజలకు అన్యాయం జరిగితే రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు.

మునుగోడు నియోజకవర్గ ప్రజలే ఎక్కువ భూమిని కోల్పోతున్నారు : తాను లాలూచీపడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి వెళ్లి పదవి ఇస్తే చప్పుడు చేయకుండా కూర్చోనని, తనకు తమ ప్రాంత ప్రజలే ముఖ్యమని సీఎంకు చెబుతానని తెలిపారు. రాజగోపాల్‌రెడ్డి గట్టి వాడు కోట్లాడటానికి వెనుకాడరనే మీ నమ్మకాన్ని వమ్ము చేయనని హామీ ఇచ్చారు. భూమికి అన్నదాతకు మధ్య భావోద్వేగ అనుబంధం ఉంటుందని, అది విడదీయలేనిదని, భూమి అంటే వ్యవసాయం ఒక్కటే కాదు అది ఒక స్టేటస్ అని అన్నారు. ట్రిపుల్ ఆర్‌లో మునుగోడు నియోజకవర్గ ప్రజలే ఎక్కువ భూమిని కోల్పోతున్నారని తెలిపారు. వీరి సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, అవసరం అయితే కేంద్ర మంత్రులను కలుస్తానని హామీ ఇచ్చారు. మీకు న్యాయం జరిగేంత వరకు ఎమ్మెల్యేగా మీతో పాటు కలిసి పోరాడుతానని రాజగోపాల్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో నారాయణపురం మండలానికి చెందిన భూనిర్వాసితులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# కెసీఆర్ రాజకీయాల్లో కవిత పావుగా మారిందా?

## కేసీఆర్ మంచోడు సంతోష్ హరీష్ చెడ్డోల్లా?!

కేసీఆర్ రాజకీయ చతురుడు. భయస్థుడు. పట్టు బడుతాననిపిస్తే కబడ్డీలో అందరి వే దాగుండి బతికి పోతుంటాడు. వేల పుస్తకాలు చదివాడు గద! అందులో "శక్తి యొక్క 48 సూత్రాలు" పుస్తకాన్ని బలంగా పట్టుకున్నాడు. ఈటల రాజేందర్ మీద వేటు వేసినపుడు కేసీఆర్ ఎంత భయస్తుడో లోకానికి తెలిసి పోయింది. అపుడపుడు ఇలా ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సు తలకెక్కి కేసీఆర్‌ను ఆడిస్తుంది. ప్రతి మూడేళ్లకోసారి కాలేజీలో పాత వారు పోయి కొత్త బ్యాచ్ చేరినట్లు పార్టీలో ఉద్యమంలో క్రమం తప్పకుండా ఆచరించిన వాడు కేసీఆర్.

**కేసీఆర్‌కు చంద్రబాబుకు తేడా**

కేసీఆర్ ఎవరి మాట వినడు అనేది పూర్తిగా తప్పు. పనికిమాలిన విషయాలు విననేదే వాస్తవం. కేసీఆర్ ఎక్కువ తెలివి గలవారిని ఆదరిస్తాడు. ఉన్నతాధికారులనుండి రిటైర్డు అధికారుల దాకా అందరినుండి చంద్రబాబు నాయుడు వలెనే లాగేసుకుంటారు. ఈ విషయంలో గురు శిష్యులిద్దరు ఒకటే. చంద్రబాబు వారిని కొంత ఫోకస్ లోకి తెస్తాడు. తద్వారా తన చుట్టు మేథావుల బలగం పెరుగుతుందని తెలుసు. కేసీఆర్ అందుకు భిన్నం. ఎదుటి వారి శక్తిని వాలి లాగ అడిగి అడిగి లాగేసుకుంటాడు. వారిని మాత్రం ఫోకస్ లోకి రానీయడు. ఇద్దరం కలిసి ఎన్నో మీటింగులలో పాల్గొన్నాం. ఏ ఒక్క మీటింగులో ఏ ఒక్క నిమిషం మాట్లాడ నిచ్చింది లేదు. ఈ విషయంలో ఆచార్య కె జయశంకర్ కన్నా నాకు ఎక్కువ ఓపిక . నేను రాజకీయాలలో తెద్దు తిప్పాలను కోలేదు. ఉద్యమం ఏ పూట ఎలా మలుపు తిరగాలి అనేదే నా ఆలోచన. అందువల్ల వారి మనసు మనస్తత్వం తెలిసి కూడా వెంట కలిసి సాగాను. కేసీఆర్ స్వభావం ఏమిటో 2009 జూన్‌లోనే ఆంధ్రభూమి దినపత్రికలో విశ్లేషించాను. ఆయన ఒక పెద్ద బ్లాక్ హోల్ అని వివరించాను. "తెలంగాణను కాటేస్తున్న కారు దొంగతనం " అనేది ఆ వ్యాసం శీర్షిక. ఇంత తెలిసి కూడా కేసీఆర్ తో కొనసాగడానికి కారణం నా రంగం వేరు ఆయన రంగం వేరు కావడమే. ఈటల మీద వేటు వేసినపుడు నేను ఆలె నరేంద్ర మీద ఎలా వేటు వేసావో అదంతా గుర్తు చేసుకొని కేసీఆర్ స్నేహానికి ఫుల్ స్టాప్ పెడుతూ వ్యాసాలు ప్రసంగాలు చేసి ఇవతల పడ్డాను.

**వారు బాగు పడడం నాకిష్టం లేక రాయలేదు.**

చాలా మంది ఇంకా రాయండి అని ఎగదోశారు. రాయను అని చెప్పాను. ఉద్యమంలో పని చేసి బయటకు వచ్చాను. ఆ లోపాలు వ్యక్తుల పరంగా రాయలేదు. సిద్ధాంత చర్చ మాత్రమే చేసాను. మీకు చాలా తెలుసు రాయండి అన్నారు. నేను రాయను చెప్పను. కమిటీ మెంబర్ ఫోన్ మీరు కూడా పని చేసి అనుభవాలు స్వయంగా సంపాదించండి అని చెప్పాను. కేసీఆర్ తప్పుల గురించి అలాగే రాయమని ఎగదోశారు. రాయను అని చెప్పాను. ఆ పాపాన్ని చెప్పే అవి సవరించుకుని మళ్లీ ఎదుగుతాడు. అలా కేసీఆర్ బాగుపడడం ఇష్టం లేదు కనక రాయను అని చెప్పాను. త్యాగాలు ప్రజలవి... భోగాలు సంపద ఒక కుటుంబానివి.

ఇప్పుడు అధికారంలో లేదు. కవిత ఎపిసోడ్ మీద ఒక సారైనా రాయండి అని కోరారు. సరేనన్నాను. కొట్లాడి ప్రజల లక్షలాది కార్యకర్తలు, ఉద్యోగులు కృషి త్యాగాలు ఒక పరివారానికి కుదించబడి వెట్టి చాకిరీ అయిపోయి గద! ఇంత భారీ వెట్టి చాకిరి మనుషులే దొరలు బలవంతవు వెట్టి చాకిరి కన్నా కొన్ని వేల రెట్లు హెచ్చు. పంట కోసుకొని గాదెలు నింపుకొని నాది నీది అని తన్నుకులాడుతుంటే ప్రేక్షకులుగా చూసే దుస్థితి వచ్చింది. ఇది కేసీఆర్ పట్ల పార్టీ పట్ల నాకున్న ఆవేదన, బాధ! కేసీఆర్ ఆజ్ఞ లేకుండా చీమైనా కుట్టదు. అవినీతికి మూల పురుషుడు కేసీఆరే! శివుని ఆజ్ఞ లేనిది చీమైనా కుట్టదు. కెసిఆర్ ఆజ్ఞలేనిది ఏదీ జరగదు అని అందరికి తెలుసు. ఇపుడు ఆయన మంచోడు పక్కోల్లు చెడ్డోల్లు అనడం ఒక డైవర్షన్ పాలిటిక్సు. వైయస్సార్ చాలా సార్లు కెవిపి రామచంద్ర రావును నా ఆత్మ అన్నాడు. సంతోష్ కెస్‌ఆర్‌కు అంతకన్నా ఎక్కువ. సంతోష్ నోరు విప్పడు. నోరు విప్పితే కేసీఆర్ తోసహా ఎవరూ మిగలరు. ఈ విషయం కవిత తెలియక తిడుతున్నదా? బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చర్చ ప్రాధాన్యత ఈ కుటుంబ చర్చలతో తగ్గింది గద! అది కూడా వారు , బీజేపీ కోరుకున్నదే!

**సంతోష్ నోరు తెరిస్తే కేసీఆర్ వుంటాడా?**

సంతోష్ వినయ విధేయతలు పార్టీని కెసిఆర్‌ను కాపాడుతున్నాయి. అన్ని తప్పులకు అవినీతికి, అక్రమాలకు, సక్రమాలకు కెసిఆరే కారణం. కవిత ప్రచారం చేస్తున్నట్లు ఎవరో కారణం కాదు. ఇంజనీర్ల అవినీతి వారు తాగాల పడిన ఒక నీటి బొట్టు మాత్రమే. వారు హెచ్చించిన ఎస్టిమేట్లకు వారే సంతకాలు పెట్టాలి గనక ఒకటి రెండు శాతమైనా తమకు చెందాలని పొదుపు చేసుకున్నదే! వారి దగ్గర ఎంత దొరికితే అంతకు వెయ్యి రెట్లు కెసిఆర్ , హరీష్ ,తదితరులు పొదుపు చేసి ఉంటారు. విచ్చల విడి ఖర్చులు అన్నీ వాటిని నిరూపిస్తాయి. చిన్నపుడు ఓ కథ విన్నాను. రైతు అతను పన్ను కట్టకపోతే ఓ ఉనక బియ్యం పొట్టు కొలిచి పెనల్టీ, పన్ను వేసాడట! అట్లే వీరి జీవన ప్రమాణాల ఖర్చులు పార్టీ ఖర్చులు కొంత కాలం వరుసగా లెక్కిస్తే ఎంత సంపాయించారో తెలిసి పోతుంది. అదంత ప్రభుత్వ సొమ్ము, ప్రజల సొమ్ము.

**రేవంత్ ప్రభుత్వం పాత వారినెందుకు కొనసాగనిచ్చింది?**

ముఖ్య కార్య దర్శితాత కమారికి ఫైనాన్సు సెక్రటరీగా పని చేసిన రామకృష్ణారావుకు ఇవన్నీ తెలుసు. ఆయన కాంగ్రెస్ పక్షకు పెట్టక పోగా చీఫ్ సెక్రెటరీగా నియమించారు. దీని భావమేమి? ఏ ఏ పద్దుల కింద ఎంతెంత జబురుకోవచ్చో తెలిసిన అనుభవ శాలి కనక మనకూ ఉపయోగమే అని తీసుకోవడంతో పాటు రిటైర్ తర్వాత మరో ఏడు నెలలు బీజేపీ ప్రభుత్వానికి రాని ఎక్స్ టెన్షన్ తెప్పించారు. ఇలా చూసినపుడు కెసిఆర్ ఏం చేసిందో.. ఎలా తిన్నదో అన్నీ రేవంత్ రెడ్డికి తెలుసున్నాడు. ఆర్థిక శాఖ మంత్రిగా భట్టి విక్రమార్క కూడా తెలుసుకున్నాడు. కేసీఆర్ ప్రభుత్వం పై మోపిన అప్పుల భారంతో కాంగ్రెస్ మోయలేక ఎడ్ల మెడలు విరుగుతున్నాయి. నొగలు బరువుగా ఎద్లు మోయలేక మోయలేక బండి లాగుతున్నాయి. అప్పులు, వడ్డీలు కలిపి చూస్తే ఈ డబ్బే గనక విద్య, వైద్యం, పేదల అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధికి వినియోగిస్తే ఎంత బాగుండేది అని బాధతో కళ్లు చెమర్చుతాయి. ఇంత ఆర్థిక పతనావస్థకు మూలం ఎవరు? కెసిఆర్! కేసీఆర్ అవినీతి, స్వార్థం! అందువల్ల కవిత కేసీఆర్ మంచోదని పక్క నున్నోల్లు చెడ్డోల్లని చెప్పడం గడుసుతనం! కవితది ఇలా కేసీఆర్ చేయిస్తున్న డైవర్షన్ రాజకీయాలలో భాగమే! అందుకు నిదర్శనం ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ బియస్పీ లో చేరి ఓటు బ్యాంకు చీల్చి గెలవడం కోసం కేసీఆర్ చేయూతతో కేసీఆర్‌నే తిడుతూ ప్రారంభించి తిరిగి వీరభక్త హనుమాన్ లాగా బీయస్పీ వదులు కెసిఆర్ కాళ్ల వద్ద పాద సేవకు కుదురు కోవడం! ఇలా కవిత కూడా కేసీఆర్ వదిలిన బాణమేనేమో!



- బి ఎస్ రాములు
సామాజిక తత్వ వేత్త
ఫో: 8331966987

### 42 శాతం బీసీ రిజర్వేషన్లు - కవిత


**కవిత 42 శాతం రిజర్వేషన్లకు మద్దతు నీయడం, తెలంగాణ జాగృతి ఏర్పాటు బతుకమ్మకు బ్రాండ్ అంబాసిడర్గా గుర్తింపు పొందడం, ఆడపిల్ల అనే సానుభూతి కవితకు అదనపు అర్హతలు. కేసీఆర్ కు రక్షణ కవచంగా కవిత ముందుకు వచ్చిందా? కవిత తన రాజకీయ ఎదుగుదలకు అందరిని జలగడుతున్నదా? మద్యం కేసులో ఇరుక్కున్న తనకు తగిన శాస్తి జరిగింది అని లోలోపల సంతోషించిన వారి మీద పగ తీర్చుకుంటు న్నదా?ఆమె మనసు మనకు తెలియదు. ఆడపిల్లగా గౌరవిస్తూ ఒక మాట చెప్ప దలిచాను. రాజకీయాల్లో ఆస్తి పాస్తులు కూడ బెట్టడంలో మాజీ ముఖ్యమంత్రి బాటలో నడుస్తున్న తీరు మార్చుకోవాలి. భవిష్యత్ రాజకీయాలు మహిళా ఓటు బ్యాంకుగా, బీసీ ఓటు బ్యాంకుగా, రైతు ఓటు బ్యాంకుగా , నిరుద్యోగ ఓటు బ్యాంకుగా చీలి పోయి కొనసాగు తున్నాయి. బీసీలు అధికారంలోకి రావడానికి చిరంజీవి ప్రజా రాజ్యం పార్టీ వలె ప్రాధాన్యత నిస్తుందా? తాను కింగ్ మేకర్‌గా బీసీలను అధికారంలో తెస్తుందా అనేది కీలక అంశం.**

అనగా ఇప్పటిదాకా చేస్తున్న రాజకీయ పంథా వీడి గత 20 ఏళ్లుగా, టిడీపీ, టీఆర్ఎస్, బీఆర్ఎస్ పని గట్టుకొని వెనక్కి నెట్టిన బీసీలకు ఆర్థికంగా పెద్ద దిక్కయి బీసీలను గెలిపించే పునరుద్ధరించి జాతీయ రాజకీయాలను కూడా మలుపు తిప్పుతుందా? అనేది కవిత విర్ణయం. గద్దర్ కూతురు వెన్నెల కాంగ్రెస్ లో ఒదిగి పోయినట్టు పురందేశ్వరి బీజేపీ లో ఒదిగి పోయినట్టు కాంగ్రెస్ లో ఒదిగి పోతుందా అనేది ఆమె అవగాహనకు సంబంధించిన విషయం. ఏమైనా మీరు బీసీ రాజకీయాలు మాట్లాడ కూడదు అనే మాట పరిపక్వత లేని కొందరి దుడుకు మాటలు. వాటిని పట్టించుకోనవసరం లేదు. ఇది పోటీ ప్రపంచం జన బలాన్ని బలగాన్ని ఆర్థిక పుష్టిని, కార్యకర్తలను

కండ బలాన్ని ప్రదర్శించ గలిగినవారిదే రాజకీయం. కవితకు అనుకూలించే అంశాలు అని చెప్పవచ్చు. తంగేడు పత్రికతో ఎంతో సేవ చేసారు కవిత. దాన్ని తిరిగి పెద్ద ఎత్తున ప్రచురించి ప్రజల్లోకి తీసుకుపోగలిగితే వంద కోట్లు పెట్టినా కలగని మేలు కొన్ని లక్షలతో మేలుతోపటు సాహితీవేత్తల అభిమానం చూరగొనే అవకాశం కవిత కొక్కరికే ఉంది. కవిత కెందుకిన్ని సూచనలు అంటే ఆడబిడ్డ. నేనంటే అభిమానం. ఆమెతో ఆడపడుచులు వందలాదమంది రాజకీయాల్లో ఎదిగి వస్తారని ఎదిగి రావాలని ఆకాంక్ష. 2027 నుండు 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయి. అందువల్ల భవిష్యతు మహిళా నాయకత్వానిదే అని కూడా తెలుసు కనక ఎవరో ఒకరు ముందు నడవాల్సిందే కనక!

# మానవ విముక్తికి అక్షరమే ఆయుధం

## (అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం)



అక్షరాస్యత సమాజ మార్పులో కీలక సాధనం. వ్యక్తి హుందాగా, గౌరవంగా జీవించడానికి, మానవ హక్కుల రక్షణకు తోడ్పడుతుంది. ప్రజల సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ ప్రగతికి బీజం వేస్తోంది. ఈ క్రమంలో ప్రతి ఏటా యునెస్కో ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సెప్టెంబర్ 8న జరుపుకుంటారు. దీనిని 1966లో యునెస్కో ప్రకటించింది. ఇది అక్షరాస్యత లక్ష్యాలను సాధించడానికి ప్రపంచ దేశాలు ముందుకెళ్లాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. ముఖ్యంగా ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు విద్యపై పెట్టుబడులు పెట్టి, అసమానతలను తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని పిలుపునిస్తుంది. ఈ క్రమంలో 2030 నాటికి అందరికీ సమ్మిళిత, సమానమైన, నాణ్యమైన విద్యను అందించాలని ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యం 4 గుర్తు చేస్తుంది. ఈ సంవత్సరం అక్షరాస్యత దినోత్సవం "డిజిటల్ యుగంలో అక్షరాస్యతను ప్రోత్సహించడం."అనే ఇతివృత్తంతో నిర్వహించుకోవడం జరుగుతుంది. నేడు డిజిటల్ సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో డిజిటల్ అక్షరాస్యత ఒక అవసరంగా మారింది. అదే క్రమంలో డిజిటల్ అంతరాలను కూడా తొలగించాల్సిన అవసరం కూడా ఉంది. అప్పుడే సాంకేతిక ప్రపంచంలో అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లగలరు.


విద్యా ఉద్యమంలో పూలే, అంబేద్కర్ చారిత్రకంగా భారతీయ సమాజంలో విద్య కొందరికే పరిమితమైనది. ముఖ్యంగా నిచ్చలమెట్ల కుల వ్యవస్థలో దళిత, గిరిజన, వెనకబడిన వర్గాలు, మహిళలు అక్షరాస్యతకు దూరంగా ఉన్నారు. అందుకే ఆ వర్గాలలో ఇప్పటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు. బ్రాహ్మణీయ సామాజిక వ్యవస్థలోనీ ధర్మశాస్త్రాలు, మత గ్రంథాల ఆంక్షలే దీనికి ప్రధాన కారణమని చరిత్ర చెబుతుంది. బ్రిటిష్ వారి రాకతో భారతదేశంలో బలహీన వర్గాలు, మహిళ విద్యకు పునాది పడ్డది. జాతీయ సామాజిక విప్లవకారుడు జ్యోతిరావ్ పూలే అతని భార్య సావిత్రిబాయి పూలేలు మహిళలకు, అట్టడుగు వర్గాలకి విద్యను అందించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దారు. అనేక పాఠశాలలను నెలకొల్పారు. ప్రజలలో ప్రశ్నించే తత్వాన్ని పెంచి, పరిష్కారాలు కనుగొనే దిశగా సత్యశోధక మండలిని కూడా స్థాపించారు. విద్యకు నిధులు కేటాయించాలని పూలే మొట్టమొదటిసారిగా బ్రిటిష్ వారిని అభ్యర్థించాడు. ఇది భారతదేశ చరిత్రలో మొదటి విద్య ఉద్యమంగా చెప్పవచ్చు.ఆ తరువాత సమానత్వం, మానవతా సూత్రాలతో భారత సమాజాన్ని పునర్నిర్మించడానికి పోరాడిన వ్యక్తి డాక్టర్ బిఆర్. అంబేద్కర్. ఆయన అక్షరాస్యత అనేది కేవలం చదవడం, రాయడం మాత్రమే కాదు, వ్యక్తిగత సాధికారతకు, అణగారిన వర్గాల విముక్తికి, సమాజ అభివృద్ధికి ఒక శక్తివంతమైన సాధనమన్నాడు. అంబేద్కర్ విద్యను సామాజిక, రాజకీయ మార్పుకు ఒక శక్తివంతమైన మార్గంగా చూశారు. అందుకే విద్య అందరికీ అందుబాటులో ఉండాలని రాజ్యాంగంలో భాగం చేసి చట్టబద్దం చేశారు. అసమానతల చక్రాన్ని బద్దలుగొట్టే ప్రయత్నం చేశాడు. విద్యా ప్రజాస్వామ్యీకరణకు బీజం వేశాడు. భారతదేశంలో పూలే విద్య ఉద్యమానికి శ్రీకారం చుడితే...అంబేద్కర్ గారు చట్టబద్ధం చేశారు. వీరి పోరాటం వలన భారతదేశంలో అక్షర విప్లవానికి పునాది పడింది. అందరికీ విద్య సాధ్యమైంది. పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2023- 24 ప్రకారం భారతదేశ మొత్తం అక్షరాస్యత రేటు 81శాతం (7ం సంవత్సరాల పైబడిన వారు) అంచనా వేయబడింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు అక్షరాస్యత దాదాపు 18శాతం మాత్రమే. 2011 నాటికి అది 74 శాతానికి పెరిగింది. దీనికి ప్రధాన కారణం రాజ్యాంగమే.

జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం అక్షరాస్యత అంటే చదవడం, రాయడం, గణించడం, అలాగే డిజిటల్ మరియు ఆర్థిక అక్షరాస్యత వంటి క్లిష్టమైన జీవిత నైపుణ్యాలు కలిగి ఉండడం. ఈ విధానంలో 2030 నాటికి సంపూర్ణ అక్షరాస్యతను సాధించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో ఉల్లాస్ కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాలు, ఆపైన వయస్సు గల కోటి మందికి వయోజన విద్యను అందించనున్నారు. గతంలో సాక్షర భారత్ కార్యక్రమం అమల్లో ఉండేది. దేశంలో అక్షరాస్యతలో పెరుగుదలకు అనేక కార్యక్రమాల దోహదపడ్డాయి. ముఖ్యంగా 6 నుంచి 14 ఏళ్ల పిల్లలందరికీ విద్యను అందించడానికి విద్య హక్కు చట్టం 2009 తీసుకురావడం గొప్పమైలురాయి. ఇవి కాక సమగ్ర శిక్ష, మధ్యాహ్నం భోజనం వంటి కార్యక్రమాలు అక్షరాస్యతను పెంచడంలో విజయవంతమైనవి. దేశంలో అక్షరాస్యత పెరిగినా...అంతరాలు తొలగించడంలో విఫలమవుతున్నాం.అంబేద్కర్ చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ, మహాత్మ జ్యోతిబాపూలే గారి విద్య విప్లవానికి కొనసాగింపు ఇదే. ప్రభుత్వాలు విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించాలి. ఈ క్రమంలో దేశంలో సంపూర్ణ అక్షరాస్యతలో ముందున్న మిజోరం, డిజిటల్ అక్షరాస్యతలో కేరళ విజయం ఆదర్శం కావాలి. రాజ్యాంగ హక్కుల పట్ల అవగాహన కల్పించాలి. అప్పుడే పౌరుల సమగ్ర అభివృద్ధికి బాటలు పడతాయి.



సంపతి రమేష్ మహారాజ్
సామాజిక విశ్లేషకులు
7989579428

# డిజిటల్ విద్యతో అక్షరాస్యత పెంపు





అక్షరాస్యత అనేది ప్రాథమిక మానవ హక్కుగా గుర్తించబడింది.ఇది వ్యక్తులు సమాజంలో పూర్తిగా పాల్గొనే సామర్థ్యాన్ని, వారి స్వేచ్ఛలను ఆస్వాదించే సామర్థ్యాన్ని మరియు విభిన్న సంస్కృతులు, మతాలు మరియు సమాజంలో అవగాహనను ప్రోత్సహించే సామర్థ్యాన్ని అందిస్తుంది.అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం 2025 యొక్క థీమ్ "డిజిటల్ యుగంలో అక్షరాస్యతను ప్రోత్సహిస్తోంది". ఈ థీమ్ పెరుగుతున్న డిజిటల్ ప్రపంచంలో ఆన్‌లైన్ కంటెంట్ మరియు అవకాశాలను సురక్షితంగా మరియు సమర్థవంతంగా నావిగేట్ చేయడానికి డిజిటల్ అక్షరాస్యత నైపుణ్యాల యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.2001లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ ఐ ఐ టీ ) అనే భారతీయ సంస్థ తమ 20వ వార్షికోత్సవాన్ని జరుపుకునేందుకు ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టింది.అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 8 న జరుపుకుంటారు.ఇది ప్రాథమిక మానవ హక్కుగా అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యత గురించి మరియు మరింత సమ్మిళిత,శాంతియుత మరియు స్థిరమైన సమాజాలను నిర్మించడంలో కీలకమైన అంశం గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడానికి తోడ్పడుతుంది.కంప్యూటర్ వినియోగదారులలో ఎక్కువ మంది పురుషులు అని చూపించిన ఒక అధ్యయనానికి ప్రతిస్పందనగా ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం జరిగింది.ప్రతి ఒక్కరు చదవండి, నేర్చుకోండి, సాధికారత కల్పించండి అనే అక్షరాస్యత జ్వాలను వెలిగించండి.అదే సమయంలో ప్రతి ఒక్కరూ సాంకేతిక పురోగతి నుండి పాల్గొనడానికి మరియు ప్రయోజనం పొందటానికి అవకాశం ఉందని నిర్ధారిస్తుంది.కొత్త డిజిటల్ టెక్నాలజీలు ప్రజలు ఎలా నేర్చుకుంటారు. ఎలా కమ్యూనికేట్ చేయాలి మరియు డిజిటల్ అక్షరాస్యతను ఎలా వేగంగా విస్తరింపజేయాలో తెలుపుతుంది.డిజిటల్ సాధనాలు కొత్త అవకాశాలను అందిస్తున్నప్పటికీ, అవి ఇప్పటికే ఉన్న అసమానతలను కూడా పెంచుతున్నాయి.సాంప్రదాయ మరియు డిజిటల్ అభ్యాసానికి ప్రాప్యత లేకుండా అట్టడుగు సమూహాలను వదిలివేసేలా,ఇది డిజిటల్ అక్షరాస్యత అంతరాన్ని తగ్గించడం కీలకం.డిజిటల్ యుగంలో అక్షరాస్యత అంటే చదవడం మరియు రాయడం కంటే ఎక్కువ. ఇది డిజిటల్ కంటెంట్‌ను విమర్శనాత్మకంగా యాక్సెస్ చేయడానికి, అర్థం చేసుకోవడానికి మరియు సృష్టించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి అక్షరాస్యతను ప్రోత్సహించడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానం చేర్చడానికి,విభజనకు కాకుండా, వ్యక్తులు, ప్రభుత్వాలు మరియు సంస్థలు కలిసి పనిచేయడానికి దోహదపడుతుంది.ప్రతి సంవత్సరం, యునెస్కో ప్రస్తుత ప్రపంచ సవాళ్లను మరియు అక్షరాస్యత మరియు విద్యలో పోకడలను పరిష్కరించే కొత్త ఇతివృత్తాన్ని ప్రకటించింది.2025 లో , 15 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తుల ప్రపంచ అక్షరాస్యత రేటు సుమారు 87.01% వద్ద ఉంది.ఇది స్థిరమైన పురోగతిని ప్రతిబింబిస్తుంది.నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ నివేదిక ప్రకారం భారతదేశం యొక్క మొత్తం అక్షరాస్యత రేటు 80.9%. 2011 జనాభా గణనలో ఇది 73%గా అంచనా వేయబడగా,2017-18లో 80.6%గా ఉంది, ఆపై 2023-2024 నాటికి 80.9%కి పెరిగింది.భారతదేశ అక్షరాస్యత శాతాన్ని పెంచడానికి విద్యా ప్రాముఖ్యతను పెంచాలి.వయోజన అక్షరాస్యత కార్యక్రమాలను అమలు చేయాలి.సాంకేతికతను ఉపయోగించాలి.నాణ్యమైన విద్యను అందించాలి.మధ్యాహ్న భోజన పథకం వంటి పథకాలను కొనసాగించాలి.డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించాలి. ప్రస్తుతం సమాజంలో ఆన్లైన్ ఎడ్యుకేషన్ అందుబాటులో వుంది.ఎక్కడో ఒక చోట నుండి ఎంత సుదూర ప్రాంతాలలో ఉన్నవారికైనా మొబైల్ లో ఇంటర్నెట్ ద్వారా ఆన్లైన్ ఎడ్యుకేషన్ అరచేతిలో అందుబాటులో ఉంది.కరోనా విపత్కర సమయంలో కూడా ఆన్లైన్ క్లాసులే ద్వారానే విద్యార్థుల్లో పాఠాలు, మెలుకువలు నేర్పించడం జరిగింది.సమాజంలోని రాజకీయ నాయకులు,తల్లిదండ్రులు, మేధావులు, విద్యావంతులు, ప్రతి ఒక్కరు కృషి చేస్తేనే అక్షరాస్యత శాతం పెరుగుతుంది.



డాక్టర్ మోటె చిరంజీవి
సామాజికవేత్త, విశ్లేషకులు
సెల్ : 9949194327

# కవితా కాహళి-కాళోజి



నిద్రాణమైన తెలంగాణను తన వాడి వేడి కవితలతో, ఉపన్యాసాలతో, పోరాటాలతో మేల్కొల్పిన వైతాళికుడు ప్రజాకవి కాళోజీ నారాయణరావు. తెలుగు నాట వచ్చిన ప్రజా ఉద్యమాలన్నింటిలో కాళోజి తనదైన పాత్ర నిర్వహించాడు. అందుకే ఆయన మాటలు శత్రువుల గుండెల్లో ఫిరంగుల్లా పేలాయి. ఆయన కవితలు కణికలై విరజిమ్మాయి."ఒకే ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక"అన్నట్లు ఆయన అక్షరాలు ఆయుధాలై లక్షలాది మందిని కదిలించాయి. ఉద్యమమే జీవితంగా జీవితమే ఉద్యమంగా పెనవేసుకుని పోయిన కాళోజి తేదీ 9.9.1914 న శ్రీమతి రమాబాయమ్మ కాళోజీ రంగారావుల దంపతులకు జన్మించారు. న్యాయ శాస్త్ర పట్టభద్రుడైన కాళోజి ఏనాడు ప్రాక్టీస్ చేయలేదు. అన్న కాళోజీ రామేశ్వరరావు న్యాయవాది గానే కాకుండా ఉర్దూలో "షాద్"కలం పేరుతో సుప్రసిద్ధులు.

విద్యార్థి దశ నుంచే ఉద్యమాలలో పాల్గొనడం వల్ల కాళోజీ పలుమార్లు జైలు జీవితాన్ని అనుభవించారు. సైమన్ కమిషన్కు వ్యతిరేకంగా మద్రాస్ హైకోర్టుకు ఎదురుగా జరిగిన ఆందోళనలో ప్రకాశం పంతులు తన గుండెను చూపి "ఆంధ్రకేసరి"గా చరిత్రకెక్కినట్లు అటువంటి సంఘ టనే కాళోజీకి జైలు జీవితం లోను ఎదురైంది. 1939లో క్విట్ ఇండియా ఉద్యమంలోనూ ఆ తరువాత నిజాం వ్యతిరేక పోరాటంలోనూ పాల్గొన్నందుకుగాను 1946లో ఆయనను వరంగల్ నుంచి బహిష్కరించారు. ఈ నిర్బంధాలను ఏవి ఆయన లెక్క చేయక జీవనపర్యంతం ప్రజాపోరాటం లోనే పాల్గొన్నారు.1953లో అలంపూర్ లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు మహాసభల్లో కాళోజీ రాసిన "నా గొడవ" ను శ్రీశ్రీ ఆవిష్కరించాడు. నా గొడవ, కాళోజీ కథలు, జీవన గీత, ఇదీ నా గొడవ అన్నవి ఆయన ముఖ్య రచనలు. కాళోజి తనే చెప్పుకున్నట్లు బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష అందుకే సామాన్య ప్రజల నుంచి సాహితీవేత్తల దాకా ఆయన కవిత్వం వారి మనసుల్లోకి సూటిగా చేరుతుంది. వ్యంగ్యం, అధిక్షేపం దట్టించిన మందు గుండుగా ఆయన కవిత్వం మేలుకొలుపుతుంది."జరిగినదంతా చూస్తూ ఎరగనట్లు పడి ఉండగా, సాక్షిభూతున్ని కాదుబిసాక్షాత్తు మానవుని"అని చాటుకున్నారు. మాతృదేశం పట్ల తన మమకారాన్ని చాటుకుంటూ"నీరు లేని ఎడారి అయినను, వాన వరదల వసతి అయినను, అగ్గి కొండల అవని అయినను, మాతృ దేశము మాతృదేశమే"అని తన మాతృ భూమి పట్ల అభిమానాన్ని, ఆరాధనను చాటుకున్నారు. అలాగే తన జాతిలో వచ్చిన పాశ్చాత్య వేష భాషా పోకడల్ని ఈసడిస్తూ"ఏ భాష రా నీది ఏమి వేషము రా, ఈ బాస ఈ యాస ఎవరి కోసము రా, తెలుగు వాడవురోరి తెలుగు మాట్లాడుటకు, సంకోచపడెదవు సంగతి ఏమిటిరా? అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు, సకిలించు ఆంధ్రుడా చావవెందు కురా? అని ప్రశ్నించాడు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో మరో జలియన్వాలాబాగ్ను తలపించిన బైరాన్ పల్లి లో జరిగిన దారుణ మారణకాండకు స్పందిస్తూ "మన కొంపలార్చిన మన స్త్రీల చెరచిన, మన పిల్లలను చంపి మనల బంధించిన, మానవాధములను మండలాధీశులను, మరిచిపోకుండగ గుర్తుంచుకోవాలె, కాలంబు రాగానే కాటేసి తీరాలె" అని ప్రబోధించాడు. తుపాకులకు తూటాలకు వెరవని వ్యక్తిత్వం కాళోజి సొంతం. సరళతా స్పష్టత సూటిదనం ఉంటాయి కనుకనే ఆయన కవిత్వం పాఠకులకు సూటిగా అర్థమవుతుంది. దాశరథి అన్నట్లు "అనాదిగా సాగుతోంది అనంత సంగ్రామం, అనాథునికి ఆగర్భ శ్రీమంతునికి "అన్నట్లు కాళోజి"అన్నపురాశులు ఒకచోట, ఆకలి మంటలు ఒకచోట, హంస తూలికలు ఒకచోట, అలసిన దేహాలు ఇంకొక చోట, కమ్మటి చకిలాలు ఒకచోట, గట్టి దవడలు ఇంకొక చోట"అని నిచ్చెన మెట్ల వ్యవస్థను నిరసించాడు. అలాగే ఆరుగాలం కష్టపడి అందరికీ అన్నం పెట్టే రైతన్నను గురించి అతని శ్రమ శీలాన్ని గురించి రాస్తూ"నర్తకుని నాట్యాలు గాయకుని గానాలు... కవి రాజు కావ్యాలు, కర్షకా! నీ కర్రు కదిలినన్నాల్లే"అని గుర్తు చేశాడు. సాగి పోవుటే బతుకు, ఆగి పోవుట చావు, బ్రతుకు పోరాటము, పడకు ఆరాటము అని జీవన సమరాన్ని ఎదుర్కొనమన్నాడు. మొదట్లో సమైక్యాంధ్రను కోరుకున్న కాళోజీ తర్వాత కాలంలో జరిగిన పరిణామాలను గుర్తించి ఎవరనుకొనెను ఇట్లవుననీ పరితపించి"రెండున్నర జిల్లాలది దండి బాస అయినప్పుడు, తక్కినోళ్ళ యాస నొక్కి తొక్కి పడ్డప్పుడు ప్రత్యేక రాజ్యం, పాలు అడగడం తప్పదు"అని స్పష్టంగా చెప్పారు. అంతేకాదు ఇంకాస్త ముందుకు వెళ్లి"దోపిడి చేసే ప్రాంతేతరులను, దూరం దాకా తన్ని తరుముతం, ప్రాంతం వాడే దోపిడీ చేస్తే, ప్రాణంతోనే పాతర వేస్తం"అని హెచ్చరించాడు. కాళోజీ కవితోక్తులు ఇప్పటికీ సగటు రాజకీయ నాయకుల నోళ్లలో నానుతూనే ఉన్నాయి. ఒకవైపు కాళోజీ కవిత్వంలో ఎంత అగ్నిఉందో మరోవైపు అంత అమృతం ఉంది. ఆయన కవిత్వంలో ఎంత చైతన్యం ఉందో దానితో పాటే అంత తాత్వికత కూడా ఉంది. అందుకు ఉదాహరణగా"ఉదయం కానే కాదనుకోవడం నిరాశ, ఉదయించి అట్లాగే ఉండాలనుకోవడం దురాశ"అనే మాటలు అలాగే మనిషి తత్వాన్ని గురించి తెలియజేస్తూ"మనిషి ఎంత మంచివాడు, చనిపోయిన వారి చెడును, వెనువెంటనే మరుస్తాడు, కనీ మంచినే తలుస్తాడు... అని చెబుతూనే మరోపక్క అతనిలోని రెండో కోణాన్ని వెలిగితీస్తూ"మనిషి ఎంత చెడ్డవాడు, బతికి ఉన్నవాని మంచి గుర్తించడు. కాని వాని చెడును వెతికి కెలుకుతాడు"అని వ్యక్తీకరించారు. అలాగే సంక్షేమ పథకాలకు సంబంధించిన నిధులను నాయకులే తమ జేబులో నుంచి ఇస్తున్నారు అనుకునే అమాయక ఓటరుల ఆలోచనలు గుర్తించి"బయళ్ల గడ్డి గొల్లన్నే మొలిపిస్తాడు అనుకుంటాంది గొర్రె, సెలయేళ్ల నీళ్లన్నీ గొల్లన్ని ఒలికిస్తాడనుకుంటాంది గొర్రె"అని వ్యంగంగా వివరించాడు. కాళోజీ గొడవంతా ప్రజల గొడవనే. కవిగా, ఉద్యమ జీవిగా ఇంతగా కదిలించిన కాళోజి మొదటి పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసి కొద్ది తేడాతో ఓడిపోయాడు.1958 లో జరిగిన శాసనమండలి ఎన్నికలలో వరంగల్ నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి సభ్యులుగా ఎన్నికయ్యారు. అలాగే 1978లో జరిగిన శాసనసభ ఎన్నికలలో సత్తుపల్లి నియోజకవర్గం నుంచి అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావుపై పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఇవన్నీ కాళోజి పదవుల ప్రాకులాట కోసమై చేసిన పోటీ కాదు. అత్యవసర పరిస్థితిని నిరసిస్తూ అందుకు ప్రతిఘటనగా ఆ పోటీ చేశారు. అధికార మదగజానికి ఆయన ఎప్పుడూ అంకుశం గానే ఉన్నాడు. ఆయనది ధర్మాగ్రహం. ప్రహ్లాదుని సత్యాగ్రహం. అందుకే ప్రజా ఉద్యమాలలో మరుకుమా వ్యవహరించాడు. కాగా 1968లో కాళోజి అనువదించిన ఖలీల్ జిబ్రాన్ జీవన గీతకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉత్తమ అనువాద రచన పురస్కారాన్ని అందించగా 1972లో కేంద్ర ప్రభుత్వం కాళోజిని స్వాతంత్ర సమరయోధులుగా గుర్తిస్తూ తామ్ర పత్రాన్ని అందించింది. కాళోజి సాహిత్య సామాజిక రంగాలకు చేసిన సేవలను పురస్కరించుకొని 1992లో కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయగా అదే సంవత్సరం కేంద్ర ప్రభుత్వం "పద్మ విభూషణ్"పురస్కారంతో సన్మానించింది. అలాగే విశాఖ వారి గురజాడ, మద్రాస్ కళాసాగర్, రామినేని ఫౌండేషన్ మొదలగు అనేక సంస్థల పురస్కారాలను అందుకున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఏటా కాళోజీ జయంతిని "తెలంగాణ భాషా దినోత్సవం"గా జరుపుకుంటున్నాము. హనుమకొండలో "కాళోజి కళాక్షేత్రం" పేర పెద్ద ఆడిటోరియాన్ని నిర్మించుకున్నాము." ప్రజాకవి" కాళోజీ జీవితమే మనకు ఒక పాఠ్యగ్రంథం." అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు" అని ప్రకటించిన కాళోజి తేదీ తేదీ 13.11. 2002న అస్తమించారు. జీవితాంతం పోరాటమే ఊపిరిగా సలిపిన కాళోజి పార్థివ దేహాన్ని కాకతీయ వైద్య కళాశాలకు అప్పగించారు. కాళోజి జయప్రకాష్ నారాయణ గురించి చెప్పిన "పుటక నీది, చావు నీది, బతుకంతా దేశానిది" అన్న మాటలు కాళోజికి కూడా అన్వర్థమవవుతాయి.



డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్
99 891 48 305

## సేవాలాల్ జయంతిని ప్రభుత్వ సెలువుగా ప్రకటించాలి



**తాండూరు, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో ఆదివారం గోరు బంజారుల మహభోగ్ కార్యక్రమాన్నీ లంబాడీలు ఘనంగా జరుపుకున్నారు. లంబాడీల ఆరాధ్య దైవం సేవాలాల్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో నుంచి లంబాడీలను తొలగిస్తే సహించేది లేదన్నారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. అదేవిధంగా పాఠ్యపుస్తకాలలో సేవాలాల్ చరిత్రను చేర్చాలని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ పిలుపునిచ్చారు. అదేవిధంగా శ్రావణ మాసంలో 30 రోజులు గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్, భవాని మాత భోగ్ పూజ చేసి ఆదివారం నియోజక వర్గం లోని గిరిజనుల కుటుంబాల తో,మహా భోగ్ పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమం వినాయక కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్,గోర్ సిక్వాడి తెలంగాణ కట్మలో, వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రాథోడ్ దీపక్ నాయక్, కార్భరి పరశురామ్, గోర్ సేన డివిజన్ కోఆర్డినేటర్ రాందాస్ నాయక్, గోర్ శిక్వాడి శోభతి రాథోడ్ అనిల్,గోపాల్, చందర్, గోపాల్ టీచర్,సంతోష్, హీరసింగ్,చందర్, శంకర్, శ్రీను, ప్రేమ్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు

**నిజాంపేట్, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మండలం పరిధిలోని గతంలోని అనేక ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలను గుర్తించిన రెవెన్యూ యంత్రాంగం వాటిని సంరక్షించేందుకు చేపట్టే చర్యల్లో దుండిగల్ రెవెన్యూ అధికారులు విఫలమయ్యారు. ప్రభుత్వ స్థలాలు ఇటీవల ఎక్కడ చిన్న ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జాదారులు అక్కడ గద్దల్లా వాలిపోయి కబ్జా చేసి సొమ్ము చేసుకుంటూ కబ్జాదారులకు కాసుల పంటగా మారుచుండడంతో దుండిగల్ మండలంలో అనేక ప్రభుత్వ భూములు యదేచ్చగా అన్యాక్రాంతం గా మారుతుంది. ఓవైపు బౌరంపేట్, గాగిల్లాపూర్ వంటి పలు సర్వే నెంబర్ల ప్రాంతాలలో ప్రభుత్వ భూములను కలుపుకొని పలు ప్రాజెక్టులతో వెంచర్ల బడా వ్యాపారాల నిర్మాణదారులు కోట్ల రూపాయల విలువైన భూముల తో అన్యాక్రాంతం అవుతూ ఓవైపు హైడ్రా ఆదేశాలతో జిపిఎస్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు నివేదికలపై ఆరా తీస్తున్న విషయం విధితమే. అదేవిధంగా క్రింది స్థాయి అధికారులు, సిబ్బందులు, కబ్జాదారులకు వత్తాసు పలుకుచుండడంతో విచ్చలవిడిగా ప్రభుత్వ స్థలాలు మరింతగా ఆక్రమిస్తూ నిర్మాణాలు చేపట్టుచున్న, దుండిగల్ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవలసిన అధికారులు మౌనం దాల్చడం పై అనేక ఆరోపణలు వెల్లువిరుస్తున్నాయి . ఇటీవల వరుస సెలవులు



రావడంతో కబ్జాదారులకు వరంగా మారుతుంది. ప్రధానంగా దుండిగల్ మండలం డిపోచంపల్లి పరిధిలోని 120 డాక్టర్ బస్తీలోని గాంధీ బొమ్మ దగ్గర గతంలో సుమారు 200 గజాల ప్రభుత్వ భూమి కబ్జా చేసి లో అక్రమ నిర్మాణాలకు పాల్పడితే రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. అదే కూల్చిన చోటే మరల ఏకంగా భవనం నిర్మించడానికి పిల్లర్ గ్రౌండ్ కు పునాదులు చేస్తున్నారు. డి పోచంపల్లి పరిధిలోని టీచర్స్ కాలనీ పేరిట ఎన్ఓసి లేకుండా 20 రూముల వరకు నిర్మాణాలు కొనసాగిస్తున్న రాజకీయ అండతో కొనసాగుతున్నయంటు, కోర్టు కేసు కొనసాగుతుందంటూ దాటవేత ధోరణితో ఎమ్మార్వో వ్యవహరించడం తెలిసిందే. గండి మైసమ్మ సర్వే నెంబర్ 120, బస్తీలో కబ్జాదారులు పలుచోట్ల అక్రమ బేస్మెట్లు, అక్రమ రూమ్ నిర్మాణాలు చేపట్టుచూ వారే స్వతహాగా అనుమతులు లేని ఇంటి నెంబర్లు వేసుకుంటుండడం గమనార్హం. అలాగే గాగిల్లాపూర్ సర్వే నెంబర్ 214లో మరో 3 చోట్ల, కబ్జా చేస్తూ రెండు రూమ్‌లు నిర్మాణాలు, మరోచోట ఒకటి. ఇప్పటికే కొనసాగగా, అక్రమ కబ్జా నిర్మాణాలపై తీసుకోకపోవడం పట్ల రెవెన్యూ అధికారులు యంత్రాంగం, కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ అదికారులకు తెలిసే వారి కనుసన్నల్లోనే జరుగుతున్నాయంటున్నారు స్థానిక ప్రజలు. ఇలా చెప్పుకుంటూ వెళ్తే అనేక ప్రభుత్వ భూములు కబ్జాలతో వెలుగులోకి రానున్నాయి. ఈ అక్రమ కబ్జా నిర్మాణాలపై అధికారులతో వివరణ కోరిన ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామంటు దాటవేత ధోరణితో అధికారులు. గత ప్రభుత్వ హయాం నుంచి ప్రభుత్వ భూముల నియంత్రించే అధికారులు, కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం అక్రమ భూకబ్జాలపై నియంత్రించడంలో దుండిగల్ మండల రెవెన్యూ అధికారులు భూ కబ్జాదారుల పట్ల ఉదాసీనతతో వ్యవహరిస్తుండడంతోనే దుండిగల్ లోని భూములు విచ్చలవిడిగా భూ ఆక్రమణలకు గురవుతున్నా యని, ఇప్పటికైనా ప్రభుత్వ పై అధికారులు అక్రమ భూకబ్జాలపై చర్యలు చేపట్టి నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటానికి దిక్సూచి రావి నారాయణరెడ్డి

- **సామిడి శేఖర్ రెడ్డి**

**హయత్‌నగర్, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** రావి నారాయణరెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) హయత్ నగర్ మండల పార్టీ కార్యాలయం లో మండల సహాయ కార్యదర్శి మర్రి శోభన్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి హాజరై నారాయణరెడ్డి చిత్రపటానికి పూల మాలవేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ప్రజా పోరాటానికి చూపునిచ్చిన జననేతగా ప్రసిద్ధుడు. తెలంగాణ సాయుధ పోరాటానికి దిక్సూచి నారాయణ రెడ్డి అని వారు అన్నారు. ఆంధ్ర మహా సభకు అధ్యక్షుడుగా పనిచేశాడు. తెలంగాణ విమోచన తరువాత ఆయన సిపిఐ లో చాలాకాలం పనిచేశాడు. రావి నారాయణరెడ్డి విశాలాంధ్ర కోసం ఎంతో శ్రమించాడు. నిజాం ప్రభుత్వం మీద ఆయన చేసిన సాయుధ పోరాటం చిరస్మరణీయం అని వారు అన్నారు. 1946-48



కాలంలో హైదరాబాదు సంస్థానంలో నిజాం పోలీసుల దాష్టీకాన్ని, మత దురహంకారులైన రజాకార్ల ఆగడాలనూ అరికట్టడ్డడానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటు చేసాడు. దేశ స్వాతంత్ర్యానికి ముందు సాగిన సాయుధ పోరాటాన్ని వ్యూహాత్మకంగా సమర్థించిన రావి నారాయణరెడ్డి 1947 తరువాతి కాలంలో పోరాటాన్ని కొనసాగించాలనే 'మెజారిటీ' నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలను, సమ సమాజ ఆకాంక్షలతో కలగాపులగం చేయడం వల్లే పార్టీ, 1948 ఫిబ్రవరిలో పోరాటం కొనసాగించాలనే తప్పుడు నిర్ణయం తీసుకుందన్నది ఆయన ప్రగాఢ విశ్వాసం. చరిత్ర ఆయన మార్గమే సరైనదని తీర్పు చెప్పడం విశేషం. కాళోజీ నారాయణరావు ప్రవచించిన 'వేరు తెలంగాణను తాత్వికంగా వ్యతిరేకించడం తో ఆగక, తాను ఎన్నటికీ 'వీరతెలంగాణ' వాదిగానే ఉంటానని చాటిన తెలంగాణ ముద్దుబిడ్డ రావి నారాయణరెడ్డి. తన స్వంత భూమిని 200 ఎకరాలు దానం చేశాడు, అని ఆయన పోరాట ప్రతిమను వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శి కర్నే సుజాత, బిటిసి రాష్ట్ర సమితి సభ్యులు మందుల కృష్ణ, ఏఐటియుసి మండల కార్యదర్శి గోల్కొండ నాగరాజు, ఎన్ఎఫ్ఐడబ్ల్యు మండల కార్యదర్శి సరిత, డిహెచ్ పిఎస్ ఎల్ బి నగర్ కార్యదర్శి పాల్వాయి సురేందర్, శాఖ కార్యదర్శులు అరుణ, పారిజాత, సౌజన్య, యమున, సుమతి, అలివేణి, శివజ్యోతి, జ్యోతి, డి హెచ్ పి ఎస్ మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, రాధ, సోషల్ మీడియా అధ్యక్షులు వెంకట్, ఇంచార్జ్ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలి

- **ఎస్‌జిటియు రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి**

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** ప్రాథమిక పాఠశాలల ను బలోపేతం చెయ్యటానికి ప్రభుత్వం ఖాళీ పోస్ట్ లకు వెంటనే వాలంటీర్ లను మంజూరు చెయ్యాలని ఎస్ జి టి యు రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి డిమాండ్ చేసారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో పద్మావతి కాలేజీ లో ఎస్ జి టియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా




నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథులు హాజరు అయ్యారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమం లో ఎంఈఓ భాస్కర్ రెడ్డి మరియు జిల్లా కమిటీ ఇటీవల జిల్లా లో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం చెయ్యటం జరిగింది.

### జిల్లా నూతన అధ్యక్షులుగా టి.రమేష్

ఈ కార్యక్రమంలో ఎస్ జి టియు జిల్లా నూతన అధ్యక్షుడిగా టి.రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, రాజేష్, సతీష్, రాజేందర్ రెడ్డి,వెంకటేశ్వర శెట్టి, వనజ, చేతన ప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెన్షన్‌దారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో రేవంత్ రెడ్డి విఫలం

- **మంద కృష్ణ మాదిగ**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** చేయూత పెన్షన్ దారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ ఎం జె గార్డెన్స్ లో చేయూత పెన్షన్ దార్ల సన్నాహక సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే చేయూత పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి పెన్షన్ దారులను మోసం చేశాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు గడుస్తున్న ఒక్క రూపాయి పెన్షన్ కూడా పెంచలేదని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు కనీసం ప్రభుత్వాన్ని పెన్షన్లపై ఎప్పుడు ప్రశ్నించిన పాపన పోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంగ్లాలో పుట్టిన నాయకుడు, కెసిఆర్ గడీలలో పుట్టిన నాయకుడని విమర్శించారు. పెన్షన్లను ప్రభుత్వం పెంచేంతవరకు తన పోరాటం ఆగదని స్పష్టం చేశారు.



అక్టోబర్ నెలలో చేయూత పెన్షన్ దారులపై హైదరాబాదులో మహా గర్జన నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్ మాదిగ, కళామండలి నాయకులు యెన్ వై అశోక్ మాదిగ, జాతీయ నాయకులు కేశపాగ రామచంద్ర మాదిగ, అరుణ్ మాదిగ, సిల్వేరు శ్రీనివాస్ మాదిగ, యాదగిరి మాదిగ, మహిళ నాయకురాలు నడిమిదొడ్డి సలోమి, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్, ఎం జె ఎఫ్ నాయకులు డప్పు రామస్వామి, వెంకటస్వామి, రమేష్ బాబు, బాలాజీ, వెంకట్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా కమిటీ సమావేశం అధ్యక్షుడు భగవంతు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రాము హాజరై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అవసరమైనంత యూరియా సరఫరా చేయడంలో విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వాటాగా రావాల్సి ఉన్న యూరియా 9.80 లక్షల మెట్రిక్ టన్నులకుగాను కేవలం 5.50 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసింది ఇంకా మూడు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా యూరియా కొరత ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో వరి, పత్తి, కంది, మొక్కజొన్న పంటలను రైతులు అధిక విస్తీర్ణంలో వేసుకుంటున్నారు వాటికి యూరియా సకాలంలో పొలాలకు వేసుకోలేని పక్షాన పంటలు ఏపుగా పెరగవని, దిగుబడి తగ్గిపోతుందని పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రావని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అవసరమైనంత యూరియా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సంప్రదింపులు జరిపి రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల రాష్ట్రంలో 13 జిల్లాలు వరద తాకిడికి గురయ్యాయి లక్షల ఎకరాల పంట పొలాలు వరద పాలయ్యాయి నష్టపోయిన రైతు కుటుంబాలకు 50వేల నష్టపరిహారం అందించాలని అన్నారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం




(ఏఐయుకేఎస్) రాష్ట్ర మహాసభల పిలుపులో భాగంగా రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో 1)రైతులకు అవసరమైనటువంటి యూరియా సరఫరా చేయాలని,2) వరదలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని,3) కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతులపై సుఖాన్ని రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేయడానికి పిలుపునివ్వడం జరిగింది అన్నారు దీంట్లో భాగంగా రేపు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరగబోయే ధర్నాను జయప్రదం చేయాలని రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా కార్యదర్శి బి యాదగిరి, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, కొండ నర్సింలు, సహాయ కార్యదర్శి బి నారాయణ, ఏ రాములు, కోశాధికారి కృష్ణ, వెంకటేష్, అంజి, తాయప్ప చంద్రములు తదితరులు పాల్గొన్నారు.

## గిరిగేట్‌పల్లిలో సంపూర్ణ మద్యపాన నిషేధం

- **మద్యం విక్రయిస్తే 5 లక్షల జరిమానా**
- **మద్యం సీసాలనును ధ్వంసం చేసిన మహిళలు**

**వికారాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** ముక్క చుక్క లేనిదే ముద్ద దిగని ఈ రోజుల్లో.. ముక్క చుక్కతో ఇల్లు గుల్లై పచ్చని కాపురాల్లో చిచ్చు రగులుతోందని భావించిన గ్రామస్తులు సంపూర్ణ మద్యపానానికి పిలుపునిచ్చారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తున్న ఈ రోజుల్లో అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోయినా గ్రామస్తులంతా ఏకమై గట్టి నిర్ణయం తీసుకున్నారు. మహిళలంతా చావిడి దగ్గర చేరి మద్యం సీసాలను ధ్వంసం చేశారు. మద్యం అమ్మిన తాగిన వారి భారీ జరిమానా



విధిస్తామని ప్రమాణం చేశారు. గ్రామమంతా ఒక తాటిపైకి వచ్చి సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని ప్రకటించారు. ఈ సంఘటన వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెంబర్ 10 11 లో జరిగింది. మద్యపానం నిషేధం పై సమావేశం నిర్వహించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి గ్రామ పెద్దలు యువ జన సంఘాలు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వార్డ్ నెంబర్ 10, 11లో మద్యం అమ్మిన వారికి ఐదు లక్షల జరిమానా విధిస్తామని తెలిపారు. ఉల్లంఘించి మద్యపానానికి పాల్పడితే న్యాయపరంగా వారిపై చర్యలు తీసుకోవడానికి పోలీసుల సహకారం తీసుకుంటామని తెలియజేశారు.

## దుద్యాల మండలంలో ఒక జడ్పీటీసీ, 8 ఎంపీటీసీ స్థానాలు



**బొంరాస్‌పేట, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** దుద్యాల మండల పరిధిలో స్థానిక సంస్థలకు సంబంధించి జడ్పిటిసి,ఎంపీటీసీ ముసాయిదా ఓటర్ల జాబితాను ఎంపీడీవో మహేష్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఒక జడ్పిటిసి,8 ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేయగా మొత్తం ఓటర్లు 21,078 మంది ఉండగా 42 పోలింగ్ కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. సోమవారం ఉదయం 11:30 గంటలకు మండలా పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల ప్రచురణకు సంబంధించి మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.

# చావులో వీడని బంధం..

- **రాస్నంలో దంపతుల ఆత్మహత్య**
- **కుటుంబ కలహాలే ఆత్మహత్య కారణమా...**
- **దంపతుల ఆత్మహత్యపై దర్యాప్తు చేస్తున్న యాలాల పోలీసులు**



వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 7 (జనంసాక్షి): కుటుంబ కలహాలు దంపతులను బలి తీసుకున్నాయి. ముక్కు సూటిగా ఇంతకాలం జీవితం గడిపిన ఆ కుటుంబంలో చిన్న తగాదా కల్లోలం సృష్టించింది. ఇంతకాలం ఉన్న ప్రతిష్టకు భంగం కలిగిందని తీవ్ర మనస్థాపానికి గురై ఒకరు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోగా మరొకరు నీటి కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా యాలాల మండలంలోని రాస్నం గ్రామంలో జరిగింది. గ్రామస్తులు పోలీసులకు అందిన సమాచారం మేరకు వివరాలు ఇలా భూమి మీద మంచోళ్లకే చెడ్డ సావొస్తుందా అనే విధంగా.. తాండూరు నియోజకవర్గం యాలాల మండలంలోని రాస్నంలోని ప్రజలు చర్చించుకున్నారు. ఆ గ్రామంలో ఓ వృద్ధ దంపతులు ఆత్మహత్యకు పాల్పడడమే ఈ చర్చకు కారణం. ఆ ఊళ్లో మంచి పేరు, ప్రతిష్టలు కలిగిన దంపతులు ఆత్మహత్యకు పాల్పడడం కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన ప్రాథమిక సమాచారం మేరకు. గ్రామానికి చెందిన మంచన్ పల్లి శ్రీనివాస్ రెడ్డి(60), భాగ్యమ్మ(55) దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. శ్రీనివాసరెడ్డి ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోగా ఆయన భార్య భాగ్యమ్మ కల్వర్ట్ దగ్గర ఉన్న నీటి కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. వీరికి ఇద్దరు కుమారులు కరణాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డిలు ఉన్నారు. కుమారులకు ఇద్దరికి పెళ్లిల్లు కాలేదు. వీరికి 5ఎకరాల అసైన్డ్ భూమి, 2 ఎకరాల పట్టా భూమి ఉండేది. కొన్ని నెలల క్రితం 2 ఎకరాల భూమిని అమ్మేశారు. ఇందులో కొంత డబ్బునుంచి పెద్ద కుమారుడు వేరే ఊళ్లో చిన్న వ్యాపారం చేసుకుంటు జీవనోపాధి గడుపుతున్నారు. చిన్న కుమారుడు తల్లిదండ్రుల వద్దే ఉంటున్నాడు. కుటుంబంలో గొడవలు జరుగుతుండేవని గ్రామస్తులు చెబుతున్నారు.ఈ గొడవల వల్ల మనస్థాపం చెంది ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా శనివారం రాత్రి కూడా ఇంట్లో గొడవ జరిగినట్లు సమాచారం. ఆదివారం శ్రీనివాస్ రెడ్డి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా.. అతని భార్య సమీపంలోని కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. గ్రామంలో ఉన్నంతలో శ్రీనివాస్ రెడ్డి, భాగ్యమ్మలు మంచిగానే బతికారు. శ్రీనివాస్ రెడ్డి తండ్రి భీంరెడ్డి పూర్వంలో ఉమ్మడి రాస్నం గ్రామానికి సర్పంచుగా పనిచేసినట్లు, శ్రీనివాస్ రెడ్డి కూడా అదే ఉమ్మడి రాస్నం గ్రామానికి ఉపసర్పంచుగా పనిచేశారని గ్రామస్తులు గుర్తుచేస్తున్నారు. ఇంత మంచిగా బతికిన దంపతులు ఆత్మహత్యకు పాలపడడం కలకలం రేపింది. ఈసంఘటన గ్రామంలో తీవ్ర విషాధం నింపింది. మరోవైపు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అయితే దంపతుల ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు. యాలాల ఎస్ఐ విట్టల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి శవాలను తరలించారు. అనంతరం శవాలను బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తు జరుగుతుంది.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో మేలు

- **బాలవికాస సంస్థ చైర్మన్ ఆలేరు మల్లయ్య**
- **సీసీ కెమెరాల ఏర్పాటుకు 50 వేల సాయం**

**చేర్యాల, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహద పడుతాయని బాలవికాస సంస్థ చైర్మన్ ఆలేరు మల్లయ్య తెలిపారు. ఆదివారం చేర్యాల మండలంలోని తాడూరు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కోసం తమ వంతు సహాయంగా రూ. 50 వేలు గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల సంక్షేమం కోసం నేరాలను నివృత్తి చేయడంలో సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. వారిని గ్రామస్తులు అభినందించారు.



# మార్గదర్శకాల పేరిట 'ఉపాధి'కి గండి

- తగ్గిన పని దినాలతో కూలీల్లో దిగులు
- డిమాండు మేరకు పని కల్పించాలి

**వనపర్తి, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** అందరికీ కూడు, గూడు, గుడ్డ అందించడం రాజ్యాంగం కల్పించిన బాధ్యతే అయినప్పటికీ పాలకులు అనాలోచిత నిర్ణయాలతో లక్ష్యానికి తూట్లు పొడవడం పరిపాటిగా మారింది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా సామాన్యుడికి శాశ్వత జీవనోపాధి సమకూర్చడంలో చిత్తశుద్ధి, నిబద్ధత పాటించడం లేదన్న విమర్శలు సర్వత్రా కొనసాగుతున్నాయి..

**అనాలోచిత నిర్ణయాలతో 'ఉపాధి హామీ'కి గండి**

కేంద్ర ప్రభుత్వం పలు నిబంధనలు, మార్గదర్శకాల పేరిట 'ఉపాధి హామీ'పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నదన్న విమర్శలు వస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 12 కోట్ల పనిదినాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా,కేవలం 6.5 కోట్ల పనిదినాలనే కేంద్రం మంజూరు చేసింది. నిరుడు 8 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా,ఈసారి అందులో 1.5 కోట్లు తగ్గించింది. డిమాండ్ ఆధారంగా కాకుండా అవసరాల ప్రాతిపదికన పనులు చేపట్టాలంటూ రాష్ట్రానికి రాసిన లేఖలో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. గత ఐదు సంవత్సరాల ఉపాధి హామీ పనిదినాలను పరిశీలిస్తే కూలీలు చేసిన పని దినాల ఏనాడూ 12 కోట్లకు తక్కువగా నమోదు కాలేదు.ఇంత తక్కువగా పనిదినాలను ఏనాడూ కేటాయించలేదని, కేంద్రం తీరు 'ఉపాధి హామీ'ని నిర్వీర్యం చేసేలా ఉందని గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ నిపుణులు, సంఘాలు ఆరోపిస్తున్నాయి. కూలీలు వలస పోకుండా రూపొందించిన కార్యక్రమాన్ని నిధులకు ముడి పెట్టి ఏదో ఒక రకంగా పనిదినాలను, బడ్జెట్ను తక్కువగా కేటాయించు కోవడమే



ప్రధాన అంశంగా కేంద్రంలోని బీజేపీ సర్కార్ వ్యవహరిస్తుందని విమర్శలు వస్తున్నాయి. ఉపాధి హామీ కింద నాలుగేళ్లుగా రాష్ట్రంలో పెద్దఎత్తున పనులు చేపట్టారు. కేంద్రం ఏటా 8 కోట్ల చొప్పున పనిదినాలు మంజూరు చేస్తుండగా, వాటికన్నా ఎక్కువ పనులు జరుగుతున్నాయి.2021-22లో 10 కోట్లు, 2022-23లో 10 కోట్లు, 2023-24లో 11 కోట్లు, 2024-25లో 12 కోట్ల పనిదినాలు పూర్తి చేశారు. ఈ ఏడాది మాత్రం పనిదినాలను కేంద్రం 6.5 కోట్లకే పరిమితం చేయడంతో పాటు తాము నిర్దేశించిన పనులే చేయాలని ఆంక్షలు విధించింది. నిరుడు పలు జిల్లాల్లో వంద శాతానికి మించి పనులు జరగడాన్ని అనుమానించిన కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రానికి ప్రత్యేక బృందాలను పంపి క్షేత్రస్థాయి తనిఖీలు చేయించింది. పలుచోట్ల నిబంధనలకు విరుద్ధంగా పనులు చేశారని గుర్తించింది. ఈ నేపథ్యంలోనే పనిదినాలను తగ్గించినట్లు తెలుస్తోంది. గతంలో మాదిరిగా డిమాండ్కు అనుగుణంగా పనిదినాలు పెంచబోమని కేంద్రం తెలిపింది. కేటాయించిన పని దినాల ప్రకారమే పనులు చేయించాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. 'డిమాండ్ డ్రివెన్' (కోరినంత)గా కాకుండా. సప్లై డ్రివెన్'(అవసరం ఉన్నంత)గా ఉపాధిహామీ పనులు కొనసాగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డిమాండ్ను బట్టి పనిదినాలను కేంద్రం పెంచకపోతే,రాష్ట్రంలో ఉపాధి ఆధారిత పనిదినాలు తగ్గుతాయని, దీంతో కూలీలపై ఆ ప్రభావం స్పష్టంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం అవుతోంది. పనిదినాలను పెంచేలా కేంద్రానికి లేఖ రాసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లుగా సమాచారం.

**తగ్గించిన పని దినాల మేరకే వర్క్ ప్లాన్లు**

కేంద్రం కేటాయించిన పనిదినాలు గత ఆర్థిక సంవత్సరంలో రూ.8.57 కోట్ల పనిదినాలు కేవలం ఏప్రిల్, మే నెలల్లోనే పూర్తి అయ్యాయి. కానీ, కేంద్రం ఈ ఏడాది మొత్తానికి కేవలం 6.5 కోట్ల పనిదినాలను మాత్రమే కేటాయించింది. ఈ నేపథ్యంలో కేంద్రం కేటాయించిన పని దినాలతోనే 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జిల్లాల వారీగా ఉపాధి హామీ పనులు, నిధులు, వర్క్ వర్క్ ప్లాన్లు సిద్ధం చేసినట్లు సమాచారం. ఉపాధీ హామీ పథకం కోసం 2025%-%26 ఏడాదిలో మొత్తం రూ. 2,708 కోట్ల నిధులు మంజూరు చేశారు. జిల్లాల వారీగా చేపట్టే పనుల కార్యచరణను ఇప్పటికే సిద్ధం చేశారు. ఇందులో రూ.1,625 కోట్ల వేతనాలు, రూ.1,083 కోట్ల మేర మెటీరియల్ కంపోనెంట్ నిధులను ప్రతిపాదించారు. ఉపాధి హామీ పనుల కింద మహిళా శక్తి, ఉపాధి భరోసా, పొలం బాట, ఫల వనాలు, వనమహోత్సవం, జల నిధి, రూరల్ సానిటేషన్, మౌళిక సదుపాయాల కల్పన పనులు చేపట్టనున్నారు. పనిదినాలను కుదించడంతో పాటు పనులపై ఆంక్షలు విధించడంపై రాష్ట్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసినా, కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని గ్రామీణాభివృద్ధి అధికారులు వెల్లడించారు.

## సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- వడ్డెర సంగం జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య



**ఖిల్లా ఘనపురం, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సంచారా జాతుల విముక్త దినోత్సవాన్ని జయప్రదం చెయ్యాలని ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక ఈదమ్మా దేవాలయ ప్రాంగణంలో గోడ పత్రికను వడ్డెర సంగం నాయకుల ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం వడ్డెర సంగం జిల్లా అధ్యక్షులు దాసార్ల భూమయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 10 నా హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించే సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని జయప్రదం చెయ్యాలని ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది అని ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ హాజరు కానున్నారు. వివిధ సంచార జాతుల కలలను కూడా ప్రదర్శించబడతాయి అని కావున ఇట్టి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సంచార జాతులు యొక్క ఐక్యమత్యాన్ని చాటాలని కోరారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంచార జాతుల సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జ్ ఎనుముల చెన్నయ్య, జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య, జల్లి అశోక్ కుమార్, పొన్నాల కుమార్, మండల అధ్యక్షులు ఓర్సు యాదయ్య, శ్రీరాములు, మల్లేష్ ఆంజనేయులు, రామచంద్రి, రామకృష్ణ, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## వంటేరు ప్రతాప్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



**చేర్యాల, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి తల్లి వజ్రమ్మ ఈనెల 4న మరణించగా విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదివారం జగదేవ్ పూర్ మండలం దౌలాపూర్ లోని వారి నివాసానికి వెళ్లి వంటేరును పరామర్శించారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. కుటుంబానికి సానుభూతి తెలిపారు. వారి వెంట పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాంతి, కరుణ, సహనానికి ప్రతిరూపం మిలాద్ ఉన్ నబి..

- మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** శాంతి, కరుణ, సహనానికి ప్రతిరూపం మిలాద్ ఉన్ నబి అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అన్నారు. ఇస్లాం మత స్థాపకుడైన మమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ఏటా ముస్లింలు మిలాద్ ఉన్ నబి వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటారు. శుక్రవారం మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా జడ్చర్ల పట్టణంలో ఆదివారం ముస్లిం సోదరులు శాంతి ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చేసిన త్యాగాలను, సేవలను స్మరిస్తూ ప్రవక్త బాటలో నడవాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, ఐక్యత ఎల్లప్పుడూ నెలకొనాలని అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. శాంతి ర్యాలీ సందర్భంగా పట్టణంలో ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో మంచి నీటిని, పండ్లను, మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెకాపరుల సమస్యలను పరిష్కరించాలి

- గొర్రె కాపరిగా మారిన పాఠశాల చైర్మన్





**రాయికోడు, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** గొల్ల కురుమలు, గొర్రె కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రైకోడ్ మండల గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు,రాధాకృష్ణ మెమోరియల్ స్కూల్ చైర్మన్ కె పాండు డిమాండ్ చేశారు.తన కులవృత్తిలో భాగంగా ఆయన పాఠశాలకు సెలవు దినం కావడంతో ఆదివారం గొర్రెల కాపరిగా మారి గొర్రెల కాపరుల వద్దకు వెళ్లి గొర్రెలను మేపారు.ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొర్రె కాపరులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో గొర్రెల మేత కొరకు పది ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గొర్రెల కాపరికి రూ. 20 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ను ప్రభుత్వమే కల్పించాలని, ప్రతి నెల నెల 5 వేల చొప్పున ప్రభుత్వం పింఛన్ అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గొర్రెల కాపరులకు అన్ని విధాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గొర్రె కాపరులు ఉన్నారు.

## రైతుల కోరిక మేరకే కుంటలను నిర్మించాం

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** భూగర్భ జలాలను పెంచాలని రైతులు చేసిన విజ్ఞప్తి మేరకు వాటర్షెడ్ పథకం కింద పలు కుంటలను నిర్మించామని తన హయాంలో మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆయన వాటర్ షెడ్ అంతర్భాగం పెద్దగూడెం క్రాస్ రోడ్డులోని కుంటను సందర్శించారు.కుంట ఎత్తును పెంచి సాగు నీరు అందించడానికి కృషి చేస్తానని హామీ ఈ కుంటను ఆధునీకరించడం ద్వారా 50ఎకరాలకు సాగునీరు అందుతున్నదని, ఈ కుంట చిన్నదిగా ఉండడంతో చాలిచాలని సాగు నీరు అందుతుందని, కుంట ఎత్తు నాలుగు ఫీట్లు పెంచి భీమా కాలువ ద్వారా పైపు లైన్ వేసి పునరుద్ధరించాలని రైతులు సింగిరెడ్డిని నిరంజన్ రెడ్డి కోరారు.ఈ ప్రాంతాన్ని సునిశితంగా పరిశీలించిన మాజీ మంత్రి రైతుల సంక్షేమమే లక్ష్యం అని,నిపుణుల సలహాతో సాధ్య అసాధ్యాలను చర్చించి భీమా కాలువ నుండి పైప్ లైన్ వేయించి కుంటను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, మాధవ్ రెడ్డి,నరసింహ, ధర్మా నాయక్, నారాయణ నాయక్, మహేశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, చిట్యాల రాము, కృష్ణ నాయక్ రూప్లా నాయక్ తిక్క నాయక్ సరియ నాయక్ దేవుడు నాయక్ గోవిందు నాయక్ హనుమంతు నాయక్ నార్య నాయక్ పాండు నాయక్ దేవుడు శంకర్ నాయక్ కృష్ణా నాయక్, భీముడు, గోవిందు, పాండు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరల చట్టం చేయాలి



**మక్తల్, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం మక్తల్ ఏరియా కోశాధికారి గోపాల్ అన్నారు. మక్తల్ మండలం లోని దాసర్ దొడ్డి గ్రామంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు అవసరమైన యూరియాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సరఫరా చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం మక్తల్ ఏరియా కోశాధికారి గోపాల్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన యురియాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సరఫరా చేయాలని కోరారు. పత్తి పంటకు క్వింటాల్ కు కనీసం మద్దతు ధర 10075 రూపాయలు నిర్ణయించాలి. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ల చట్టం చేయాలని నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8వ తేదీ సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు, తాసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు పాల్గొన్నారు.

### కన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణం



**మల్దకల్, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయం శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు. కళ్యాణం ముగిసిన తర్వాత శ్రీ స్వామివారిని తాటికుంట గ్రామ వాస్తవ్యులు ఎం. మధుసూదన్ రెడ్డి దంపతులు శ్రీ స్వామివారిని రథోత్సవ రథోత్సవసేవను జరిపించారు. ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు మధుసూదనాచారి, రవి, దిరేంద్ర దాస్ వేద మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, చంద్రశేఖర రావు,మధుసూదన్ రెడ్డి బాబురావు, వాల్మీకి పూజారులు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు చంద్రగ్రహణం సందర్భంగా దేవాలయాన్ని మూసివేసి తిరిగి సోమవారం ఉదయం నాలుగు గంటలకు దేవాలయం సంప్రోక్షణ అనంతరం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు.

## మెగా హెల్త్ క్యాంపుతో జర్నలిస్టు కుటుంబాలకు మేలు

- టీయూడబ్ల్యూజే ఐజేయూ డివిజన్ అధ్యక్షుడు రేసోజు సాయిబాబు



**అచ్చంపేట, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత మెగా హెల్త్ క్యాంపుతో జర్నలిస్టు కుటుంబాలకు మేలు జరగనుందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రేసోజు సాయిబాబు, కొండపల్లి వెంకటయ్యలు అన్నారు. ఆదివారం అచ్చంపేట ప్రెస్క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జిల్లాలోని జర్నలిస్టు కుటుంబాలకు ఆరోగ్యపరంగా భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఈ నెల 10న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. హెల్త్ క్యాంపుకు జర్నలిస్టులతో పాటు జర్నలిస్టు కుటుంబాలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో కార్డియాలజీ, ఆర్థోపెడిక్ న్యూరాలజీ, గైనకాలజీ ,జనరల్ మెడిసిన్, టుడికో, బిపి, రాండమ్ బ్లడ్ షుగర్ టెస్ట్, వివిధ వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు (మెడిసిన్) ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని జర్నలిస్టు కుటుంబాలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. అలాగే వైద్య శిబిరం నిర్వహించడానికి ముఖ్య కారకులైన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత కోసం, యూనియన్ బలోపేతం కోసం పలు కార్యక్రమాలు చేస్తున్నందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు. ఉత్సాహంగా ఉన్న జిల్లా కమిటీ ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపడుతున్నందుకు వారికి అనుబంధంగా ఉంటున్న ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యవర్గానికి అచ్చంపేట నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అచ్చంపేట నుండి ఉచిత మెగా శిబిరానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. యూనియన్ లకు అతీతంగా వర్కింగ్ జర్నలిస్టులు అందరు కూడా ఈ మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సమావేశంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా కోశాధికారి శ్రీధర్, ఉపాధ్యక్షుడు బాలరాజు డివిజన్ కోశాధికారి లక్ష్మీపతి, సహాయ కార్యదర్శి రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఈసీ మెంబర్లు రవి, జర్పుల రవి, డివిజన్ నాయకులు నారాయణరావు ఆంజనేయులు, సహజానందం, సాదిక్, వెంకటేష్ ,జంగయ్య, రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**ఉర్కొండ, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన దార నాగమణి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షిన సహాయం 5000/- రూపాయలు, ఊర్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగ సంతోష్రెడ్డి 5000/- రూపాయలు మొత్తం 10,000/- రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మ్యాకల శివకుమార్, కంఠం విజయ్, పోలె లక్ష్మయ్య, ప్రేమయ్య, బండి శ్రీకాంత్, పోలే నరేష్, శేఖర్, శంకర్, బంటి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో బాల కవి సమ్మేళనం



**కాళేశ్వరం, సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** తెలంగాణ భాషా దినోత్సవం (కాళోజీ జయంతి) పురస్క రించుకొని కాళేశ్వరం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాల కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కాళేశ్వరం, మహదేవపూర్ ప్రభుత్వ పాఠశాలల బాల బాలికలు కవితా పఠనం చేసారు. కాళేశ్వరం గ్రామ నివాసులు - కవి సోదరులు మాడుగుల భాస్కర శర్మ, నారాయణమూర్తి, శ్రీనివాస శర్మ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామగుండం రామ్మూర్తి, మహదేవ పూర్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మడక మధు పాల్గొన్నారు. కాళేశ్వరం ప్రభుత్వ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దొనికెల రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన కవి సమ్మేళనంలో 20 మంది బాల కవులతో పాటు 20 మంది కాళేశ్వరం మరియు పాఖాల కవులు పాల్గొని తెలుగుభాష, తెలంగాణ నుడికారం, పలుకు బడుల సోయగం గురించి, కాళోజీ ఔన్నత్యాన్ని గురించి కవితలతో అక్షరాంజలి సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీధర్, శ్యామ్, బండారి రాజ్ కుమార్ లతో పాటు తండా హరీష్ , రహీమొద్దీన్, గన్నోజు ప్రసాద్, చిట్ల ప్రేమ్ కుమార్, పుచ్చ కుమారస్వామి, శ్రీనివాస్ మొదలగు కవులు అధిక సంఖ్యలో పాల్గొని నేటి బాల కవులకు దిశానిర్దేశం చేసారు. బాల కవులు విద్య, అక్షయ, జ్యోతిక, తన్మయి, తరుణ, సంయుక్త ఉత్తమ ప్రదర్శనతో సభను రంజింపజేసారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజేందర్ మాట్లాడుతూ కాళేశ్వరం పాఠశాలలోని విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆకాంక్ష తో పాఠశాల లో వివిధరకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మని, అడెమిక్ పరంగా గత సంవత్సరం పాఠశాల నుండి వివిధ పోటీ పరీక్షల్లో రాష్ట్రస్థాయి వరకు పంపగలిగామని ఈ మధ్యకాలంలోనే రెండు అంశాలలో వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి 13 మంది విద్యార్థులను నమోదు చేయించ గలిగామని, ఇదే వరుసలో కాళేశ్వరం గ్రామం కవులకు కాణాచి గా నిలవాలని ఆశిస్తూ ఆ ప్రయత్నంలోనే తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మందస్తుగా కవి సమ్మేళనాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు గాను ఆర్థికంగా సహకారం అందించి, ఇందులో పాల్గొని సభను విజయవంతం చేసిన మాడుగుల భాస్కరశర్మ, వారి సోదరులు, రామగుండం రామ్మూర్తి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య అతిథులు మాడుగుల సోదరులు మాట్లాడుతూ మేం చదువుకున్న పాఠశాలలోనే ఇంత గొప్ప కవి సమ్మేళనం జరగడం మా 20 ఏండ్ల కల నెరవేరినట్టయిందని, ఇకముందు పాఠశాలలో జరుగబోయే సాహిత్య కార్యక్రమాలు అన్నింటికీ మా సహకారం ఉంటుందని తెలియజేశారు.

# కార్మికుడి మృతిపై కేటీఆర్ ఆరా!

- ఫోన్‌లో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్
- అందోళన చెందవద్దు ఆదుకుంటామని హామీ..
- పిల్లల పేర్లపై డబ్బులు జమ చేస్తామని భరోసా..
- గతంలో జీతాల ఇబ్బందులు లేవని తెలిపిన మృతుని తల్లి...





**ములుగు బ్యూరో,సెప్టెంబర్07(జనం సాక్షి):** ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తూ పెండింగ్ వేతనం రాకపోవడంతో కార్మికుడు మైదం మహేశ్ పురుగుల మందు తాగి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. కార్మికుడి మృతిపై బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరా తీశారు. ఈ మేరకు రెడ్కో మాజీ చైర్మన్ వై సతీశ్‌రెడ్డి కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం మాధవరావుపల్లి లోని మృతుని ఇంటికి చేరుకొని పరామర్శించారు. విషయాన్ని కేటీఆర్‌కు ఫోన్‌లో తెలియజేయగా కేటీఆర్ మృతుని తల్లితో మాట్లాడి మైదం మహేశ్ చనిపోవడానికి గల కారణాలను అడిగారు. ఈ మేరకు మృతుని తల్లి కేటీఆర్‌తో ఫోన్ మాట్లాడుతూ గత 6 నెలలుగా వేతనం రాకపోవడంతో మనస్థాపంలో మృతి చెందాడని తెలియజేశారు. తన కొడుకుకు నలుగురు ఆడపిల్లలు కాగా గతంలో ఒక పాపకు గతంలో జ్వరంతో ఆ సమయంలో సైతం జీతం రాలేదని తెలియజేసింది. పైసల కోసం తిప్పలు పడితే ఒక రెండు వేలు మాత్రమే ఇచ్చారని, ఆ సమయంలో అవి సరిపోక బిడ్డ చనిపోయిందని వివరించారు. ఆరు నెలలుగా జీతం పైసలు ఇవ్వకుండా ఇబ్బందులు చేస్తూ స్మశానంలో పనిచేయించారని, ఇంట్లో భార్య పిల్లలు, తిండి లేక అవస్థలు పడ్డారని వాపోయింది. కొన్ని రోజుల క్రితం మరో బిడ్డకు జ్వరం వస్తే బయట రెండు వేల రూపాయలు బాకీ తెచ్చి దావాఖానలో చూపించాడని, జీతం కోసం తిరిగి తిరిగి బాధకు గురైన నా కొడుకు మున్సిపాలిటీ వాళ్ళు స్మశాన వాటిక కోసం ఇచ్చిన గడ్డి మందును తాగి చనిపోయాడని తెలిపింది. దీంతో కేటీఆర్ మనసు చెలించిపోయి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కేసీఆర్ తరుపున ముగ్గురు ఆడబిడ్డలను ఆదుకుంటామని,పార్టీ తరుపున పిల్లల పేర్లపై ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. రెండు రోజులో సతీశ్‌రెడ్డితో సాయం అందిస్తారని అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. గతంలో ఇలాంటి ఇబ్బందులు ఉండవని కేటీఆర్ అడిగిన క్రమంలో మహేశ్ తల్లి గతంలో ఇలా జీతం ఇబ్బందులు లేవని, ఆరు నెలల నుండి తన కొడుకు చేసిన కష్టం పైసల కోసం గోస పడ్డాడని తెలిపింది. అనంతరం మృతుని అన్న కుమార్తె మైదం జ్యోతి, సతీశ్‌రెడ్డి దృష్టికి మైదం మహేశ్‌తో చనిపోయే ముందు ఎవరు లేని సమయంలో వచ్చి వీడియో తీయించుకున్నారని, నీళ్ళు అనుకొని మందు తాగినట్లు చెప్పించారని తెలిపింది. తామంతా ఆ సమయంలో దావాఖానలోనే ఉన్నామని, రెండు, మూడు రోజుల నుండి నీళ్ళు కావాలని అడుగుతుండే వాడని, ఈ క్రమంలో కిరిటి, రఘు అనే ఇద్దరు వచ్చి తన బాబాయ్ అయిన మహేశ్‌తో వారికి అనుకూలంగా మాటలు మాట్లాడించుకొని వీడియోను తీశారని, జీతం రాకపోవడం, వారు పెట్టిన ఇబ్బందుల వల్లనే చనిపోయాడని తెలిపారు. స్పందించిన సతీశ్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కేటీఆర్ ఆదేశాల మేరకు పార్టీ తరుపున సాయం అందిస్తామని, మహేశ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వంతో కొట్లాడుతామని తెలియజేశారు.

# విద్యార్థులకు అందుబాటులో లేని వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

- ఎన్టివిఎస్ జిల్లా అధ్యక్షులు డిఎస్ వీరేష్ నాయక్..



**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 07 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రలోని పోస్ట్ మాట్రిక్ బాలుర వసతి గృహం వార్డెన్ తిరుమల రావుపై చర్యలు తీసుకోవాలని నవ తెలంగాణ విద్యార్థి సంఘం (ఎన్టివిఎస్) జిల్లా అధ్యక్షులు ధర్మంసోత్ వీరేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా నిత్యం దూరప్రాంతాల నుండి వస్తు విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా సమయపాలన పాటించకుండా తాను ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థులు లేకున్నా ఉన్నట్లు తప్పుడు హాజరు వేసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న పోస్ట్ మ్యాటరింగ్ బాయ్స్ హాస్టల్ వార్డెన్ తిరుమల రావు పై విచారణ జరిపి తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని ఎన్టివిఎస్ జిల్లా అధ్యక్షులు డిఎస్ వీరేష్ నాయక్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

# ప్రయాణికులను కాపాడిన బల్దియా డిఆర్ఎఫ్, పోలీస్ విభాగాల అధికారులు





- అండర్ బ్రిడ్జి వద్ద వరద నీటిలో చిక్కున్న రెండు ఆర్టీసీ బస్సులు
- డీ వాటరింగ్ చేపట్టిన బల్దియా డి ఆర్ ఎఫ్ శానిటేషన్ బృందాలు

**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 7(జనంసాక్షి):** ఆదివారం ఉదయం తక్కువ సమయం లో ఎక్కువ వర్షం కురవడం తో ఒకేసారి ఎక్కువ వరద నీరు చేరడం తో మాన్సూన్ రెస్పాన్స్ టీం సకాలం లో స్పందించి జలమయమైన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతం లో వరద నీటిలో చిక్కున్న రెండు ఆర్టీసీ బస్సులో చిక్కుకొని ఉన్న సుమారు 50 మంది ప్రయాణికులను బల్దియా కు చెందిన డి ఆర్ ఎఫ్ మాన్ సూన్ రెస్పాన్స్ బృందాలు, ఆర్ టి సి సిబ్బంది, శానిటేషన్ అధికారుల తో పాటు పోలీసు, రెవిన్యూ విభాగాలు వెంటనే స్పందించి తాళ్ళ సహాయం తో వారిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించడమే కాకుండా నీటి లో ఇరుక్కు పోయిన బస్సులను నీటి లో నుండి క్రేన్ సహాయం తో బయటకు తీయడం జరిగిందని అధికారులు తెలిపారు. అనంతరం ఆ ప్రాంతం లో నిలిచిన నీటిని డీ ఆర్ ఎఫ్, మాన్ సూన్ బృందాలు డీ వాటరింగ్ ద్వారా వరద నీటిని తొలగించిన నేపథ్యం లో శానిటేషన్ సిబ్బంది అక్కడ పేరుకు పోయిన చెత్త బురదను తొలగించి ప్రజలు వాహన దారుల రాక పోకలకు అంతరాయం కలుగకుండా సజావుగా సాగేలా చేసినట్లు బల్దియా సి ఎం హెచ్ ఓ తెలిపారు. ఈ కార్యక్రమం లో బల్దియా డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వర ఆలయ ద్వార బంధనం

**కాళేశ్వరం, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ ఆలయం కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర మక్తేశ్వర స్వామి ఆలయం చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు మూసి వేస్తున్నట్లు ఆలయ ఈవో మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం సంప్రోక్షణ, పూజల అనంతరం ఉదయం 7:30 నుంచి భక్తులకు దర్శన సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

# ఉద్యోగ విరమణ మహోత్సవం



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 7(జనం సాక్షి) :** ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని పలువురు అన్నారు. రేగొండ మండలంలోని అక్కన్నపేట మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలం సేవలందించిన అనుమాండ్ల ప్రసాద్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా, బంధు మిత్రులు ఉపాధ్యాయులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఆదివారం భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని బి.ఆర్.కె ఫంక్షన్ హాల్‌లో బంధు మిత్రుల అభినందన సభ జరిగిన ఈ మహోత్సవానికి వివిధ గ్రామాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్నేహితులు హాజరై, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు దంపతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి,వారి సేవలను కొనియాడారు. పలువురు మాట్లాడుతూ ప్రసాద్ రెడ్డి తన వృత్తి జీవితంలో అనేకమంది విద్యార్థులను సత్పథంలో నడిపించారని,ఆయన విద్యాసేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని సహచర ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. విద్యా రంగం అభివృద్ధి చెందడంలో ఆయన చూపిన కృషి, క్రమశిక్షణ,విద్యార్థులపై చూపిన ప్రేమను గుర్తుచేసుకున్నారు. సభలో పలువురు ఉపాధ్యాయులు, బంధుమిత్రులు తమ అనుభవాలను పంచుకుంటూ ఆయనతో గడిపిన క్షణాలను స్మరించుకున్నారు. పాఠశాలలో ఆయన ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలు విద్యార్థులలో నూరిపోసిన విలువలు భవిష్యత్తులో కూడా గుర్తుండిపోతాయని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గద్ద సమ్మయ్య,జనగాని సమ్మయ్య, నరతం రెడ్డి,గద్ద సంపత్,గద్ద కుమారస్వామి, అంబాల చక్రపాణి,గద్ద మురళి,రచ్చ సంపత్, కొమ్ముల నాగేష్, ఎండి రషీద్,కొమ్ముల రవీందర్, పెట్టాం లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబర్ 5న శిల్పకళా వేదిక హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అవార్డు అందుకున్న లింగాల ప్రవీణ్ కుమార్ సతీమణి సునీతను శాలువాతో ఆదివారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కంచ ప్రభాకర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ అమిరుద్దీన్, ఉప్పరి కొమురయ్య, మేడి సాయి, కన్నం కుమార్, కుండె భద్రయ్య, ఉప్పరి నరసింహ స్వామి, మొర్రి వీరస్వామి, అన్న కొమురయ్య, మహేందర్, అన్నబోయిన అనిల్, లింగాల సారంగం, లింగాల రవీందర్, లింగాల సదయ్య, లింగాల శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు మొగిలికి నేషన్ బిల్డర్ అవార్డు అందించిన రోటరీ క్లబ్




**చెన్నారావుపేట, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు భాష ఉపాధ్యాయుడు లెంకలపల్లి మొగిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నేషన్ బిల్డర్ అవార్డును అందుకున్నారు. హనుమకొండ నయీమ్ నగర్ లోని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన వేడుకలలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన మొగిలికి నేషన్ బిల్డర్ అవార్డును ప్రధానం చేశారు. పదవ తరగతిలో గత పది సంవత్సరాలుగా 100 శాతం ఉత్తీర్ణత, బడిబాటలో విద్యార్థులను చేర్పించుట, విద్యార్థుల రవాణా కొరకు సొంత ఖర్చులతో ఆటో ఏర్పాటు, నోటు పుస్తకాల పంపిణీ, విద్యార్థినులకు సైకిళ్లకు వ్యక్తిగత ఆర్థిక సహాయం, ఆయుర్వేద డాక్టర్లచే వైద్య శిబిరం ఏర్పాటు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మొండ్రాయి పాఠశాలకు 40 డ్యూయల్ డెస్క్ బెంచీలు, టేబుల్లు, ప్రింటర్ అందజేయడం వంటి కార్యక్రమాలన్నింటిని చేసిన మొగిలి సేవలను గుర్తించి నేషన్ బిల్డర్ అవార్డుతో సత్కరించినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు బేతి రవీందర్ రెడ్డి, కార్యదర్శి గంగోజుల నరేష్, కోశాధికారి రాజకుమార్ మిరియాల, రొటేరియన్ అందె వేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ, ఉపాధ్యాయులు రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, గజవెల్లి సుందర్ , వర్ధెల్లి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్‌తో యువకుడి మృతి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన యువకుడు లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి (35) ఆదివారం ఉదయం బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందాడు. అకాల మరణంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. చంద్రశేఖర్ రెడ్డి మరణవార్త తెలిసిన వెంటనే కొత్తపల్లి రెడ్డి సంఘం నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సంఘం అధ్యక్షుడు కొట్టే కృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షుడు కొంగల రామ్ చంద్రారెడ్డి సంఘ సభ్యులు కలసి కుటుంబాన్ని ప్రమర్శించి, కుటుంబానికి ఆర్థిక సాయం 20,000 రూ.అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. గ్రామస్తులు, బంధుమిత్రులు చంద్రశేఖర్ రెడ్డి మృతి పట్ల శోకసంద్రంలో మునిగిపోయారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

**ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్**




**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** ఉపాధ్యాయ , విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సదానందం గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాల పట్టణంలోని ఎస్‌టియు భవన్‌లో రాష్ట్రోపాధ్యాయ సంఘం మంచిర్యాల జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించగా ఆ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోరాటాల ద్వారా ఉపాధ్యాయుల హక్కుల సాధనకు సంఘం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. పీఆర్సీ నివేదిక పూర్తి చేసి వెంటనే పీఆర్సీ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కౌన్సిల్ సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా భట్టారి వెంకటేశ్వర్లు , ప్రధాన కార్యదర్శిగా ఒడిగే కృష్ణ లు ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పిన్నింటి తిరుపతి రావు వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షులు భట్టారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని , పెండింగ్ లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలని కోరారు. అనంతరం .నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి ఒడిగె కృష్ణ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని , 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ,ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులుగా వి.కరుణాకర్ , ఉపాధ్యక్షులుగా ఎ.సత్తయ్య, బాపు, వి.పద్మ, కార్యదర్శులుగా బి.మన్‌మోహన్,కె.మహాలక్ష్మి, పి.సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శి గా సుమన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఇటీవల పదవి విరమణ పొందిన బీసగౌని శంకర్ గౌడ్ , లింగయ్య , సుజాత నర్సయ్య మరియు పదోన్నతి పొందిన దామోదర్ , వెంకటేశ్వర్లు తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పూర్వ అధ్యక్షులు బీసగౌని శంకర్ గౌడ్ , మంచిర్యాల మండల బాధ్యులు గంగుతాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటా..

- త్రిబుల్ ఆర్ భూనిర్వాసితులతో కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** ఇటీవల త్రిబుల్ ఆర్ దక్షిణ భాగం అలైన్మెంట్ ను ప్రభుత్వం సూత్రప్రాయంగా ప్రకటించిన నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ నుండి మొదలవుతున్న త్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో భూములు కోల్పోతున్న రైతులు ఈరోజు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని నారాయణపురం మండల కేంద్రంలో కలిశారు. ఓఆర్ఆర్ నుండి త్రిబుల్ ఆర్ మధ్యలో ఉండాల్సిన దూరము ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా సెట్ చేశారని, చౌటుప్పల్ మునుగోడు నియోజకవర్గానికి వచ్చేసరికి ఆ రెండు రహదారుల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి అలైన్మెంట్ ఫైనల్ చేస్తున్నారని... వేరే చోట ఎంత దూరమైతే ఉన్నదో ఇక్కడ కూడా అంత దూరంలోనే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని రాజ్ గోపాల్ రెడ్డి గారికి విన్నవించారు... చౌటుప్పల్ పట్టణంలో ఉన్న ప్రముఖ పరిశ్రమలకు లాభం చేకూర్చడానికే అలైన్మెంట్ మార్చారని విమర్శించారు... పరిశ్రమల యాజమాన్యాలకు మేలు చేయడానికి వందల మంది రైతుల వ్యవసాయ భూములు కోల్పోతున్నమని ఆవేదన చెందారు. త్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో మునుగోడు నియోజకవర్గం నుండి అత్యధికంగా రైతులు నిర్వాసితులవుతున్నారని , నేను కూడా రైతు కుటుంబం నుండి వచ్చానని రైతులు పడుతున్న కష్టాన్ని కనులారా చూశానని భూమికి రైతుకు మధ్య ఒక భావోద్వేగా అనుబంధం ఉంటుందని అన్నారు. త్రిబుల్ ఆర్ ఉత్తర భాగం అలైన్మెంట్ ను టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఫైనల్ చేశారని.. ఉత్తర



భాగంలో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు... దక్షిణభాగం అలైన్మెంట్ ప్రకటించే సందర్భంలో ఈ అలైన్మెంట్లో భూములు కోల్పోతున్న సంబంధిత శాసనసభ్యులకు సమాచారం అందించి వారి సలహాలు సూచనలు తీసుకుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు... అలైన్మెంట్ ప్రకటన మీలాగే నేను కూడా పేపర్లో చూశానని చెప్పారు. నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంలో ఉన్న కేంద్ర మంత్రి గట్కరి గారితో కూడా మాట్లాడతానని హామీ ఇచ్చారు... మీకు న్యాయం జరిగేంతవరకు శాసన సభ్యునిగా మీతో పాటు కలిసి పోరాడుతానని తెలిపారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో నారాయణపూర్ మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు, గట్టుప్పల్ మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు ఉన్నారు.

## ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**కాప్రా, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలనలో తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయాలు నిత్యావసర వస్తువుల ధరలను గణనీయంగా తగ్గించాయి. అంతేకాక, మెడికల్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీ ఎత్తివేయడం పేద, మధ్యతరగతి ప్రజలకు సంక్షేమ దయమని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ అధ్యక్షతన, ఆదివారం కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబు తగ్గించిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ కౌకుట్ల చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలనలో తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయాలు నిత్యావసర వస్తువుల ధరలను గణనీయంగా తగ్గించాయి. అంతేకాక, మెడికల్ మరియు లైఫ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీ ఎత్తివేయడం పేద మరియు మధ్యతరగతి ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగించింది. మోడీ గారు ఎల్లప్పుడూ పేద మరియు మధ్యతరగతి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పథకాలు అమలు చేస్తున్నారు. 'సబ్కా సాథ్ – సబ్కా వికాస్ – సబ్కా విశ్వాస్' సిద్ధాంతంతో భారత్‌ను ప్రపంచ పటంలో గర్వంగా నిలబెడుతున్నారు" అన్నారు.ముఖ్య వక్త జిల్లా కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ మాట్లాడుతూ జీఎస్టీ స్లాబ్ తగ్గింపుతో నేరుగా పేద ప్రజలకు లాభం చేకూరుతుంది. కాంగ్రెస్ పాలనలో ప్రపంచ పటంలో 15వ స్థానంలో ఉన్న భారత జిడిపి, మోడీ నాయకత్వంలో మూడో స్థానానికి



చేరుకోవడం దేశ పురోగతికి నిదర్శనం. ప్రజల శ్రేయస్సు కోసం అమలు చేస్తున్న పథకాలతో పాటు జీఎస్టీ తగ్గింపు వంటి ఆర్థిక నిర్ణయాలు దేశ అభివృద్ధిని వేగవంతం చేస్తున్నాయి. ఇందుకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారికి, అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు రామారం మహేందర్ గౌడ్, మామిడి జంగారెడ్డి, రవీందర్ రెడ్డి, జూపల్లి నరేష్, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, వల్లాల శ్రీనివాస్ గౌడ్, కర్ర వెంకటేశ్వర్, ఎలసాని నాగరాజు యాదవ్, సురేందర్ రెడ్డి, భువనేశ్వరి, మాధవరావు, కుసుమాల మల్లేష్, జ్యోతి పాండే, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, బీఎస్ఎన్ఎల్ రమేష్, వినయ్ రెడ్డి, నాగమల్లేశ్వరరావు, వెంకట చారి, ధర్మేందర్, కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం జంగంపల్లిలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్ ,వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని,విధిగా మెనూ పాటించాలని మంత్రులు సంబంధిత ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో బుష్ క్లియర్ చేయాలని సూచించారు.విద్యార్థులకు పాఠ్యప్రణాళిక ఎక్కడి వరకు పూర్తయింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని నిర్దేశించుకోనీ విజయం దిశగా సాగాలని సూచించారు.విద్యార్థినులు మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో నైపుణ్యాలు నేర్చుకోవాలని ,క్రీడల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులకు విధిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రమాదకర మహా వృక్షాల తొలగింపు



**న్యాల్‌కల్, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** న్యాల్‌కల్ మండలంలోని జహీరాబాద్ – బీదర్ రోడ్డు, మెటల్ కుంట – అల్లాదుర్గం రోడ్డు పై వాహన చోదకులు, ప్రయాణికులు పెను ప్రమాదాలను బారిన పడకుండా రోడ్డు భవనాలు (ఆర్అండ్బి), అటవీ శాఖ అధికారులు దృష్టి సారించారు. దశాబ్దాల క్రితం నిజాం నవాబ్ పాలనలో వేసిన పలు తుమ్మ వృక్షాలు ప్రస్తుతం మహా వృక్షాలుగా మారి అత్యంత పెను ప్రమాదకరంగా మారడంతో అధికారులు వాటిని తొలగించేందుకు దృష్టి సారించారు. ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలు, ఈదురు గాలులతో పలు వృక్షాలు రోడ్లపై నేల వాడడంతో ప్రయాణికులు, వాహన చోదకుల రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. పలువురికి తృటిలో ప్రమాదం తప్పింది. ఎట్టకేలకు రోడ్డు భవనాలు, అటవి శాఖలకు చెందిన అధికారులు ప్రమాదకరంగా మారిన పలు తుమ్మ వృక్షాలను తొలగించి ప్రమాదాలు జరక్కుండా చర్యలు చేపట్టారు. జహీరాబాద్ డివిజన్ రోడ్లు భవనాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల అధికారి సంధ్యారాణి, అటవీ శాఖకు చెందిన అధికారులు ప్రయాణికులు, వాహన చోదకులు ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు.

## కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నుల భారాన్ని తగ్గించడం హర్షనీయం

- ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**తలకొండపల్లి, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** దేశంలో ఉన్న పేద ప్రజల అభివృద్ధికై పరితపించే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,భాజపా ప్రభుత్వం జీఎస్టి పన్నుల భారాన్ని తగ్గించడం హర్శనీయమని తలకొండపల్లి భాజపా నాయకులు అన్నారు.శనివారం రాత్రి వెల్జాల్ గ్రామంలో బిజెపి శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ.. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొన్ని నిత్యవసర సరుకులు ఆరోగ్య బీమా,హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ,పెట్రోల్ వెహికల్స్,మొబైల్స్,ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీ పన్నుల భారాన్ని తగ్గించడం వలన సామాన్య ప్రజలకు లాభం చేకూరుతుందని అన్నారు.ఇలాంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



భాజపా నాయకులు ఎండి.ఆరిఫ్,కిసాన్ సెల్ జిల్లా అధికార ప్రతినిధి సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.రాష్ట కిసాన్ సెల్ కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మైనారిటి జిల్లా అధ్యక్షుడు సాదక్ అలీ,పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్, యాదగిరి, బొడ్డుపల్లి వెంకటయ్య, మల్లేష్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, అశోక్ చారి,శరత్ చారీ,సతీష్ చారి, శివ, అంజనేయులు గౌడ్,రాజు,బిజెపి కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నిజాంపేట్, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామానికి చెందిన చిలుముల దుర్గయ్య, శ్రీరామ్ కిష్టయ్య ,శ్రీరామ్ భూమయ్య, కమ్మరి చిరంజీవి, కాలువ మౌనిక, బద్దారం సాయిలు, కూలి సంగీత, బేగరి గంగమని, దేవి భాయ్ కు సీఎంఆర్ చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్, సుదర్శన్ , శ్రీకాంత్ స్వామి దాస్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ అప్పగించని మిల్లర్లపై కఠిన చర్యలు

**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** మిల్లర్లు సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) పాత బకాయిలను చెల్లించకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అవసరమనుకుంటే ఆర్.ఆర్ యాక్ట్ (రెవెన్యూ రికవరీ యాక్టు) కింద ఆయా మిల్లుల యజమానుల నుంచి రికవరీ చేయాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఆదివారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీఎంఆర్ బకాయిలపై వనపర్తి జిల్లా అధికారులతో మంత్రి జూపల్లి సమీక్ష నిర్వహించారు. మిల్లర్లు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు అని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు.న్యాయస్థానాల్లో పెండింగ్ లో ఉన్న వ్యాజ్యాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వాటికి సంబంధించి కౌంటర్ దాఖలు చేశారా అని ఆరా తీశారు. ప్రభుత్వానికి సీఎంఆర్ ఇవ్వకుండా జాప్యం చేస్తున్న మిల్లర్లపై



సీరియస్ యాక్షన్ తీసుకోవాలని, సీఎంఆర్ బకాయిల విషయంలో నిర్లక్ష్యం వహించిన గతంలో పని చేసిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ కీమ్యా నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్, డీఎస్సీ వెంకటేశ్వర్లు, డీఎస్ వో కాశీ విశ్వనాథం, జిల్లా మెనేజర్ జగన్మోహన్, అసిస్టెంట్ మెనేజర్ బాలు నాయక్, సీఐ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల శంకుస్థాపన పనుల ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలంలోని కోకాపేట ఔటర్ రింగ్ రోడ్ ట్రంపెట్ను ప్రారంభం పనులకు, గండిపేటలోని జలమండలి గోదావరి జలాల తరలింపు శంకుస్థాపన పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్,వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జలమండలి ఎండి అశోక్ రెడ్డి, రాజేంద్రనగర్ డిసిపి సి.ఎచ్. శ్రీనివాస్, నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్, నార్సింగ్ మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి లతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు. అభివృద్ధి శంకుస్థాపనల అనంతరం నిర్వహించనున్న బహిరంగ సభ విజయవంతం అయ్యేలా వివిధ శాఖ అధికారులు నాయకులు పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

## యూరియా కోసం రైతుల ముప్పుతిప్పలు




**మహమ్మదాబాద్, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** యూరియా కోసం ఎంతోమంది రైతులు ఎదురుచూపులు యూరియా కోతపై రైతులు ఆందోళన చేస్తున్నారు. యూరియా సరఫరా లేకపోవడంతో గంటల తరబడి క్యూలో నిలబడుతున్నారు. ఆదివారం దేశాయిపల్లి రైతు మిత్ర ట్రేడర్స్ ఎరువులు షాపుకు ఒక లారీ యూరియా రావడంతో ఒక్కసారిగా చుట్టుపక్కల ఉన్నవివిధ గ్రామాల రైతులు యూరియా పంపిణీ చేసే యజమానిపై రైతులు విరిచికపడ్డారు యజమాని పోలీసువారికి సమాచారం ఇవ్వగా పోలీస్ సిబ్బంది వచ్చి రైతులను శాంతింపజెచేశారు.పోలీసుల సహకారంతో రైతులకు యూరియా టోకెన్లు అందజేశారు.ప్రభుత్వం గుర్తించి రైతులకు సరిపడే ఎరువులు అందజేయాలని స్థానిక రైతులు డిమాండ్ చేశారు.

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత కీలకం

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి




**తాండూరు, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత కీలకమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తాండూరు నియోజకవర్గంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన పురస్కార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హజరై ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్వహించేది ఉపాధ్యాయులేనని తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు ఉపాధ్యాయులే కీలకమన్నారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించి, విజయవంతంగా నిర్వహించిన వారందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, నియోజకవర్గ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# మౌలిక వసతుల అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదు

- మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలలో 62 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం పాఠశాల మొత్తం పరిశీలించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి విద్యార్థినుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు, డార్మెటరీ హాల్స్, బాత్రూంలు, టాయిలెట్లు, ప్లే గ్రౌండ్ లాంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయా అని ఆరా తీశారు. పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్నాయని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు... ప్రతి తరగతి గది, డార్మెటరీ హాల్ లను పరిశీలించి... విద్యార్థినుల సంఖ్యాకు సరిపడా అదనపు తరగతి గదుల నిర్మాణం, నూతన డార్మెటరీ హాల్స్ తో పాటు 12 మంది విద్యార్థినులకు ఒక్కో టాయిలెట్, బాత్రూమ్స్ చొప్పున



ఉండేలా సరిపడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు.కస్తూరిబా బాలికల పాఠశాల పరిసరాలని కలియ తిరుగుతూ ప్లే గ్రౌండ్ ఎలా ఉండాలి ఎటువైపు డార్మెటరీ హాల్స్, అదనపు తరగతి గదులు ఉండాలనే అంశంపై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ విభాగానికి చెందిన ఇంజనీర్లు వేసిన ఇంజనీర్ ప్లానను పరిశీలించి.. విద్యార్థునుల భవిష్యత్తు కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రెడీ చేయించి పనులు మొదలు పెడతామన్నారు.ఇప్పటికే తన వ్యక్తిగత ఇంజనీరింగ్ బృందంతో ఎటువంటి మౌలిక సదుపాయాలు అవసరం అనే విషయాలను స్వయంగా తెప్పించుకున్న గౌరవ ఎమ్మెల్యే ఆ వైపుగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తున్నామన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల మౌలిక వ సతుల అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తి లేదన్నా ఆయన ఇప్పటికే మర్రిగూడెం కస్తూరిబాలో 1 కోటి 25 లక్షల రూపాయల సొంత నిధులతో 9 అదనపు తరగతి గదులు, 30 కి పైగా బాత్రూంలు, టాయిలెట్స్ నిర్మాణం తో పాటు సరిపడా ఆట స్థలాన్ని కూడా తయారు చేసి ఇస్తున్నామని గుర్తు చేశారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడానికి సాయ శక్తుల కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులతోపాటు కస్తూర్బా సిబ్బంది, సంబంధిత శాఖ ఇంజనీర్‌లు పాల్గొన్నారు.

# విపణి




## హ్యుందాయ్.. హాయ్..హాయ్..

### జీఎస్టీ 2.0 ఎఫెక్ట్‌తో రూ.2 లక్షలు తగ్గిన ఫేమస్ కారు ధర

**జనంసాక్షి:**జీఎస్టీ సమావేశం తరువాత వచ్చిన ప్రతిపాదనలు.. కార్ల రేట్లను తగ్గేలా చేశాయి. సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ అమలులోకి వస్తుంది. ఈ తరుణంలో హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన వాహనాల ధరలు భారీగా తగ్గుతాయని.. కొత్త ధరలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించింది.ప్యాసింజర్ వాహనాలపై జీఎస్టీ తగ్గింపు.. వినియోగదారులకు ప్రయోజనాన్ని కలిగిస్తుంది. దీంతో భారతదేశం అంతటా ఉన్న హ్యుందాయ్ కస్టమర్లు తమకు ఇష్టమైన హ్యుందాయ్ మోడళ్లను మరింత అందుబాటులో ఉన్న ధరలకు కొనుగోలు చేయగలరు. ఈ పండుగ సీజన్‌లో బ్రాండ్ కార్ల సేల్స్ పెరుగుతాయి. ప్యాసింజర్ వాహనాలపై జీఎస్టీ తగ్గించడానికి.. భారత ప్రభుత్వం తీసుకున్న దూరదృష్టితో కూడిన చర్యను మేము హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని.. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ 'అన్సూ కిమ్' అన్నారు. ఈ సంస్కరణ ఆటోమోటివ్ పరిశ్రమకు ప్రోత్సాహాన్ని ఇస్తుంది. భారతదేశం వికసిత్ భారత్ మార్గంలో పా యిస్తున్నప్పుడు.. ఆటోమొబైల్ రంగం ఎంతగానో దోహదపడుతుందని అన్నా రు. జీఎస్టీ 2.0 అమలుతో.. హ్యుందాయ్ టక్సన్ కారు ధర గరిష్టంగా రూ. 2, 40,303 వరకు తగ్గింది. గ్రాండ్ ఐ10 నియోస్ ధర రూ. 73,808 తగ్గింది.

#### అదే దారిలోటాటా,మహీంద్రా, రెనో, టయోటా

జీఎస్‌టీ రేట్ల కోత ప్రయోజనాన్ని వాహన తయారీ సంస్థలు వినియోగదారులకు బదిలీ చేస్తున్నాయి. ఇప్పటికే టాటా మోటార్స్ తన కార్ల ధరలను ఈ నెల 22 నుంచి రూ.1.55 లక్షల వరకు తగ్గిస్తున్నట్లు ప్రకటించగా..తాజాగా మహీంద్రా అండ్ మహీంద్రా, టయోటా కిర్లోస్కర్, రెనో ఇండియా కూడా ఇదే బాటలో నడిచాయి. మహీంద్రా వాహన ధరల తగ్గింపును సెప్టెంబరు 6 నుంచే వర్తింపచేయగా.. టయోటా, రెనో ఇండియాల కొత్త ధరలు సెప్టెంబరు 22 నుంచి అమల్లోకి రానున్నాయి.



## మా దేశానికి రండి..

- శాశ్వతంగా ఉండిపోండి!
- విదేశీయులకు బ్రెజిల్ ఆహ్వానం
- దరఖాస్తు ఫీజురూ.27 వేల లోపే..



**జనంసాక్షి:**బ్రెజిల్ ఇప్పుడు విదేశీయులకు పర్మినెంట్ రెసిడెన్సీ పొందే అవకాశాన్ని కల్పిస్తోంది. దీని కోసం భారతీయులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. దీని కింద ఆదేశంలో శాశ్వతంగా నివసించడానికి, పనిచేయడానికి, చదువుకోవడానికి అవకాశం లభిస్తుంది.బ్రెజిల్ లో స్థిరపడాలనుకునే వారికి ఈ పథకం మంచిదే అయినా అందుకు అవసరమైన కొన్ని అర్హతలు, నియమాలు ఉన్నాయి.బ్రెజిల్ దాని అందం, గొప్ప సంస్కృతికి ప్రసిద్ధి చెందింది, కానీ ఇప్పుడు ఈదేశం విదేశాల్లో నివసించడానికి, పనిచేయడానికి, చదువుకోవడానికి ఇష్టపడేవారికి మంచి ఎంపికగా మారింది. బ్రెజిల్ శాశ్వత నివాస కార్యక్రమాన్ని ప్రారంభించింది, దీని ధర భారతదేశంలో సుమారు రూ .27,000, భారతీయ పౌరులు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. బ్రెజిల్ లో శాశ్వత నివాసం పొందడానికి అనేక మార్గాలు ఉన్నాయి. అత్యంత సాధారణ మార్గం బ్రెజిల్లో వ్యాపారం లేదా స్థిరాస్తిలో పెట్టుబడి పెట్టడం. ఇది కాకుండా, ఎవరైనా బ్రెజిల్లో ఉద్యోగం కలిగి ఉండి, ఉద్యోగంలో కొనసాగితే శాశ్వత నివాసాన్ని కూడా పొందవచ్చు. బ్రెజిల్ లో వివాహం ద్వారా లేదా పిల్లలను కనడం ద్వారా కూడారెసిడెన్సీ పొందే అవకాశం ఉంది. రిటైర్మెంట్ తర్వాత రెగ్యులర్ పెన్షన్ పొందితే కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తంమీద, నెలకు సుమారు 2,000 అమెరికన్ డాలర్ల ఆదాయం ఉన్నవారు తాత్కాలిక నివాసానికి అర్హులు కావచ్చు, తరువాత దీనిని శాశ్వత నివాసంగా మార్చవచ్చు. శాశ్వత నివాసానికి దరఖాస్తుదారుచెల్లుబాటు అయ్యే పాస్పోర్ట్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్, లీగల్ ఎంట్రీ అండ్ స్టే రుజువు, ఉద్యోగం లేదా పెట్టుబడి పత్రాలు వంటి కొన్ని అవసరమైన పత్రాలను సమర్పించాలి. అంతేకాకుండా, రెసిడెన్సీ హోదాను కొనసాగించడానికి వరుసగా రెండు సంవత్సరాలకు మించి బ్రెజిల్ వెలుపల ఉండకూడదు.బ్రెజిల్ లో నివసించడం ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, కొన్ని ప్రదేశాలలో జీవన వ్యయం ఎక్కువగాఉంటుంది.అలాగే, పన్ను రేట్లు ఎక్కువగానేఉంటాయి. జాబ్ మార్కెట్ చాలా పోటీగా ఉంటుంది. అన్నిటికంటే ముఖ్యమైనది అక్కడ ప్రధాన భాష అయిన పోర్చుగీస్ పరిజ్ఞానం.

#### దరఖాస్తు ఫీజురూ.27 వేల లోపే

దరఖాస్తు ప్రక్రియ చాలా సులభం. ముందుగా పెట్టుబడి లేదా ఉపాధిని బట్టి సంబంధిత వీసాకు సంబంధించిన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోవాలి. ఆ తర్వాతఆన్లైన్లో లేదా బ్రెజిల్ రాయబార కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి. దరఖాస్తు ఫీజు 100 నుంచి 300 డాలర్ల వరకు ఉంటుంది. అంటేరూ.27 వేలలోపే. దరఖాస్తు ఆమోదించిన తర్వాత, దరఖాస్తుదారు బ్రెజిల్ ఫెడరల్ పోలీసుల నుండి శాశ్వత నివాస ఐడీ కార్డును అందుకుంటారు. మొత్తం ప్రక్రియకు 4-6 నెలలు పట్టవచ్చు.

## జావా, యెజ్డి బైక్‌ల ధరలు తగ్గింపు..

### కొత్త రేట్లు ప్రకటించిన కంపెనీ

**జనంసాక్షి:**క్లాసిక్ లెజెండ్స్ (సీఎల్) తమజావా, యెజ్డి బైక్లకొత్త ధరలను ప్రకటించింది. వీటిలో అడ్వెంచర్, రోడ్స్టర్, బాబర్ నుండి స్క్రాంబ్లర్ వరకు ఉన్నాయి. ఇప్పుడివి రూ .2 లక్షల లోపు అందుబాటులో ఉన్నాయి. పర్యావరణానికి పనికిరాదని భావించిన టూ స్ట్రోక్ మోటార్ సైకిల్ ను నిషేధించిన విధాన మార్పు కారణంగా భారతదేశంలో జావా, యెజ్డీ అమ్మకాలను కంపెనీ గతంలోనిలిపివేసింది. అయితే జీఎస్టీ 2.0 సంస్కరణలతో, జావా, యెజ్డీ బైక్లుతిరిగి రోడ్లపైకి వస్తాయని కంపెనీ తెలిపింది.350 సీసీ లోపుమోటార్సైకిళ్లపై జీఎస్టీనితగ్గించి18 శాతం పరిధిలోకితీసురావడాన్నిస్వాగతిస్తున్నట్లుజావా యెజ్డీ మోటార్ సైకిల్స్ సహ వ్యవస్థాపకుడు అనుపమ్ తరేజా చెప్పారు. జీఎస్టీతగ్గింపుతోతమ 293 సీసీజావా, 334 సీసీ యెజ్డి పర్ఫార్మెన్స్క్లాసిక్బైక్లధరలు కస్టమర్లకుమరింత అందుబాటులోకివచ్చినట్లుపేర్కొన్నారు.




### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.95 | ₹ 4.97 |

### బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 93,150 (22 క్యారెట్లు) | ₹ 1,01,620 (24 క్యారెట్లు) |
|---|---|

### వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్

₹ 1,30,000

## ప్లాన్ బి ఉండదు

### ఏజీఐతో 99 శాతం నిరుద్యోగులవుతారు..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాలా రంగాల్లో ఉద్యోగాలను భర్తీ చేస్తుందని, తద్వారా నిరుద్యోగుల సంఖ్య ఎక్కువవుతుంది పలువురు నిపుణులు చెబుతూనే ఉన్నారు. ఇప్పుడు తాజాగా లూయిస్‌విల్లే యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ 'రోమన్ యాంపోల్స్కీ' సంచలన వ్యాఖ్యలు చేశారు. రోమన్ యాంపోల్స్కీ ప్రకారం.. కృత్రిమ మేధస్సు 2030 నాటికి 99 శాతం మంది కార్మికులను నిరుద్యోగులుగా చేస్తుందని అన్నారు. ప్రపంచంలోని చాలా కంపెనీలు తమ ఖర్చులను తగ్గించుకోవడానికి.. ఆదాయాన్ని పెంచుకోవడానికి ఏఐ వ్యవస్థలనే ఉపయోగించుకుంటారని హెచ్చరించారు. కోడింగ్ ఉద్యోగులు, ప్రాంప్ట్ ఇంజనీర్లు మాత్రమే కాకుండా.. చాలా రంగాల్లోని ఉద్యోగాలని ఏఐ భర్తీ చేస్తుంది. మనం ఇంతకు ముందు ఎన్నడూ చూడని స్థాయిలో నిరుద్యోగం ఉన్న ప్రపంచాన్ని చూడబోతున్నాము. నేను 10 శాతం నిరుద్యోగం గురించి చెప్పడం లేదు. 99 శాతం ఉద్యోగాలు కోల్పోతారని చెబుతున్నానని ప్రొఫెసర్.. ది డైరీ ఆఫ్ ఎ సిఇఓ పాడ్‌కాస్ట్‌లో పేర్కొన్నారు. 2027 నాటికి 'ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్' (ఏజీఐ) వచ్చే అవకాశం ఉందని అన్నారు.ఏజీఐ వచ్చిన మూడేళ్ళ తరువాత.. ఏఐ సాధనాలు, హ్యూమనాయిడ్ రోబోలు వస్తాయి. కంపెనీలు మనుషులకు ప్రత్యామ్నాయంగా వీటిని నియమించుకునే అవకాశం ఉందని అన్నారు. దీనివల్ల కార్మిక మార్కెట్ కూలిపోతుందని చెప్పారు. "అన్ని ఉద్యోగాలు ఆటోమేటెడ్ అవుతాయి, అప్పుడు 'ప్లాన్ బి' ఉండదు. మీరు తిరిగి శిక్షణ పొందలేరు" అని రోమన్ యాంపోల్స్కీ అన్నారు.



## ఖలిస్తానీలకు కెనడా నుంచే ఆర్థిక దన్ను!

- ప్రభుత్వ నివేదికలోనే బట్టబయలు

ఒట్టావా: కెనడా గడ్డనుంచి భారత్‌పై విషం కక్కుతున్న ఖలిస్తానీ ముఠాలు ఆర్థికంగా స్థానికంగానే వేళ్లూనుకుని ఉన్నట్టు మరోసారి రుజువైంది.బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్, ద ఇంటర్నేషనల్ సిఖ్ యూత్ ఫెడరేషన్ అనే రెండు స్థానిక ఖలిస్తానీ అతివాద సంస్థలకు కెనడా నుంచే ఆర్థిక మద్దతు పుష్కలంగా అందుతున్నట్టు స్వయానా కెనడా ప్రభుత్వమే విడుదల చేసిన నివేదిక తేల్చడం విశేషం. తేలింది.'కెనడాలో మనీ లాండరింగ్, టెర్రరిస్ట్ ఫైనాన్సింగ్ రిస్కులపై మదింపు-2025'పేరిట విడుదలైన ఈ నివేదిక, కెనడాతో పాటు ఇతర దేశాల్లో కూడా ఇలాంటి ఖలిస్తానీ గ్రూపులు ఇష్టారాజ్యంగా నిధుల వసూళ్లకు పాల్పడుతున్నాయంటూ ఆందోళన వెలిబుచ్చింది.పంజాబ్‌లో ప్రత్యేక ఖలి స్తానీ రాజ్య స్థాపనే లక్ష్యంగా 1980ల నుంచీ కెనడా లో రాజకీయ ప్రాపకంతో కూడిన హింసాత్మక అతివాదం (పీఎంవీఈ) నిర్నిరోధంగా పెచ్చరిల్లుతోందని స్వయానా కెనడా నిఘా సంస్థే రెండు నెలల క్రితం ఓ నివేదికలో ప్రభుత్వాన్ని హెచ్చరించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా నివేదిక సంచలనం రేపుతోంది. అంతర్జాతీయంగా హమాస్, హెజ్బొల్లా వంటి ఉగ్ర, అతివాద సంస్థలు ఈ పీఎంవీఈ జాబితాలోకి వస్తాయి. కెనడాలో అతిపెద్ద మనీ లాండరింగ్ జాఢ్యాల్లో డ్రగ్స్ అక్రమ సరఫరా ఒకటి.




## అది జరిగిదంటే మాత్రం టెక్నాలజీ మన చేతికి కూడా చిక్కదు..




**జనంసాక్షి:**'గాడ్ ఫాదర్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)'గా భావించే జెఫ్రీ హింటన్ టెక్నాలజీ పెరుగుదల కంపెనీలను గతంలో కంటే ఎక్కువ లాభదాయకంగా మారుస్తుందని, కానీ అది ఖర్చుతో కూడుకున్నదని పేర్కొన్నారు.నేటి కృత్రిమ మేధ ఆధారిత ఉత్పత్తులకు మూలమైనమెషిన్ లెర్నింగ్‌కు పునాదులు వేసినహింటన్, ఉద్యోగాలు కోల్పోయే కార్మికుల ఖర్చుతో కంపెనీలకులాభాలు వస్తాయని, నిరుద్యోగం ఖచ్చితంగా విపత్కర స్థాయికి పెరుగుతుందని హెచ్చరించారు."వాస్తవానికి ఏమి జరగబోతోందంటే.. ధనవంతులు కార్మికుల స్థానంలో కృత్రిమ మేధను ఉపయోగించబోతున్నారు" అని హింటన్ ఫైనాన్షియల్ టైమ్స్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.ఇది భారీ నిరుద్యోగాన్ని సృష్టిస్తుందని, కంపెనీలకులాభాలు భారీగా పెరుగుతాయనిపేర్కొన్నారు. ఇది కొంతమందిని మరింత ధనవంతులను చేస్తుంది.. చాలా మందిని పేదలుగా చేస్తుంది. అది ఏఐ తప్పు కాదు, పెట్టుబడిదారీ వ్యవస్థదిఅంటూవివరించారు.గత ఏడాది నోబెల్ బహుమతి గెలుచుకున్న హింటన్ చాలాకాలంగా కృత్రిమ మేధ గురించి, దానిని నియంత్రించకుండా వదిలేస్తే అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఎలా నాశనం చేస్తుందో హెచ్చరిస్తూనే ఉన్నారు."ఏమి జరుగుతుందో మనకు తెలియడంలేదు. కనీసంఊహకుకూడాఅందడంలేదు. కానీదానిగురించిచెప్పాల్సినవాళ్లుమాత్రంమిన్నకుండిపోతున్నారు" అని హింటన్ అన్నారు.

## మోదీ చెప్పడం వల్లే జీఎస్టీ సంస్కరణలకు పునాది పడింది

లోపాలు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు అనుమతుల్లో ఎదురయ్యే సమస్యలను గుర్తించే పనిలో తమ బృందం నిమగ్నమయ్యిందని వివరించారు.ఇన్‌కమ్ ట్యాక్స్‌లో మార్పులు తెస్తూ 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపొందిస్తున్న సమయంలోనూ 'మీరు జీఎస్టీపై పనిచేస్తున్నారు కదా' అంటూ మోదీ తనను మరోసారి అడిగారని నిర్మల చెప్పారు. అది వినగానే ఇక సమయం వచ్చిందని తనకు అనిపించిందని, 8ఏళ్లు పూర్తి చేసుకున్న జీఎస్టీని వెంటనే రివ్యూ చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. 2025 ఫిబ్రవరి 1 నుంచి మే 15 వరకు తాము సమీక్ష చేస్తూనే ఉన్నామని ఆమె చెప్పారు. మేలో ప్రధాని దగ్గరకు వెళ్లి తాను ఒక ప్రతిపాదనతో వచ్చానని, కొంత సమయం ఇస్తే వివరిస్తానని కోరగా ప్రధాని సరేనన్నారని నిర్మలమ్మ గుర్తుచేసుకున్నారు. అయితే జీఎస్టీలో ఎలాంటి మార్పులు తేవాలన్నా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు భాగమైన జీఎస్టీ కౌన్సిల్ చేతిలోనే ఉంటుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను ఆరు రాష్ట్రాల మంత్రుల బృందం 'జీఓఎం' పరిశీలించింది. 12, 28 శ్లాబ్‌లను తొలగించి 5, 18 శాతం జీఎస్టీ శ్లాబ్?లు సహా సిన్‌గూడ్స్, లగ్జరీ గూడ్స్‌పై 40 శాతం ప్రత్యేక పన్ను రేట్లను జీఓఎం ఆమోదం తెలిపింది. తరువాత సెప్టెంబర్ 3న జీఎస్టీ కౌన్సిల్ కూడా ఈ ప్రతిపాదనను ఆమోదించింది. నిర్మలా సీతారామన్ జీఎస్టీ 2.0ను 'ప్రజల సంస్కరణ'గా అభివర్ణించారు. ఇది 140 కోట్ల మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తుందన్నారు. సెప్టెంబర్ 22 నుంచి అంటే నవరాత్రి మొదటి రోజు నుంచి కొత్త జీఎస్టీ అమలులోకి వస్తుంది.

## మళ్లీ.. దక్షిణాదికి వెళ్లిపోండి!

- గాజా నగర వాసులకు ఇజ్రాయెల్ ఆర్మీ హెచ్చరికలు
- మరో బహుళ అంతస్తుల భవనంపై దాడి



**జనంసాక్షి:**గాజా నగరాన్ని పూర్తి నియంత్రణలోకి తెచ్చుకునే ప్రయత్నాలను ఇజ్రాయెల్ ఆర్మీ మరింత ముమ్మరం చేసింది.ఇప్పటికే నగరాన్ని యుద్ధ జోన్‌గాను, అందులోని కొన్ని ప్రాంతాలను రెడ్ జోన్లుగాను ప్రకటించింది. రెడ్ జోన్లలోని వారంతా ఖాళీ చేయాలని హెచ్చరికలు జారీ చేస్తోంది. దక్షిణాదిన ఉన్న మువాసికి వెళ్లాలని, అక్కడ ఏర్పాటు చేసిన హ్యూమానిటేరియన్ ఏరియాలో తలదాచుకోవాలని ఆర్మీ ప్రతినిధి అవిచె ఆండ్రీ ఎక్స్‌లో కోరారు.హమాస్‌కు గట్టి పట్టున్న యుద్ధ క్షేత్రంగా మారినందున వెంటనే వెళ్లిపోవాలని సూచించారు. నిర్దేశించిన మార్గంలో వెళితే ఎలాంటి తనిఖీలు ఉండవని చెప్పారు. హ్యూమానిటేరియన్ జోన్‌లో ఫీల్డ్ ఆస్పత్రులు, వాటర్ పైప్‌లైన్లు, ఆహారం, టెంట్లు ఉంటాయన్నారు. ఆర్మీ రెడ్ జోన్లుగా ప్రకటించిన ప్రాంతాల్లో కనీసం 10 లక్షల మంది ఉంటున్నారు. వీరందరినీ ఖాళీ చేయించడం వల్ల మానవీయ సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చుతుందని సహాయక సంస్థలు అంటున్నాయి.దాదాపు రెండేళ్లుగా కొనసాగుతున్న పోరు కారణంగా పాలస్తీనియన్లు పదేపదే ఉన్న చోటును వదిలి వేరే చోటును ఆశ్రయించాల్సి వచ్చింది. సరైన ఆహారం సైతం లభించని స్థితిలో బలహీనంగా, ఎక్కడికి వెళ్లాలో తెలియని స్థితిలోకి వెళ్లిపోయారు. 'వాళ్లు మాకు ఒక పట్టణం నుంచి ఇంకో పట్టణానికి వెళ్లిపోవాలంటూ హెచ్చరికలు చేస్తున్నారు.మా పిల్లలతో కలిసి మేం ఎక్కడికి వెళ్లాలి? ఏం చేయాలి? గాయపడిన వాళ్లు, జబ్బున పడిన వాళ్లు, ముసలి వాళ్లు ఉంటే వాళ్లని ఎక్కడికని తీసుకెళ్లాలి?'అని గాజా సిటీకి చెందిన ఉమ్ హైతమ్ ప్రశ్నించారు. తాజాగా, ఇజ్రాయెల్ ఆర్మీ ప్రకటించిన హ్యూమానిటేరియన్ జోన్ విషయంలో తమతో సంప్రదించలేదని ఐరాస ఆఫీస్ ఫర్ ది కోఆర్డినేషన్ ఆఫ్ హ్యూమానిటేరియన్ అఫైర్స్ ప్రతినిధి ఒల్గా చెరెవ్‌కో అన్నారు.గతంలో మువాసి సహా పలు ప్రాంతాలను మానవతా జోన్లుగా ప్రకటించిన తర్వాత కూడా ఇజ్రాయెల్ ఆర్మీ వాటిపై దాడులకు దిగిందని గాజా ఆరోగ్య విభాగం అంటోంది. ఇలా ఉండగా, శనివారం ఇజ్రాయెల్ ఆర్మీ నగరంలోని మరో రెండు బహుళ అంతస్తుల భవనాలకు హెచ్చరికలు జారీ చేసింది. శుక్రవారం 12 అంతస్తుల భవనాన్ని నేలమట్టం చేయడం తెల్సిందే. హెచ్చరికలు జారీ చేసిన కొద్ది సేపటికే ఒక భవనాన్ని కూల్చినట్లు మంత్రి ప్రకటించారు.ఆకాశ హర్మ్యాలను హమాస్ నిఘాకు వాడుకుంటోందన్నది ఆర్మీ ఆరోపణ. కాగా, హమాస్ తమ చెరలో ఉన్న ఇద్దరు ఇజ్రాయెల్ బందీల వీడియోలను తాజాగా విడుదల చేసింది. వీరిద్దరిని గై గిల్బోవా-దలాల్, అలాన్ ఓహెల్‌గా గుర్తించారు. వేలాదిగా ఆర్మీ సిబ్బందితో గాజాపై నియంత్రణకు ఇజ్రాయెల్ చేస్తున్న ప్రయత్నాలతో మిగతా బందీల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని వారి కుటుంబీకులు ఆవేదన చెందుతున్నారు. యుద్ధాన్ని ముగించి, బందీలను సురక్షితంగా విడిపించాలని వారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు విజ్ఞప్తి చేశారు. శనివారం వారు ట్రంప్ ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌ను కలిశారు.

## ట్రంప్‌పై విరుచుకుపడ్డ సల్మాన్ ఖాన్!

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. బిగ్‌బాస్ 19వ సీజన్ తొలి వీకెండ్ ఎపిసోడ్‌లో హోస్ట్‌గా వ్యవహరిస్తున్న సల్మాన్.. హౌస్‌లో ఉన్న కంటెస్ట్‌ల తీరును ప్రశ్నించారు. కొంతమంది కంటెస్టులు వివాదాలకు ఆజ్యం పోస్తుంటారు.పైకి మాత్రం శాంతిదూతలుగా నటిస్తుంటారని అని మండిపడ్డారు. కానీ అసలు విషయం ఏంటంటే? ఈ ప్రపంచంలో ఎక్కువగా సమస్యలు సృష్టిస్తున్న వారే తమకు నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటుంటారు'అని ఎద్దేవా చేశారు. సల్మాన్ ఖాన్ కంటెస్టెంట్ ఫర్హానా భట్ గురించి మాట్లాడారు.'తనను తాను శాంతి దూతగా చెప్పుకునే ఫర్హానా.. అందుకు అనుగుణంగా లేదు. ఆమె తరచుగా కంటెస్టెంట్‌ల మధ్య తగాదాలను ప్రేరేపించడం,అనవసరమైన సమస్యలను సృష్టిస్తుంది. అంటూ('యే హో క్యా రహా హై? పూరీ దునియా మే జో సబ్సే జ్యాదా ట్రబుల్ ఫైలా రహే హైం, ఉంకో హై శాంతి బహుమతి చాహియే').శాంతి దూతలని చెప్పుకునే తీరేవారు గొడవలు పరిష్కరించి,ప్రజలను కలిపే వ్యక్తి కావాలి. కానీ ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసా?. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా సమస్యలు సృష్టించే వాళ్లే శాంతి బహుమతులు కోరుకుంటున్నారు' అని వ్యాఖ్యానించారు. ట్రంప్ పేరును సల్మాన్ ప్రస్తావించనప్పటికీ.. అమెరికా అధ్యక్షుడిపైనే ఈ వ్యాఖ్యలు చేశారంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. నోబెల్ శాంతి బహుమతిపై గంపెడాశలు పెట్టుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ ఆశలపై భారత్ నీళ్లు చల్లింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్-పాక్‌ల మధ్య ఘర్షణను ఆపేందుకు ట్రంప్ మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నించారు. అందుకు భారత్ ఒప్పుకోలేదు.

## త్వరలో దక్షిణ కొరియాకు ట్రంప్..

### జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్టోబర్‌లో జరిగే ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార వాణిజ్య మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు దక్షిణ కొరియాకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని, అక్కడ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో చర్చలు జరిపే అవకాశాలున్నాయిని, ట్రంప్ పరిపాలనా యంత్రాంగం తెలిపింది. అక్టోబర్ చివరి నుండి నవంబర్ ప్రారంభం వరకూ జియోంగ్జు నగరంలో జరగనున్న ఈ శిఖరాగ్ర సమావేశానికి ట్రంప్ తో పాటు ఆయన అగ్ర సలహాదారులు కూడా హాజరుకానున్నారు. గత నెలలో ఈ ఇద్దరు అధినేతల మధ్య ఫోనులో సంభాషణ జరిగింది. ఈ నేపథ్యంలో ట్రంప్, అతని భార్య మెలానియాలను జిన్‌పింగ్ చైనా సందర్శనకు ఆహ్వానించారు. అయితే ఈ పర్యటన అక్టోబర్‌లో జరగనున్నప్పటికీ తేదీలు ఇంకా ఖరారు కాలేదు. అలాగే ఈ విదేశీ పర్యటనను ముగించే ముందు ఇతర దేశాలు వెళతారా లేదా అనేది కూడా ఇంకా వెల్లడికాలేదు.ట్రంప్ తన విదేశీ పర్యటన సందర్భంగా అమెరికాకు మరిన్ని పెట్టుబడులు తీసుకురావాలని యోచిస్తున్నారు. ట్రంప్ ఇటీవల సౌదీ అరేబియా, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో సహా పలు దేశాలలో ప?ర్యటించినప్పుడు విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు.మరోవైపు జిన్‌పింగ్ ఇటీవల కిమ్, వ్లాదిమిర్ పుతిన్, ప్రధాని నరేంద్ర మోదీలకు ఆతిథ్యం ఇచ్చారు. దీనిని ట్రంప్ తీవ్రంగా విమర్శించారు.



# అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- సామాజిక సేవలో ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలి
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**మేడిపల్లి,సెప్టెంబర్ 7(జనంసాక్షి):** మండల కేంద్రంలో జరిగిన వివిధ కార్యక్రమంలో అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. ఆదివారం మేడిపల్లి మండలంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటించారు..ఈ సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవస్థానంలో హైమస్ లైట్స్ ను ప్రారంభించి,పనుల జాతరలో భాగంగా గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో ఈత చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొని ఈత చెట్లను నాటారు. అనంతరం కట్లకుంట గ్రామంలో శ్రీపతి శ్రీనివాస్ వారి తండ్రి శ్రీపాతి గంగారాజం జ్ఞాపకార్థం గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధాన గేటు,కామన్ విద్యార్థులకు ప్రొజెక్టర్, స్మార్ట్ టీవీ,సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై వాటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు..జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రభుత్వం పేదలకు అనేక కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ అనేక ప్రాంతాల్లో గ్రామ పెద్దలు సహకారలతో గ్రామాల్లో ఉన్నవారు ముందుకు రావడం అభినందనీయం అన్నారు.

**ప్రజా ప్రభుత్వంలో విద్యా అభివృద్ధికి కృషి**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా శాఖను తన వద్దే పెట్టుకొని విద్యా విధానంలో పెను మార్పులు తీసుకవస్తున్నారని అన్నారు.. గురుకులం లో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన విద్య, ఆహారం అందజేస్తున్నట్లు అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యార్థులకు ఒకే రకమైన మెనూ ప్రకారం భోజనం అందజేయడం జరుగుతుందని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్య విధానంలో పెను మార్పులు చేస్తున్నారని, ఐటిఐ లను ఏటీసి లు మార్పు చేస్తున్నారని200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి వాటిని ఎర్పాటు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే మళ్ళీ ఇందిరమ్మ రాజ్యంలో పదకొండు సంవత్సరాలు త్వరాత డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టుల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

విద్యార్థి జీవితం ఎంతో ఉన్నతమైనదని ఈ రోజులు మళ్లీ జీవితంలో రావని తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. మేడిపల్లి మండల అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజాగౌడ్, సర్వాయి పాపన్న జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని మల్లేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

**జగిత్యాల, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లాలోని 4074 మంది ఉపాధ్యాయులలో 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా సమీకృత కార్యాలయంలోని ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి, సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సాంకేతిక నైపుణ్యంతో విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చుతారని, జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థానంలో నిలపాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగుతోందని, 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు, పదోన్నతులు, బదిలీలు కల్పించినట్లు తెలిపారు. పాఠశాలలకు నిధులు మంజూరు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామని, ఏటీసీ సెంటర్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ధర్మపురి ప్రాంతానికి చెందిన గొల్లపల్లి గణేష్‌ను సన్మానించారు. ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ, 1962 నుంచి ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్నామని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 5న ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి పురస్కరిస్తున్నామని తెలిపారు. గురువును గౌరవించడం జ్ఞానాన్ని గౌరవించడమని,



ఉపాధ్యాయ వృత్తి అవినీతి లేని ఉత్తమ వృత్తి అని కొనియాడారు. 'కెరీర్ గైడెన్స్' పుస్తకం విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని, దీనిని విద్యార్థులకు అందించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, సర్వేపల్లి రాధాకృష్ణ అంకితభావం, విలువలు, నైపుణ్యతను ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకోవాలని, జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపిక కావాలని కోరారు. ఆయన తన వేతనంలో 75 శాతం పేదలకు సాయం చేసేవారని, బ్రిటిష్ ఇండియాలో నైట్‌హుడ్ అవార్డు పొందారని, భారతీయ సంస్కృతి, విద్యా విధానాల గొప్పతనాన్ని తన రచనల్లో వివరించారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య పెంచేలా, సులభంగా బోధించేలా, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించేలా కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.లత, జిల్లా విద్యాధికారి కే.రాము, జిల్లా ప్రోగ్రాం అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్ అధికారులు, వివిధ సంఘాల ఉపాధ్యాయ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్
# కార్మికులకు పనిభద్రత కల్పించాలి

**6న జిల్లా కలెక్టరేట్ల వద్ద ఆందోళనలకు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సదస్సు పిలుపు**



**గోదావరిఖని, జనంసాక్షి:** హైదరాబాద్ మహానగరం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఐఎఫ్‌టియు రాష్ట్ర సదస్సు విజయవంతమైందని..ఈ సదస్సులో ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ ప్రారంభోపన్యాసం చేయగా..ముఖ్యవక్తగా ఐఎఫ్‌టీయూ జాతీయ నాయకుడు, కర్ణాటక లో ప్రముఖ న్యాయవాది బాలన్ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు, ఔట్సోర్సింగ్ కార్మికులకు పనిభద్రత అపాయింట్మెంట్ నుండి రిటైర్డ్ అయ్యే వరకు కూడా పనిభద్రత లేదని, పర్మనెంట్ కార్మికులు పొందేచట్టబద్ధ హక్కులు సౌకర్యాలు లేవని, వాటికోసం దేశవ్యాప్తంగా దశాబ్దాల తరబడి సమరశీలమైన పోరాటాలు కొనసాగుతున్నాయని,కార్మిక ఉద్యమాల ఎడల పాలక ప్రభుత్వాలు స్పందించడం లేదని, నాలుగు లేబర్ చట్టాలను తీసుకొచ్చి కార్మికులను పెట్టబబడిదారులకు కట్టుబానిసలుగా చేస్తున్నారన్నారు.ఇలాంటి పరిస్థితులలో కార్మికవర్గ పోరాటాల తో మాత్రమే మన హక్కులు సౌకర్యాలు వేతనాలు సాధించ బడుతాయనీ అందుకోసం కార్మిక వర్గం బలమైన పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

ఈ సదస్సుకు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ అధ్యక్షత వహించగా ఐఎఫ్‌టీయు జాతీయ ప్రధాన కార్యదర్శి, టీ.శ్రీనివాస్,జాతీయ నాయకులు ప్రతాప్ (ఒడిస్సా), భారతి జాతీయ నాయకురాలు ఆంధ్రప్రదేశ్, ఐఎఫ్‌టీయు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ వివిధ రంగాల్లో ఐఎఫ్టియు అనుబంధ సంఘాలుగా పనిచేస్తున్న నాయకులు ఏ.వెంకన్న (సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి),బ్రహ్మం వర్కింగ్ ప్రెసిడెంట్, వై.గీత, జి.నాగయ్య అధ్యక్ష కార్యదర్శులు (కేజీబీవీ), దాసు, శివబాబు అధ్యక్ష కార్యదర్శులు (గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్), పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ప్రసంగించారు.రాష్ట్రం నలుమూలల నుండి వివిధ రంగాల అనుబంధ సంఘాల కార్మికులు 600మందికిపైగా పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా జిల్లా స్థాయి చేతివ్రాత పోటీలు






**కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా పాలనాధికారి**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 07 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో స్థానిక నగరం లోని పారమిత విద్యాసంస్థల సహకారంతో కరీంనగర్ జిల్లా స్థాయి చేతివ్రాత పోటీలను ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు, ప్రభుత్వ అధికారులకు, ఉపాధ్యాయులకు స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన ఈ పోటీలలో దాదాపు 500 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు. చేతివ్రాతకు దాని పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి, కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, పమేలా సత్పతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు (6 నుండి 10 తరగతులు), ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం చేతివ్రాత పోటీలను నిర్వహించడం జరిగిందని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు మూడు విభాగాలలో గెలుపొందిన వారికి విభాగాల వారిగా నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాస్థాయి అవార్డుల ప్రదానోత్సవం ఈ నెల 15 సోమవారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జరగనుంది. ఈ పోటీలలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డి.ఇ.ఓ. చైతన్యా జైనీ, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు, కార్యక్రమ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, ఎగ్జాం కోఆర్డినేటర్ అభినవ్ దిడ్డి, చేతివ్రాత నిపుణులు దిడ్డి.సతీష్, వివిధ పాటశాలల ప్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేబిస్ వ్యాధి.. ప్రాణాంతకం



**ముస్తాబాద్ సెప్టెంబర్ 7(జనం సాక్షి):** ఈ 6 లక్షణాలు కనిపిస్తే.. నిర్లక్ష్యం చేయవద్దు రేబిస్ ఒక ప్రమాదకరమైన వైరస్ వ్యాధి. ఇది నరాల వ్యవస్థపై దాడి చేస్తుంది. ఒకసారి లక్షణాలు కనిపిస్తే దాదాపు ప్రాణాంతకం. కుక్కలు, గబ్బిలాలు లేదా ఇతర జంతువులు కరవడం లేదా గోకడం ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుంది.కొన్ని వారాల నుంచి నెలల వరకు ఈ వైరస్ శరీరంలో నిద్రాణంగా ఉంటుంది. అందుకే రేబిస్ లక్షణాలను ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యం. రేబిస్ వ్యాధిని సూచించే 6 ప్రారంభ లక్షణాలు ఇక్కడ ఉన్నాయి.కాటు వేసిన చోట దురద, నొప్పి: రేబిస్ మొదటి లక్షణాలలోఇది ఒకటి. కాటు లేదా గీతలు పడిన ప్రదేశంలో తిమ్మిరి, సూదులతో గుచ్చినట్లు అనిపించడం, నొప్పిగా ఉండటం లాంటివి ఉంటాయి. ఈ లక్షణాన్ని చాలామంది నిర్లక్ష్యం చేస్తారు. జ్వరం, ఫ్లూ లాంటి లక్షణాలు: ప్రారంభంలో రేబిస్ జ్వరం,అలసట, తలనొప్పి, ఒళ్లు నొప్పులు లాంటి ఫ్లూ లక్షణాలను పోలి ఉంటుంది. అందుకే చాలామంది వీటిని మామూలు ఫ్లూ అని భావిస్తారు. జంతువు కాటు తర్వాత ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.అధికంగా లాలాజలం, మింగడంలో ఇబ్బందులు: వైరస్.నరాల వ్యవస్థలో వ్యాపించడం వల్ల మింగడం కష్టంగా మారుతుంది. దీనివల్ల నోటిలో అధికంగా లాలాజలం ఊరుతుంది. నీళ్లు తాగడానికి ప్రయత్నించినప్పుడు గొంతులోని కండరాలు పక్షవాతానికి గురై, ఊపిరాడనట్లు అవుతుంది.

**హైడ్రోఫోబియా (నీటి భయం):**

నీటిని చూసినా, దాని గురించి ఆలోచించినా భయపడటం రేబిస్ ప్రధాన లక్షణం. ఇది గొంతు కండరాలలో వచ్చే నొప్పి, పక్షవాతం వల్ల జరుగుతుంది.గందరగోళం, ఆందోళన: వైరస్ మెదడులోకి చేరినప్పుడు,గందరగోళం, చిరాకు, ఆందోళన లాంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని సందర్భాలలో హింసాత్మకంగా ప్రవర్తిస్తారు. ఈ మానసిక మార్పులను చాలామంది మానసిక సమస్యలు అని అనుకుంటారు.కండరాల నొప్పులు, పక్షవాతం: చివరి దశలో కండరాలనొప్పులు, ముఖ్యంగా మెడ, వెనుక భాగంలో నొప్పులు ఉంటాయి. వ్యాధి ముదిరినప్పుడు కాటు వేసిన చోటు నుండిపక్షవాతంప్రారంభమవుతుంది. చికిత్స లేకపోతే అది ప్రాణాంతకం.వెంటనే చికిత్స అవసరంరేబిస్ ఒక ప్రాణాంతక వ్యాధి. అయితే లక్షణాలు కనిపించడానికి ముందు చికిత్స తీసుకుంటే దానిని వంద శాతం నివారించ వచ్చు. ఒక జంతువు కాటు లేదా గీతలు పడినప్పుడు వెంటనే గాయాన్ని శుభ్రం చేసి, వైద్య నిపుణుడిని సంప్రదించాలి. సరైన సమయంలో వ్యాక్సిన్ తీసుకుంటే పూర్తి రక్షణ లభిస్తుంది.

# మిలాద్ ఉన్ నబీ వేడుకలు విజయవంతం చేద్దాం

- అందరి కృషి వల్ల గణపతి నవరాత్రుల నిమజ్జనం బ్రహ్మాండంగా జరిగాయి
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 07 (జనంసాక్షి):** గణపతి నవరాత్రి ఉత్సవాల నిమజ్జన కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరిగాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖడే,లక్ష్మి కిరణ్, సంభంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చూసుకున్నారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండే విధంగా పరిపాలన ఉంటుందని నరేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం జరిగే మిలాద్ ఉన్ నబీ వేడుకలు విజయవంతం చేయాలని అధికారులను నరేందర్ రెడ్డి కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్న సింగ్, దండి రవీందర్, బొబ్బిలి విక్టర్, అస్థాపురం రమేష్, కుర్ర పోచయ్య, మాసుం ఖాన్, మహమ్మద్ భారీ, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం సిరిపూర్ సహకార సంఘం ఎదుట యూరియా సంచుల కోసం క్యూ లైన్లో నిలిచిన రైతులు, వారి చెప్పులు, చీపుర్లు, ఖాళీ సీసాలు, యూరియా సంచులతో గుర్తించిన స్థానాలు.

## సిరిసిల్లలో పెన్షన్ల పెంపు డిమాండ్... నేడు
# కలెక్టరేట్ ఎదుట మహాధర్నా



**సిరిసిల్ల రూరల్, (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా పెన్షన్లు పెంచక పోవడంపై నిరసనగా సోమవారం (సెప్టెంబర్ 8) జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీ ఎస్ జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి మాదిగ ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారు లోని కేసీఆర్ నగర్‌లో పెన్షన్‌దారులతో సమావేశమై, ధర్నాకు హాజరు కావాలని ఆహ్వానించారు.పుట్ట రవి మాట్లాడుతూ, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి దివ్యాంగులకు రూ.8,000, వృద్ధులు, వితంతువులు, నేత, గీత, బీడీ కార్మికులు, చేయూత పెన్షన్‌దారులకు రూ.4,000 వరకు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, ఈ హామీలను నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. దీనికి నిరసనగా పెన్షన్‌దారులతో కలిసి కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు, వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు సావనపల్లి బాలయ్య, ఎమ్మార్పీఎస్ నేతలు, పెన్షన్‌దారులు, మహిళలు, బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# నీటి కోసం రోడ్డుపై ఖాళీ బిందెలతో ధర్నా

**అధికారులు పట్టించుకోవడం లేదు: మొగులయ్య**

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 07 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామ బోయవాడ కాలనీలో సుమారు గత నెల రోజుల నుంచి నీళ్లు రావడం లేదని కాలనీ వాసులు ఆదివారం ఉదయం ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. మిషన్ భగీరథ నీళ్ల కలెక్షన్ ఇచ్చిన నుంచి కొన్ని గృహాలకు నేటి వరకు మొత్తానికే నీళ్లు రాలేదని తెలిపారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సింగిల్ ఫేస్ మోటారు ద్వారా నీటి సరఫరా చేసేవారని, సుమారు గత 30 రోజులుగా ఆ నీళ్లు కూడా రావడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీ పనులు మానుకొని మరి వేరే గల్లీల నుంచి నీళ్లు తెచ్చుకోవడం జరుగుతుందని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి మంచి నీటి సరఫరా చేయాలని కోరారు. లేనియెడల ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు.

**అధికారులు పట్టించుకోవడం లేదు: మొగులయ్య**



బోయవాడలో గత 35 రోజులుగా నీళ్లు రావడం లేదు. గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఎంపీడీవో, సబ్ కలెక్టర్, కలెక్టర్ కి ఫోన్ చేసి సమస్య తెలిపిన పట్టించుకోవడం లేదు. మిషన్ భగీరథ నీళ్లు ఇప్పటి వరకు చుక్క కూడా రాలేవు.

**పనికి వెళ్లాలా... నీళ్లు మోయాలా..: హన్మండ్లు**



నెలరోజుల నుంచి నీళ్లు రాకపోవడంతో ఆడవాళ్లు కూలీ పనులు మానుకొని నీళ్లు మోస్తున్నారు. కూలీ పనికి పోవాలా..? నీళ్లు మోయాలా...?. అధికారులు పట్టించుకోవడం లేదు. నీళ్లు రాకుంటే ప్రజావాణికి వెళ్తాం.

**నూతన పైప్ లైన్ వేయిస్తాం: పంచాయతీ కార్యదర్శి ప్రదీప్**



నీటి సమస్య వాస్తవమే. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాం. ప్రస్తుతానికి ఆదివారం నుంచి వేరే సింగల్ ఫేస్ మోటారు ద్వారా నీటిని అందిస్తున్నాం. గ్రామ పంచాయతీ సింగిల్ ఫేస్ మోటార్ నుంచి కాలనీ వరకు గల సుమారు 400 మీటర్ల పైపులైన్ లో సమస్య ఉంది. తోందరగా నూతన పైపులైన్ వేయిస్తా.





# గంటల తరబడి నిల్చున్నా దొరకని యూరియా


**నిరాశతో వెనుదిరిగిన రైతన్నలు**

**వీణవంక సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** వీణవంక యూరియా వచ్చిందన్న సమాచారంతో పలు గ్రామాల రైతులు వీణవంక మండల కేంద్రానికి చేరుకున్నారు.శ్రీలక్ష్మి ఫర్టిలైజర్ షాప్‌ల ఎదుట వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలోవచ్చి ఉదయం నుంచే యూరియా కొరకు బారులు తీర నిల్చున్నా దొరకని యూరియా ఏమి చేయలేక వెనుదిరిగిన రైతన్నలు మరోవైపు పంటలకు అవసరమయ్యే యూరియా కోసం రైతులకుతిప్పలు తప్పడం లేదు.రైతులు తెల్లవారుజాము నుంచే కొనుగోలు కేంద్రాల వద్ద క్యూలో నిల్చున్నా సరిపడా బస్తాలు దొరకడం లేదు. కొందరు అన్నదాతలు యూరియా దొరకక పోవడంతో నిరాశతో వెనుతిరిగి వారి గ్రామాలకు వెళున్నారు. రైతులు మాట్లాడుతూ.. ఫర్టిలైజర్ షాప్ యజమానులు యూరియా బస్తాలు అందరికి కాకుండా కొంతమంది రైతులకే తనకు నచ్చిన వారికి పదుల సంఖ్యలో యూరియా బస్తాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. యూరియా సరఫరా సరిగా లేకపోవడంతో పంటలపై ప్రభావం పడుతున్నదని, ప్రభుత్వాలు తక్షణం యూరియా బస్తాలు అందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రైతులు హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణం రైతులకు అవసరమైన యూరియాను అందు బాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## భూ క్రయ, విక్రయాల ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన జారీ చేయడం ఏమనగా.. నేను **అమర్ ఖాన్ తండ్రి మోహిన్ అహ్మద్ ఖాన్,** ఆధార్ నెంబర్ 4003 2976 8756, గ్రామం గుంజేట్టి, మండలం న్యాల్‌కల్, జిల్లా సంగారెడ్డి, తెలంగాణ. నా పేరున గల సర్వే నెం 107 ఓ లో 1 ఎకరా, 107 ఓ 2 లో 1 ఎకరా, 107 ఓ 3లో 10 గుంటల పట్టా భూమిని.. **శ్రీమతి షబానా బేగం భర్త గులాం అసద్ అహ్మద్,** పట్టణం / పంచాయతీ జల్పల్లి, ఇంటి నెంబర్ 2-246/1, ఆధార్ నెంబర్ 7273 2893 4573, జిల్లా కే.వి రంగారెడ్డి, తెలంగాణ వారికి విక్రయించడం జరిగింది. క్రయ విక్రయాల నేపథ్యంలో ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ చరవాణి నెంబర్ 7799877571కు నేరుగా సమాచారం లేదా ఫిర్యాదు చేసుకోవడంలో ఇలాంటి అభ్యంతరం లేదని ప్రకటనను జారీ చేయడం జరిగింది.

# పాలమూరు ప్రథమపోరు




## నేనే కాబోయే మేయర్ అంటూ ఎవరికి వారే ప్రచారం

- కార్యకర్తలను ప్రసన్నం చేసుకునే పనిలో లీడర్లు
- నాయకుల పోకడలు నచ్చక దూరమవుతున్న క్యాడర్
- దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే తప్పదు భారీ మూల్యం

**మహబూబ్‌నగర్ బ్యూరో, (జనంసాక్షి) :** పాలమూరు కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు చాప కింద నీరులా విస్తరిస్తోంది. పార్టీలోని పలువురు నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా మారింది. ప్రభుత్వ కార్యక్రమాలూ, పార్టీ కార్యకలాపాల్లోనూ ఎడమొహం పెడమొహంగానే ఉంటున్నారు. అంతర్గతంగా కార్యకర్తలతో గ్రూపు తగాదాలను పెంచిపోషిస్తున్న కొంతమంది పదవుల కోసం పావులు కదుపుతున్నారు. తానంటే తానేనని కాబోయే మేయర్ అంటూ ప్రచారానికి తెరలేపుతున్నారు. ఈ వ్యవహారాలను చూస్తున్న పార్టీ శ్రేణులు తీవ్ర అసహనం వ్యక్తం చేయడం పాలమూరు కాంగ్రెస్‌లో నిత్యకృత్యమైంది.
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకే పీఠం దక్కుతుందని కొందరు ఇప్పటినుంచే సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటున్నారు. అందుకు కిందిస్థాయి క్యాడర్‌ను తమవైపునకు తిప్పుకునేందుకు ప్రతినిత్యం మందు, విందులను ఏర్పాటు చేస్తున్నారు. పదవులు తమనే వరించనున్నాయంటూ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. ఇక్కడితో ఆగని ఈ ఆధిపత్య పోరు.. పార్టీకే పరిమితం కాలేదు. కాంగ్రెస్ నేతలు కొందరు వివిధ ప్రభుత్వ విభాగాలపైనా తమ వ్యక్తిగత వ్యవహారాలను రుద్దుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఒంటెద్దు పోకడలు చూడలేక కొందరు నాయకులు పార్టీకి దూరం దూరంగానే ఉంటున్నారనే చర్చ సాగుతున్నది.

### మేయర్ పీఠంపైనే గురి

రానున్న ఎన్నికల్లో మహబూబ్‌నగర్ కార్పోరేషన్‌లో ఎలాగైనా పాగా వేయాలనే ఎత్తుగడలు ఊపందుకున్నాయి. పార్టీ ఆదేశాలను పక్కనబెట్టి మరీ ఓ నాయకుడు తమ ప్రయత్నాలకు మరింత పదును పెడుతున్నాడు. పార్టీలోని కొందరి నాయకులు సహా అన్ని పార్టీల నాయకులతో టచ్‌లో ఉంటూ మేయర్ పదవిపై కన్నేశాడు. ఆ పీఠాన్ని దక్కించుకునేందుకు వ్యూహాలు పన్నుతున్నాడు. ఈ విధంగా పార్టీని ముందుకు నడిపించాల్సిన వారు పదవుల కోసం పాకులాడటం కార్యకర్తల్లో అసహనాన్ని రేకెత్తిస్తోంది. 60 వార్డుల వ్యవహారం అటుంచితే.. ప్రత్యేకంగా కొన్ని వార్డులకు మాత్రమే నిధులు కేటాయించేలా అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. సదరు నేత ఇప్పటికే తనకు కావాల్సిన వారందరినీ ఓ వార్డులో పెద్దమొత్తంలో ఓటర్లుగా చేర్చాడని సమాచారం.

### పక్క నియోజకవర్గ నేతతో టచ్‌లో..

పాలమూరు నియోజకవర్గంలో వ్యక్తిగత ఛరిష్మా పెంచుకునేలా కొందరి వ్యవహరించడం పట్ల పార్టీలో అభ్యంతరాలు వినిపిస్తున్నాయి. తానే కాబోయే మేయర్ అంటూ చెప్పుకుంటున్న తీరు సైతం ఇతర నాయకులకు నచ్చడం లేదు. దీంతో పాలమూరు కాంగ్రెస్ పార్టీలో అంటీముట్టనట్టుగా ఉంటూ పక్క నియోజకవర్గ నేతతో తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. ఇదే అదనుగా సదరు నేత కూడా పాలమూరు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలతో టచ్‌లో ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నాడు. ఈ వ్యవహారం ఇక్కడితో ఫుల్‌స్టాప్ పడకపోతే పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని పలువురు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా.. ఆధిపత్య పోరు అంతర్గత కలహాలకు కారణమవుతోందని కార్యకర్తల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** మిడ్ మానేర్ ప్రాజెక్ట్ లో సర్వం కోల్పోయిన నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులు 1550 మందికి ప్రత్యేక ప్యాకేజి కింద ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఆదివారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీదర్ బాబు,పొన్నం ప్రభాకర్ ఇతర మంత్రులు ఈ ప్రాంత అభివృద్ధికి మద్దతుగా నిలుస్తున్నారన్నారు. రూ.240 కోట్లతో ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇల్లు మంజూరు చేశామన్నారు. ప్రత్యేక ప్యాకెజి కింద ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇళ్ళు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నామని, అందరికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. 18 సంవత్సరాల వయసు దాటిన వారి సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. మిడ్ మానేరు ప్రాజెక్ట్ నిర్మాణములో నిర్వాసితులైన 9 గ్రామాలలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా 1,550 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశామని, ఒక్కో ఇంటికి రూ ఐదు లక్షల చొప్పున లబ్ది చేకూరనున్నదన్నారు.
గత మే మాసములో దాదాపు 389, ప్రత్యేక కోటా కింద 950, ప్రస్తుతం 1550 తో కలిపి 2889 ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని విప్ తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇది నిరంతర ప్రక్రియనే స్పష్టం చేశారు. అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దని, అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు నాలుగు విడతల్లో రూ 5 లక్షల సాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందన్నారు. నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సింగిల్ విండో రేగులపాటి కృష్ణ దేవరాయలు,హౌసింగ్ శాఖ పీడీ శంకర్,మండల ప్రత్యేక అధికారి,జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, వేములవాడ తహసీల్దార్ విజయ్ ప్రకాష్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్ర,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు బిఎంఎస్ డిమాండ్

- వరంగల్ నగరంలో కోల్ గ్రీన్ సిటీ ఏర్పాటు చేయాలి
- బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య




**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి కోల్ మైన్స్ కార్మిక కార్మిక సంఘ్ (బిఎంఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం స్థానిక కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు ప్రత్యేకమైన అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి కార్మికుల మెరుగైన వైద్యం కొరకు నిరంతరం అవిశ్రాంతమైన పోరాటం చేస్తూ కార్మికుల వైద్యం సంక్షేమం, పరిశ్రమ ప్రగతికి ముందుంటున్న సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) యూనియన్ మాత్రమేనని తెలిపారు.గత 5 సంవత్సరాలుగా బొగ్గు గని, సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండాలని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం కోసం బీఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తున్న విషయం కార్మికులకు తెలుసునని యూనియన్ నిరంతర కృషి ఫలితంగా కోల్ ఇండియా రాంచీలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం స్వయంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి భూమిపూజ నిర్వహించి నిర్మాణం చేపట్టారు.
సింగరేణి కార్మికుల ఆరోగ్యం, మెరుగైన వైద్యం అందించుటకు సింగరేణి సంస్థలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బిఎంఎస్ చేసిన పోరాట ఫలితమే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నారన్నారు.సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ బొగ్గు విస్తరణ 6 జిల్లాలలో విస్తరించి ఉన్నది మరియు కోల్ బెల్ట్ ప్రాంతం నుండి మెరుగైన వైద్యం కొరకు కార్మికులను హైదరాబాద్‌కు తరలించడానికి 6 నుండి 7గంటలు పడుతుందని సమయాభావం వలన అనేక మంది కార్మికులు మార్గమధ్యంలోనే ప్రాణాలు వదిలినారు, గని ప్రమాదాలు, గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, పెరాలసిస్ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని మెరుగైన వైద్యం అందుబాటులో ఉండుటకు అనువైన నగరం వరంగల్ హనుమకొండ, భౌగోళికంగా భూపాలపల్లి, రామగుండం, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి, కొత్తగూడెం వంటి ప్రధాన మైనింగ్ ప్రాంతాలకు అనుకూలంగా ఉంటుందని కార్మికుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేసినారు
వరంగల్ హనుమకొండ నగరాలు వైద్యం,విద్య రంగాలకు కేంద్రంగా నిలిచి, ఆరోగ్య రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న హెల్త్ హబ్ సిటీగా గుర్తింపు పొందిందని, నైపుణ్యం కలిగిన వైద్యులు, నర్సులు, సిబ్బంది అందుబాటులో ఉండటం వల్ల వరంగల్ హనుమకొండ నగరంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అత్యంత సమర్థవంతంగా నడుపుటకు సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు. హైదరాబాద్‌లో ఇప్పటికి అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉండగా, వరంగల్‌లో కొత్త సౌకర్యం ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణలో ఆరోగ్యం మౌలిక వసతుల సమన్యాయ అభివృద్ధికి తోడ్పడుతుందని సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం అందించుటకు మరియు విలువైన ప్రాణాలను కాపాడుటకు కార్మికుల ప్రాణ రక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదిత స్థలాన్ని పునఃపరిశీలించి, వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని మెజారిటీ కలిగిన కార్మికుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని విజ్ఞప్తి చేయుచున్నాము సింగరేణి యాజమాన్యం అభ్యర్ధనను అత్యంత గౌరవంగా పరిగణించి, సింగరేణి కార్మికుల ఆరోగ్యం,సంక్షేమం ప్రయోజనాల కోసం తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేయుచున్నాము. సింగరేణి ఆర్‌జీ-1 బీఎంఎస్ ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్ర కార్యదర్శి మాదాసి రవీందర్, సెంట్రల్ ట్రెజరర్ ఆకుల హరిణ్, ఆర్‌జీ-2 ఏరియా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి కుమారస్వామి, జాయింట్ సెక్రెటరీ మేడ రామమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎల్లావుల కోటయ్య, పిట్ కార్యదర్శి తాట్ల లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి నీలం శ్రీనివాస్, సహాయ కార్యదర్శి దొంతుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టి డ్రగ్స్ మాఫియాను అరికట్టాలి

### సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం

**కాప్రా సెప్టెంబర్ 7 ( జనం సాక్షి ) :** డ్రగ్స్ మాఫియాను అరికట్టాలని, డ్రగ్స్ తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న భారీ నెట్వర్క్ మూలాలు చర్లపల్లిలోని ఓ పరిశ్రమలో మెఫిడ్రిన్ మత్తు పదార్థం తయారు చేస్తున్న ఇద్దరిని మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేసి, పరిశ్రమలో 5.96 కిలోల మెఫిడ్రిన్, 35,500 లీటర్ల రసాయనాలు, 950 కిలోల ముడిసరుకు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆదివారం చర్లపల్లి పారిశ్రామిక వాడలోని ఆ పరిశ్రమ ముందు సిపిఎం మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి. సత్యం మాట్లాడుతూ.. మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేసిన ఒక యువతి ద్వారా చర్లపల్లి పారిశ్రామిక వాడలో డ్రగ్స్ ఉత్పత్తి జరుగుతుందని తెలియడం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యే విషయం అన్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పరిశ్రమల అధికారుల తనిఖీలు లేకపోవడం వల్ల పారిశ్రామలలో ఇలాంటి ప్రమాదకర డ్రగ్స్ ఉత్పత్తి జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర నిఘా వర్గాల వైఫల్యం బహిర్గతమైందని సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం విమర్శించారు. మన రాష్ట్ర నిఘా వర్గాల లోపాన్ని ప్రభుత్వం సీరియస్గా తీసుకోవాలని అన్నారు. రేవ్ పార్టీలు, డ్రగ్స్ పంపిణీ పై ఉక్కు పాదం మోపే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మన రాష్ట్రంలోలో జరిగే డ్రగ్స్ ఉత్పత్తిని అరికట్టడానికి అంతకంటే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి గతంలో ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో డ్రగ్స్




ఉత్పత్తి జరుగుతుండగా ఈడ్రగ్స్ వ్యాప్తిని అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ప్రైవేటు వెంచర్స్‌లో, రెసిడెన్షియల్ ఏరియాలో నడుస్తున్న పారిశ్రామలలో నిరంతరం తనిఖీలు చేయాలని కోరారు. కెమికల్, ఫార్మా మరియు అన్ని డ్రగ్స్ పరిశ్రమలో స్పెషల్ డ్రైవ్ తో తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోమటి రవి మాట్లాడుతూ.. డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రభుత్వం గంభీరంగా వ్యవహరించాలి. యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్న ఈ మాఫియాను కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు గుంటి లక్ష్మణ్, సీనియర్ నాయకులు సిహెచ్ వరప్రసాద్, జగ్గరాజు, జి.వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, గణేష్, శరత్, విజయ్ కుమార్, 3డి ఫోమ్ కట్ పరిశ్రమ ప్రధాన కార్యదర్శి ఆదాం కృష్ణారెడ్డి, కంపెనీ కార్మికులు, ఈసీ నగర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# భారత్‌దే ఆసియాకప్

## కొరియాపై ఘన విజయం

### నాలుగోసారి ఆసియా కప్ విజేతగా భారత్




బిహార్‌లోని రాజ్‌గిర్‌లో జరిగిన హాకీ ఆసియా కప్ 2025లో భారత పురుషుల హాకీ జట్టు అద్భుత ప్రదర్శనతో నాలుగోసారి టైటిల్‌ను సొంతం చేసుకుంది. హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని భారత జట్టు ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ దక్షిణ కొరియాను 4-1 తేడాతో చిత్తుగా ఓడించి, ఎనిమిదేళ్ల తర్వాత ఆసియా కప్‌ను గెలుచుకుంది. ఈ విజయంతో 2026లో జరిగే ఎఫ్‌ఐహెచ్ హాకీ వరల్డ్ కప్‌కు భారత్ స్థానం ఖరారు చేసుకుంది.
టోర్నమెంట్ ఆరంభం నుంచి అజేయంగా కొనసాగిన భారత జట్టు, సూపర్-4 దశలో చైనాపై 7-0తో ఘన విజయం సాధించి, ఫైనల్లో దక్షిణ కొరియాతో తలపడింది. మ్యాచ్‌లో మొదటి నుంచి దూకుడుగా ఆడిన టీమిండియా, తొలి నిమిషంలోనే సుఖ్‌జీత్ సింగ్ గోల్‌తో ఆధిక్యం సాధించింది. హర్మన్‌ప్రీత్ సింగ్ అద్భుత డ్రిబ్లింగ్‌తో కొరియా డిఫెన్స్‌ను చీల్చి, సుఖ్‌జీత్‌కు అవకాశం కల్పించాడు. రెండో అర్ధభాగంలో దిల్‌ప్రీత్ సింగ్ 28వ, 45వ నిమిషాల్లో రెండు గోల్స్‌తో ఆధిక్యాన్ని 3-0కి పెంచాడు. చివరి క్వార్టర్‌లో అమిత్ రోహిదాస్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి, స్కోరు 4-0కి చేర్చాడు. కొరియా తరఫున డైన్ సన్ 51వ నిమిషంలో ఒక గోల్ సాధించినప్పటికీ, భారత డిఫెన్స్ అద్భుతంగా రాణించి, కొరియా ఎత్తుగడలను నిరోధించింది.
ఈ విజయంతో భారత్ 2003, 2007, 2017 తర్వాత 2025లో నాలుగో ఆసియా కప్ టైటిల్‌ను గెలుచుకుంది. టోర్నమెంట్‌లో భారత్ ఆరు మ్యాచ్‌లలో ఐదు విజయాలు, ఒక డ్రాతో అజేయ రికార్డును నమోదు చేసింది. ఈ ఘనతపై కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ సంతోషం వ్యక్తం చేస్తూ, జట్టు సమిష్టి కృషి, క్రమశిక్షణతో ఈ విజయం సాధ్యమైందని అన్నారు

# పాకిస్థాన్ క్రికెట్ స్టేడియంలో బాంబు పేలుడు: ఒకరు మృతి

**ఖైబర్ పఖ్తుంఖ్వా :** పాకిస్థాన్‌లోని వాయవ్య ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని బజౌర్ జిల్లా ఖర్ తహసీల్‌లోని కౌసర్ క్రికెట్ గ్రౌండ్‌లో శనివారం క్రికెట్ మ్యాచ్ జరుగుతుండగా బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా, పలువురు, వారిలో పిల్లలతో సహా, గాయపడినట్లు పోలీసులు తెలిపారు. బజౌర్ జిల్లా పోలీసు అధికారి వకాస్ రఫీక్ మాట్లాడుతూ, ఈ పేలుడు ఇంప్రూవ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్ (ఐఈడీ) ద్వారా లక్ష్యంగా చేసుకొని జరిపిన దాడి అని పేర్కొన్నారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ దాడికి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించలేదు. ఈ ఘటన గత నెలలో భద్రతా బలగాలు ప్రారంభించిన 'ఆపరేషన్ సర్బకాఫ్' నేపథ్యంలో జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అదే రోజు ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని కోహత్ జిల్లాలోని లాచి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. మరో ఘటనలో లాచి తహసీల్‌లోని దర్మలక్ చెక్‌పోస్ట్ సమీపంలో గుర్తు తెలియని దుండగులు పోలీసు వ్యాన్‌పై దాడి చేయడంతో ఒక కానిస్టేబుల్ మరణించాడు. ఈ ఘటనలతో ఈ ప్రాంతంలో భద్రతా ఆందోళనలు మరింత తీవ్రమయ్యాయి.

# పురుషుల కాంపౌండ్ టీమ్‌కు తొలి స్వర్ణం

**బెర్లిన్:** ఆర్చరీ ప్రపంచ ఛాంపియన్‌షిప్ 2025లో భారత ఆర్చర్లు చరిత్ర సృష్టించారు. పురుషుల కాంపౌండ్ టీమ్ విభాగంలో రిషభ్ యాదవ్, ప్రథమేశ్ ఫుగే, అమన్ సైనీల బృందం భారత్‌కు తొలి స్వర్ణ పతకాన్ని అందించింది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో ఫ్రాన్స్‌తో హోరాహోరీగా సాగిన పోరులో భారత జట్టు 235-233 స్కోరుతో విజయం సాధించింది. ఈ విజయంతో భారత్ ఆర్చరీ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంపౌండ్ విభాగంలో తొలి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. ఫైనల్‌లో తొలి రౌండ్‌లో 57-59 స్కోరుతో వెనుకబడినప్పటికీ, భారత ఆర్చర్లు చెక్కు చెదరని ఏకాగ్రతతో రెండో రౌండ్‌లో అద్భుతంగా ఆడారు. వరుసగా ఆరుసార్లు 10 పాయింట్లు సాధించి, స్కోరును 176-176తో సమం చేశారు. నిర్ణయాత్మక మూడో రౌండ్‌లో ఫ్రాన్స్ ఆర్చర్ 9 పాయింట్లకు పరిమితం కాగా, ప్రథమేశ్ ఫుగే ఖచ్చితమైన గురితో 10 పాయింట్లు సాధించడంతో భారత్‌కు స్వర్ణం ఖాయమైంది. ఈ విజయంతో రిషభ్, ప్రథమేశ్, అమన్‌ల త్రయం మువ్వన్నెల జెండాను గర్వంగా ఎగురవేసింది. మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో భారత జట్టు రజత పతకంతో సరిపెట్టుకోగా, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లోనూ రజతం గెలుచుకుంది. "ముగ్గురు ఆర్చర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఒత్తిడిని ఎదుర్కొని, సమిష్టిగా రాణించడంతో ఈ చారిత్రక స్వర్ణం సాధ్యమైంది," అని భారత కాంపౌండ్ చీఫ్ కోచ్ జీవన్‌జ్యోత్ సింగ్ తేజా తెలిపారు.




# ప్రెనెలాన్ సుబ్రయెన్ బౌలింగ్ యాక్షన్‌కు ఐసీసీ క్లీన్‌చిట్

దక్షిణాఫ్రికా స్పిన్నర్ ప్రెనెలాన్ సుబ్రయెన్‌కు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) భారీ ఊరటనిచ్చింది. ఆస్ట్రేలియాతో ఆగస్టు 19న జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో అతడి బౌలింగ్ యాక్షన్ అనుమానాస్పదంగా ఉందని ఫిర్యాదులు రాగా, ఐసీసీ దానిని తోసిపుచ్చింది. ఆగస్టు 26న బ్రిస్బేన్‌లోని జాతీయ క్రికెట్ కేంద్రంలో నిర్వహించిన బౌలింగ్ యాక్షన్ పరీక్షలో సుబ్రయెన్ ఐసీసీ నిబంధనలకు అనుగుణంగా బౌలింగ్ చేస్తున్నట్లు నిర్ధారణ అయింది. అతడి మోచేయి 15 డిగ్రీల స్వీకార గరిష్ట కోణంలోనే ఉంటూ బంతిని విసురుతున్నాడని ఐసీసీ ప్రతినిధులు ధ్రువీకరించారు.
ఈ సందర్భంగా ఐసీసీ ఓ ప్రకటనలో, "ప్రెనెలాన్ సుబ్రయెన్ బౌలింగ్ యాక్షన్ చట్టబద్ధంగా ఉందని నిర్ధారణ అయింది. అతడు అంతర్జాతీయ క్రికెట్‌లో బౌలింగ్ కొనసాగించవచ్చు" అని తెలిపింది. ఈ ఏడాది జింబాబ్వేపై టెస్టు, ఆస్ట్రేలియాపై వన్డేలో అరంగేట్రం చేసిన సుబ్రయెన్, ఈ క్లీన్‌చిట్‌తో ఇంగ్లండ్‌తో సెప్టెంబర్ 10 నుంచి ప్రారంభమయ్యే టీ20 సిరీస్‌లో చోటు దక్కించుకునే అవకాశం ఉంది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు, సుబ్రయెన్ సంతోషం వ్యక్తం చేశారు. గతంలో 2012, 2014, 2015లో కూడా సుబ్రయెన్ బౌలింగ్ యాక్షన్ వివాదంలో చిక్కుకున్నప్పటికీ, పునరావాస కార్యక్రమాల ద్వారా తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడే అవకాశం పొందాడు.

# గెలిస్తే రూ.44 కోట్లు!



### యూఎస్ ఓపెన్ ఫైనల్లో జనిక్ సినర్, కార్లోస్ అల్కరాస్

న్యూయార్క్ : యూఎస్ ఓపెన్ 2025 పురుషుల సింగిల్స్ టైటిల్ కోసం ప్రపంచ నంబర్ 1 జానిక్ సినర్ మరియు నంబర్ 2 కార్లోస్ అల్కరాస్ మధ్య రాత్రి 11:30 (భారత కాలమానం ప్రకారం) హోరాహోరీ పోరు జరగనుంది. ఈ ఫైనల్‌లో విజేతకు రూ.44 కోట్లు (5 మిలియన్ డాలర్లు), రన్నరప్‌కు రూ.22 కోట్లు (2.5 మిలియన్ డాలర్లు) లభించ నున్నాయి. ఈ ఏడాది యూఎస్ ఓపెన్ చరిత్రలో అత్యధిక ప్రైజ్‌మనీని ప్రకటించింది, గత సంవత్సరంతో పోలిస్తే 20 శాతం పెరుగుదల కనిపిస్తోంది. పురుషులు, మహిళల విభాగాలకు సమాన ప్రైజ్‌మనీని నిర్వాహకులు అందిస్తున్నారు. మహిళల విభాగంలో అర్యనా సబలెంకా ఇప్పటికే టైటిల్‌తో పాటు రూ.44 కోట్లు సొంతం చేసుకుంది.

**ఛాంపియన్: రూ.44 కోట్లు**
**రన్నరప్: రూ.22 కోట్లు**
సెమీఫైనలిస్ట్: రూ.11.10 కోట్లు
క్వార్టర్ ఫైనలిస్ట్: రూ.5.82 కోట్లు
రౌండ్ ఆఫ్ 16: రూ.3.50 కోట్లు
రౌండ్ ఆఫ్ 32: రూ.2.08 కోట్లు
రౌండ్ ఆఫ్ 64: రూ.1.35 కోట్లు
రౌండ్ ఆఫ్ 128: రూ.97 లక్షలు

ఈ మ్యాచ్ ఫలితం ఏటీపీ ర్యాంకింగ్‌లపై కూడా ప్రభావం చూపనుంది. ప్రస్తుతం నంబర్ 1 ర్యాంకులో ఉన్న సినర్ ఫైనల్లో ఓడిపోతే, అల్కరాస్ అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంటాడు. అల్కరాస్ గెలిస్తే సినర్ రెండో ర్యాంకుకు పడిపోతాడు. ఈ ఇద్దరు ఆటగాళ్ల ఢీ టెన్నిస్ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలవనుంది, ఎందుకంటే ఒకే సీజన్‌లో ఒకే ఇద్దరు ఆటగాళ్లు మూడు వరుస గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో తలపడటం ఇదే తొలిసారి. గతంలో ఫ్రెంచ్ ఓపెన్‌లో అల్కరాస్, వింబుల్డన్‌లో సినర్ విజయం సాధించారు. ఈ ఫైనల్‌లో గెలిచే ఆటగాడు టైటిల్‌తో పాటు ప్రపంచ నంబర్ 1 ర్యాంకును కూడా కైవసం చేసుకోనున్నాడు.

# గోదావరి ఫేజ్-2,3 ప్రాజెక్టుకు శ్రీకారం

**అదనంగా 20 టీఎంసీల గోదావరి జలాల తరలింపు**

- 2030 వరకు ఏర్పడే డిమాండును తీర్చవచ్చు
- తాగునీటి అవసరాలతో పాటు మూసీ ప్రక్షాళనకూ ఉపయోగం
- ఇప్పటికే గోదావరి మొదటి దశ ద్వారా 172 ఎంజీడీల నీరు సరఫరా
- సీఎం చేతుల మీదుగా గండిపేట వద్ద శంకుస్థాపన




హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేస్తోంది. ప్రధానంగా ప్రజలకు అవసరమైన తాగునీటి సరఫరాలాంటి మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తోంది. అందులో భాగంగా హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల అదనపు నీటిని తరలించడానికి, మూసీ పునరుజ్జీవనంకోసం జంట జలాశయాలను గోదావరి నీటితో నింపడానికి రూ. 7,360 కోట్ల వ్యయంతో గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్-2, 3 ప్రాజెక్టుకు రేపు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.

ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాలకు అన్ని సోర్సుల నుంచి 580 ఎంజీడీల నుంచి 600 ఎంజీడీల నీరు సరఫరా చేస్తున్నారు. 2030వ సంవత్సరం వరకు నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని 300 ఎంజీడీల అదనపు జలాలను సరఫరా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గోదావరి నది నుంచి మొత్తం 30 టీఎంసీల నీరు వాడుకునే వెసులుబాటు ఉండటంతో.. అదనపు జలాల కోసం గోదావరి ప్రాజెక్టు ఫేజ్-2,3 లను రూపకల్పన చేసింది. 2027 సంవత్సరం వరకు.. హైదరాబాద్ నగర తాగునీటి డిమాండ్ 835 ఎంజీడీలకు పెరుగుతుంది. 2047 నాటికి ఈ సంఖ్య 1114 ఎంజీడీలుగా ఉండనుంది. అందులో భాగంగానే ఈ ప్రాజెక్టు పనులను ప్రారంభించనుంది.

గోదావరి డ్రికింగ్ వాటర్ సప్లై పథకం ఫేజ్-1 కింద.. నగర ప్రజల నీటి అవసరాల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జలమండలి ఇప్పటికే 10 టీఎంసీల నీరు తరలిస్తోంది. తాజాగా పథకంలో రెండు దశల ద్వారా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మరో 20 టీఎంసీల నీరు వాడుకునే అవకాశం ఉంది. ఈ 20 టీఎంసీల్లో.. 17.5 టీఎంసీలు నగర ప్రజల తాగునీటి అవసరాలకు పోగా, మూసీ ప్రక్షాళనలో భాగంగా.. జంట జలాశయాలను పునరుజ్జీవనం చేసేందుకు మిగిలిన 2.5 టీఎంసీలను ఉపయోగించనున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రెండు లాభాలున్నాయి. ఒకటి హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చడం, రెండోది.. మూసీ ప్రక్షాళన, జంట జలాశయాల పునరుజ్జీవం చెయ్యడం.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ను.. వాప్ కోస్ అనే కంపెనీ సిద్ధం చేసింది. ఇందులో పంప్ హౌజ్ లు, సబ్ స్టేషన్లు, మల్లన్న సాగర్ నుంచి ఘన్ పూర్ వరకు 3000 ఎంఎం డయా భారీ పైపు లైన్ నిర్మించనున్నారు. అంతే కాకుండా ఘన్ పూర్, శామీర్ పేట్ వద్ద 1170 ఎంఎల్డీల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రాన్ని (డబ్ల్యూటీపీ) నిర్మించనున్నారు. ఘన్ పూర్ నుంచి ముత్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణంతో పాటు.. ఇతర పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై స్కీమ్ ఫేజ్ -2, 3 ద్వారా 300 ఎంజీడీల నీరు సరఫరా చేస్తారు.



# గ్రేటర్‌గా గణేష్ నిమజ్జనోత్సవం

**అధికారులు, సిబ్బందికి మేయర్, కమిషనర్ అభినందన**

- పారిశుద్ధ్య కార్మికుల సేవలకు ప్రత్యేక ప్రశంస
- గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, మీడియా, ప్రజలకు మేయర్, కమిషనర్ కృతజ్ఞతలు



హైదరాబాద్, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) : గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా గణేశ్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించిన జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, పోలీస్, విద్యుత్, హెచ్ఎండీఏ, హైడ్రా, రెవెన్యూ సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి మేయర్, కమిషనర్ అభినందనలు తెలిపారు. ఆదివారం సాయంత్రం వరకూ గ్రేటర్ వ్యాప్తంగా 2 లక్షల 70 వేల గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేశారు. చాలా మట్టుకు గణేష్ ప్రతిమలు నిమజ్జనం అయిన నేపథ్యంలో మేయర్, కమిషనర్‌లు ఓ ప్రకటన విడుదల చేసారు. పకడ్బందీ ప్రణాళిక, పటిష్టమైన ఏర్పాట్లతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అభినందించారు. పారిశుద్ధ్యం, విద్యుత్, టాయ్లెట్ల, సరిపడా క్రేన్‌ల ఏర్పాటు తదితర అంశాల్లో జీహెచ్ఎంసీ చేపట్టిన చర్యలు సత్ఫలితాలిచ్చాయి. నిమజ్జనం మార్గం పొడవునా ఏర్పాటు చేసిన గణేశ్ యాక్షన్ టీమ్స్ రోడ్లపై చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాయి. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలతో ఫలితం కనిపించింది. రోడ్డు సేఫ్టీ డ్రైవ్‌లో నగరంలోని రోడ్లకు మరమ్మతులు చేపట్టడం, ప్రధానంగా నగరంలో ఖైరతాబాద్ మహాగణపతి, బాలాపూర్ గణేష్‌లతో సహా నిమజ్జన శోభాయాత్ర జరిగే 303 కిలోమీటర్ల మేర మార్గం మరమ్మత్తులు చేపట్టడంతో ఊరేగింపు స్మూత్‌గా, సురక్షితంగా వేగంగా జరిగిందన్నారు. పారిశుద్ధ్యంకు ప్రాధాన్యతనిస్తూ 15వేల మంది సిబ్బంది 24 ఐ 7 క్షేత్రస్థాయిలో మూడు షిఫ్టుల్లో విధులు నిర్వర్తించడంతో పారిశుధ్య నిర్వహణలో ఇబ్బందులు కనిపించలేదన్నారు. 72 కృత్రిమ కొలనులతో ప్రధాన చెరువుల పై ఒత్తిడి లేకుండా ట్రాఫిక్ జామ్‌లు లేకుండా, భక్తులు స్థానికంగానే నిమజ్జనం అయ్యేలా చూడగలిగామన్నారు. జీహెచ్ఎంసీ కల్పించిన ఉచిత భోజన సౌకర్యానికి భక్తులు, ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు.



### పారిశుధ్య కార్మికుల సేవలకు ప్రత్యేక ప్రశంస

వేడుకల్లో పారిశుద్ధ్య కార్మికుల సేవలను మేయర్, కమిషనర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారి నిరంతర సేవల వల్లే ఇప్పటి వరకూ 11 వేల అధిక టన్నుల వ్యర్థాలను సేకరించి ప్రాసెసింగ్ సెంటర్‌కు పంపామన్నారు. కార్మికుల సేవలు భేష్ అంటూ ప్రశంసించారు.

### గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, మీడియా, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు

వినాయక చవితి ఉత్సవం, మహా నిమజ్జనం కార్యక్రమం సజావుగా జరిగేలా యంత్రాగంకు తమవంతు సహకారం అందించిన గణేష్ ఉత్సవ సమితి సభ్యులు,మీడియా, ప్రజలకు మేయర్, కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. జీహెచ్ఎంసీ యంత్రాగం, ప్రభుత్వ శాఖలు చేసిన ఏర్పాట్ల ను, అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా క్రియాశీలంగా వ్యవహరించిందనీ ఇరువురు కొనియాడారు.

# 3.3లక్షల విగ్రహాలు నిమజ్జనం

**జీహెచ్ఎంసీ కీ రోల్..**

- ఒక్క హుస్సేన్ సాగర్ లోనే 25 వేల ప్రతిమల నిమజ్జనం
- 20 వేల టన్నుల అధిక వ్యర్థాల సేకరణ
- నగర వ్యాప్తంగా కొనసాగుతున్న ఇంటెన్సివ్ సానిటేషన్ డ్రైవ్



హైదరాబాద్, సెప్టెంబర్ 7(జనంసాక్షి) : హైదరాబాద్ నగరంలో భక్తి, సేవలు కలసి పోయిన వేడుకలు మరోసారి వినాయక చవితి సందర్భంగా అద్భుతంగా సాగాయి. "గణపతి బప్పా మోరియా" నినాదాలతో మార్మోగిన వీధుల్లో, ప్రజల భక్తి భావానికి తోడుగా, జిహెచ్ఎంసీ ప్రధాన నిర్వాహక పాత్ర మాత్రమే కాకుండా, సేవాకర్తగా నిలిచింది. బాధ్యతను భక్తిగా, సేవను పూజగా మార్చిన ఘనత జీహెచ్ఎంసీదే. విగ్రహల ప్రతిష్ఠాపన, ఊరేగింపులు, మహా నిమజ్జనంఇలా కార్యక్రమాలు ఎలాంటి ఆటంకం లేకుండా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా జీహెచ్ఎంసీ ఏర్పాట్లు చేసింది. ప్రతి వీధిలో భక్తి ప్రతిధ్వనించగా, ప్రతి అడుగులో జిహెచ్ఎంసి శ్రద్ధ కనిపించింది. నిమజ్జనంతో జీహెచ్ఎంసీ పాత్ర ముగియలేదు. వేడుకల అనంతరం నగర పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ, జీహెచ్ఎంసీ నగరవ్యాప్తంగా శానిటేషన్ డ్రైవ్ ప్రారంభించింది. ఊరేగింపు మార్గాలు, ప్రతిష్ఠాపన ప్రాంతాలు, నిమజ్జన పాయింట్లు ఇలా నగరం అణువణువును శుభ్రపరిచే పనిలో జీహెచ్ఎంసీ సిబ్బంది నిమగ్నమయ్యారు. సుమారు 15,000 మంది సానిటేషన్ కార్మికులు 24ఐ7 పని చేస్తూ, నగర వీధులను మళ్లీ శుభ్రంగా, అందంగా తీర్చిదిద్దుతున్నారు.

వినాయక చవితి పండుగ ప్రారంభమైన ఆగస్ట్ 27 నుండి నేటి సాయంత్రం వరకూ 20 వేల టన్నుల అధిక వ్యర్థాలను సేకరించారు. రేపు కూడా క్లీనింగ్ ప్రక్రియ కొనసాగనుంది. సేకరించిన వ్యర్థాలను జవహర్‌నగర్‌లోని ప్రాసెసింగ్ సెంటర్‌కు తరలిస్తుంది. ఈ విస్తృత శుభ్రత కార్యక్రమాలను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, అదనపు కమిషనర్ రఘు ప్రసాద్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. నగర పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చేస్తున్న జీహెచ్ఎంసీ, పారిశుద్ధ్య కార్మికులకు పౌరుల నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# పాతబస్తీకివాసుల కలకు మరో మూడేండ్లు?

- పాతబస్తీకి మెట్రో రాక ఆలస్యం
- కొలిక్కిరాని అలైన్‌మెంట్ వివాదాలు



హైదరాబాద్ (జనంసాక్షి) : పాతబస్తీవాసులకు దశాబ్దాల కల మెట్రో పూర్తికావడానికి మరో మూడేండ్ల సమయం పట్టనుంది. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు మెట్రో కారిడార్ అప్పట్లో అలైన్‌మెంట్ వివాదాలతో అర్ధాంతరంగా ఆగింది. దీనికి తాజాగా పురోగతి దిశగా అడుగులు పడుతున్నాయి. అన్నీ అనుకున్న విధంగా జరిగితే మరో రెండేళ్లలో పాతబస్తీ ప్రాంతాల్లో మెట్రో రైళ్లు పరుగెత్తనున్నాయి. మతపరమైన కట్టడాల వల్ల అలైన్‌మెంట్ మార్చాలని ఎంఐఎం పార్టీ డిమాండ్ చేసింది. ప్రత్యామ్నాయ మార్గాలు చూసినా అవి లాభసాటి కావని తెలిపింది. అలైన్‌మెంట్‌పై అప్పటి ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోకుండా స్తబ్దుగా ఉంది. కాలయాపనతో ప్రాజెక్ట్ వ్యయం పెరిగిందని నిర్మాణ సంస్థ ముందుకు రాలేదు. జూబ్లీ బస్ స్టాండ్ నుంచి ఫలక్‌నుమా వరకు మెట్రో కారిడార్-2 నిర్మించాల్సి ఉంది. కానీ జేబీఎస్ నుంచి ఎంజీ బస్‌స్టేషన్ వరకు అది పూర్తయింది. ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీలోని చాంద్రాయణగుట్ట వరకు తాజా ప్రతిపాదించారు.

పాతబస్తీలో మిగిలిన మార్గాన్ని రెండో దశలో చేర్చి అనుమతికి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. ప్రస్తుతం అక్కడే పరిశీలనలో ఉంది. సేకరించిన ఆస్తులను కూల్చివేసి రోడ్డు విస్తరణకు మార్గం సులభతరం చేస్తున్నారు. మెట్రో పిల్లర్లు, స్టేషన్లు వచ్చేచోట భూగర్భ పైపులు, కేబుల్స్ తొలగించే ప్రక్రియ చేపట్టారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనులపై గతంలో యాక్ట్ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. కర్ణుడి చావుకు లక్ష కారణాలన్నట్లు పాతబస్తీలో మెట్రో నిర్మాణానికి అన్ని కారణాలు ఉన్నాయి. మెట్రో నిర్మాణం వల్ల ఓల్డ్ సిటీలోని చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయని పిటిషన్‌లో యాక్ట్ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ పేర్కొంది.

ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ గుర్తించిన చారిత్రక కట్టడాలకు నష్టం లేకుండా చూస్తున్నామని, చారిత్రక కట్టడాలను కూల్చడం లేదని అడ్వకేట్ జనరల్ విచారణ సందర్భంగా కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు స్పందిస్తూ మెట్రో నిర్మాణ పనుల్లో భాగంగా చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం చేయకూడదని ప్రభుత్వానికి సూచించింది. పురావస్తుశాఖ గుర్తించిన చారిత్రక కట్టడాల వద్ద ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టకూడదని ఆదేశించింది. 18 శాతం కేంద్రం నిధులతో : మెట్రోరైలు ప్రాజెక్టులను దేశంలోని వేర్వేరు నగరాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యాలతో నిర్మిస్తున్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయంలో కేంద్ర ప్రభుత్వం భరించే వాటా సాధారణంగా 15 శాతం ఉంటుంది. హైదరాబాద్ మెట్రో రెండోదశ కారిడార్?లో 18 శాతం ఇవ్వాలని ప్రతిపాదించారు. రాష్ట్రం తన వాటాగా 30 శాతం భరించేందుకు సిద్ధపడింది. 4 శాతం పీపీపీ పెట్టుబడులకు అవకాశం కల్పించాలని ఆలోచన చేశారు. మిగిలిన 48 శాతానికి సంబంధించి జైకా వంటి సంస్థల నుంచి తక్కువ వడ్డీకి అప్పుల రూపంలో డబ్బులు సమకూర్చుకుంటారు. కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్య ప్రాజెక్టుపై రుణాలకు కేంద్రం పూచీకత్తు ఇస్తుందని అధికారులు చెబుతున్నారు. మెట్రో రెండోదశ డీపీఆర్‌కు క్యాబినెట్ సమావేశంలో ఆమోదం ముద్ర వేసింది. అనంతరం కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం డీపీఆర్‌ను సమర్పించారు. అయినా కేంద్రం రాష్ట్రానికి మొండిచేయి చూపించింది. దీంతో ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి మరో మూడేండ్ల సమయం పట్టనున్నట్టు తెలుస్తోంది.

# మనిషికి మనిషే సాయం

- మోకు జారి తలకిందులైన గీత కార్మికుడు
- కాపాడిన తోటి గీత కార్మికులు

యాదాద్రి భువనగిరి (జనంసాక్షి) : ఆపదలో మనిషికి మనిషే తోడు. మానవుడే దేవుడని అత్యవసర సమయంలో సహాయపడటమే జీవిత పరమార్థమని ఆ ఊరి గీత కార్మికులు నిరూపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామంలో కల్లు(మెర) గీసేందుకు కొండూరి చంద్రయ్య అనే గీత కార్మికుడు శనివారం ఉదయం తాటి చెట్టెక్కారు. అనంతరం కిందికి దిగుతుండగా ప్రమాదవశాత్తు మోకు జారి ఒక్కసారిగా తలకిందులయ్యారు. దీంతో అరగంటపాటు నరకయాతన అనుభవించారు. తలకిందులైన చంద్రయ్యను గమనించిన తోటి గీత కార్మికులు కొండూరి యాదయ్య, తొర్పునూరి ఇస్తారి, కృష్ణయ్యలు ఒక్కొక్కరిగా చెట్టెక్కి అరగంటపాటు ఎంతో సాహసం చేసి జాగ్రత్తగా చెట్టునుంచి కిందకు తీసుకువచ్చారు. దీంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఆపదలో ఒకరికి ఒకరు అండగా ఉండటం గొప్ప విషయమని కార్మికులను ఆ గ్రామస్థులు అభినందించారు. బతుకే ప్రమాదకరం : అనుక్షణం భయం భయం. బతుకే ప్రమాదకరం. వెళ్లిన గీత కార్మికుడు క్షేమంగా తిరిగొస్తాడో రాడో అన్న ఉత్కంఠ ఆ ఇంటి మహిళలది. తెలంగాణ రాష్ట్రంలో ఇదే గీత కార్మికుల దైన్య స్థితి. నిజాం రాజుల సుదీర్ఘ పాలన నాటి నుంచీ ఇప్పటికీ వేదనాభరిత జీవితాలను అనుభవిస్తున్నారు. వాస్తవానికి గీత కార్మికుల బతుకే ప్రమాదకరం. కానీ కల్లు గీస్తేనే వారికి పూట గడిచేది.

### కదిలిస్తే కన్నీటి గాథలే

ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడి అనుకోని సంఘటన ఏదైన జరిగితే ఆ పరిస్థితిని అస్సలు ఊహించుకోలేం. ఇలా పలు గీత కార్మిక కుటుంబాలు రోజురోజుకూ ఆగమవుతున్నాయి. ఇంటి పెద్దదిక్కును కోల్పోయి, శాశ్వతంగా మంచాన పడిన సందర్భాల్లో బాధిత కుటుంబాల పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వయోభారంతో పలువురు కార్మికులు దిక్కుతోచని స్థితిలో జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల తాటి చెట్లపై నుంచి పడి మృతి చెంది, శాశ్వత వైకల్యానికి గురైన బాధిత కుటుంబాలను కదిలిస్తే వర్ణించలేని కన్నీటి గాథలే కనిపిస్తున్నాయి. కల్లుగీసే క్రమంలో పలుమార్లు గీత కార్మికులు చెట్టుపై నుంచి కిందపడి తీవ్రగాయాలపాలవుతుండటం, కొన్ని సందర్భాల్లో ప్రాణాలను సైతం కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఆ సామాజిక ఆరాధ్యదైవం కాటమరాజు పేరుతో నూతన పథకానికి శ్రీకారం చుట్టింది. పనిభద్రత కల్పించడానికి ప్రత్యేకంగా తయారుచేసిన కిట్లను వెనుకబడిన తరగతుల (బీసీ) కార్పొరేషన్ ద్వారా విడతల వారీగా గీత కార్మికులకు పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేపట్టింది. కల్లు గీస్తూ ప్రమాదాల బారిన పడుతున్న గౌడ కుల వృత్తిదారులను ఈ కాటమయ్య రక్షక కవచం కాపాడుతుందని అధికారులు చెబుతున్నారు.



### కిట్‌లో ఉండే పరికరాలు

ప్రభుత్వం అందజేసే కిట్‌లో గీత కార్మికులు చెట్లు ఎక్కినపుడు కింద పడకుండా, మోకు జారకుండా ఉండేలా దృఢమైన బెల్ట్, తాడు, మరో మూడు క్లిప్పులు ఇస్తున్నారు. గతంలో మోకు జారితే కార్మికులు నేరుగా కిందపడేవారు. ఈ కాటమయ్య రక్షక కవచం కిట్టు ధరిస్తే ఉండే తాడు కిందపడకుండా నిలువరిస్తుంది. దీంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు. వీటిని ప్రత్యేకంగా ఐఐటీ హైదరాబాద్ తయారుచేసింది.

# లా స్టూడెంట్ చెంపపై కొట్టిన సహవిద్యార్థులు



లక్నో (జనంసాక్షి) : లక్నోలోని అమిటీ విశ్వవిద్యాలయంలో శిఖర్ ముఖేష్ కేసర్వానీ అనే విద్యార్థి రెండో సంవత్సరం లా చదువుతున్నాడు. అయితే శిఖర్‌ను అతని సహవిద్యార్థులు వర్సిటీ పార్కింగ్ స్థలంలో వాహనంలోకి ఎక్కించుకు "50-60" సార్లు చెంపదెబ్బలు కొట్టారు. వారి మధ్య గొడవకు గల కారణాలేంటో తెలియదు గానీ.. ఇష్టానురీతిగా దాడి చేశారు. ఆగస్టు 26న జరిగిన ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక తన కొడుకును దారుణంగా కొట్టారని.. అంతేకాకుండా క్యాంపస్ నుంచి వెళ్లిపోవాలని బెదిరించడమే కాకుండా.. తల్లిదండ్రులను కూడా చంపేస్తామని బెదిరించారని బాధితుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం తమ బిడ్డ క్యాంపస్‌లో చదవడం లేదని పేర్కొన్నాడు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370